RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

LGTV

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రంగారెడ్డి

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,223 | పేజీలు -12 | మంగళవారం - 08 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు..

# కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

### తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం

- అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్
- ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి చైర్మన్ ను కోరిన వైనం
- స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య
- బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర ఆరోపణలు



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభలో సోమవారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. మిగతా 2 లో

## గ్రామ నిధులు నేరుగా సర్పంచ్‌లకే

# ఇచ్చేలా కొత్త బిల్లు ప్రవేశపెడుతున్నాం

### సర్పంచ్‌లకు మంత్రి సీతక్క గుడ్ న్యూస్.. త్వరలో కొత్త బిల్లు!

- ఉప సర్పంచ్‌ల చెక్ పవర్ విధానంలో మార్పులు
- ఒత్తిళ్లను తట్టుకుని దృఢంగా ఉండాలని సర్పంచ్‌లకు సూచన



హైదరాబాద్ : తెలంగాణలోని సర్పంచ్‌లకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తీపికబురు అందించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన నిధులు నేరుగా సర్పంచులకే మిగతా 2 లో



## తెలంగాణలో మళ్లీ వర్షాలు..


# 20 జిల్లాలకు అలర్ట్ జారీ

- తెలంగాణలో మళ్లీ ప్రారంభమైన వర్షాలు
- రాష్ట్రంలోని 20 జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక
- హైదరాబాద్ సహా 6 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ
- గంటకు 30-40 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం

### విపక్షం గెలిస్తే రాహుల్‌కు ప్రధాని పదవిపై హక్కు ఉంటుంది: సీపీఎం నేత ఎంఏ బేబీ



- ప్రతిపక్ష నాయకుడిగా ఆయనకు ఆ హక్కు సహజంగా ఉంటుందన్న సీపీఎం నేత
- ప్రధాని ఎవరనేది ఎన్నికల తర్వాతే పార్టీలు నిర్ణయిస్తాయని స్పష్టీకరణ
- బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ ప్రధాన లక్ష్యమన్న బేబీ



### అమరావతిపై నాకు అభ్యంతరం లేదు.. మా పార్టీ సీఎం అభ్యర్థి నేను కాదు: విజయసాయిరెడ్డి

- ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాజధానిగా అంగీకరించాల్సిందేనన్న విజయసాయి రెడ్డి, కమ్మ సామాజికవర్గాల వారే సీఎంలుగా ఉండాలా అని ప్రశ్న
- తమ పార్టీలో 66 శాతం ప్రాధాన్యత యువతకే ఇస్తానని వెల్లడి

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా

# కేసీఆర్ భారీ ఉద్యమం

### ముందు రేవంత్ రాజీనామా చేయాలని డిమాండ్

- అసెంబ్లీ సమావేశాల తర్వాత రోడ్డెక్కనున్న కేసీఆర్.. భారీ ప్రజా ఉద్యమానికి పిలుపు
- కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులపై నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్న హరీశ్ రావు
- సీఎం రేవంత్ భాష వల్లే కేసీఆర్ సభకు రావట్లేదన్న వెల్లడి
- అసెంబ్లీ లోపల, బయట సర్కారును నిలదీయాలని బీఆర్ఎస్ నిర్ణయం



హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధమైంది. ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాల తర్వాత, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మిగతా 2 లో

## మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు సహించం..

# డీఎంకేకు సీఎం విజయ్ వార్నింగ్!

### డీఎంకే ప్రభుత్వంపై సీఎం విజయ్ తీవ్ర అవినీతి ఆరోపణలు

- అసెంబ్లీ సాక్షిగా పాత ఫైళ్లను, కమిషన్ల వివరాలను ప్రస్తావించిన సీఎం
- స్టాలిన్, ఉదయనిధి, సెంథిల్ బాలాజీ పేర్లను పేర్కొంటూ విమర్శలు
- మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ప్రజల తీర్పును గౌరవించకపోవడంతోనే డీఎంకే ప్రతిపక్షంలో ఉందని వ్యాఖ్య




తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రతిపక్ష డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇవాళ అసెంబ్లీలో పోలీసు శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, డీఎంకే పాలనలో జరిగిన అవినీతిని, మిగతా 2 లో

## వైసీపీది ఉగ్రవాదుల తరహా రాజకీయం..

# ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండి

### 'వాటర్ మ్యాన్'గా ఎకనామిక్ టైమ్స్ కథనంపై హర్షం

- రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి తెలుగు తల్లికి జలహారతి పడతామన్న సీఎం
- సీఎంకు నేతల స్టాండింగ్ ఒవేషన్
- వైసీపీ ఫేక్ ప్రచారాన్ని ఫ్యాక్ట్‌తో తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపు
- కష్టకాలంలో అండగా నిలిచిన కార్యకర్తలకు సముచిత గౌరవమని హామీ
- టీడీపీ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్.. పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి: రాష్ట్రంలోని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రతి ఎకరాకు నీరు అందించి తెలుగుతల్లికి జలహారతి పట్టడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సాగునీటి రంగంపై తాను చేస్తున్న కృషిని గుర్తిస్తూ ప్రతిష్ఠాత్మక 'ఎకనామిక్ టైమ్స్' పత్రిక తనను 'వాటర్ మ్యాన్'గా అభివర్ణించడం మిగతా 2 లో



### నాయకులు అహంకారానికి దూరంగా ఉండాలి

### ఎంపీ రామ్మోహన్ నాయుడు

- నాయకత్వం బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందన్న రామ్మోహన్
- అభ్యర్థి ప్రవర్తన ఎన్నికల్లో 68.9% ప్రభావం చూపుతుందని వెల్లడి
- ప్రజాప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచన
- ఎంత ఎదిగినా అహంకారం దగ్గరకు రానీయవద్దని హితవు

## పన్నులు వసూలు చేయడం

# పవన్‌కు తెలుసు

### పేపర్ మిల్లు వ్యవహారంపై స్పందించిన ఎంపీ పురందేశ్వరి



- పన్ను బకాయిలు మంత్రి పవన్ వసూలు చేస్తారన్న విశ్వాసం
- యాజమాన్యాలకు సామాజిక బాధ్యత ఉండాలని హితవు
- నిబంధనలు ఉల్లంఘిస్తే సహించేది లేదని స్పష్టీకరణ
- స్థానిక ఎన్నికల్లో కూటమి సమన్వయంతో ముందుకెళ్తుందని వెల్లడి



### ప్రైవేటీకరణ అంటూ కథనాలు.. క్లారిటీ ఇచ్చిన ఇస్రో

- ప్రైవేటీకరణ వార్తలను ఖండించిన భారత అంతరిక్ష సంస్థ
- మా పాత్ర తగ్గదు, మరింత కీలకమవుతుందని స్పష్టీకరణ
- అధునాతన పరిశోధనలపై దృష్టి పెడతామన్న ఇస్రో
- ప్రైవేట్ రంగ భాగస్వామ్యం సామర్థ్యాన్ని పెంచడానికేనని వెల్లడి

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## తెలంగాణలో మళ్లీ వర్షాలు..20 జిల్లాలకు అలర్ట్ జారీ

హైదరాబాద్ : తెలంగాణలో వర్షాలు మళ్లీ పుంజుకున్నాయి. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఈ నేపథ్యంలో, హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక ప్రకటన చేస్తూ.. రాజధాని సహా ఆరు జిల్లాలకు 'ఆరెంజ్ అలర్ట్', మరో 14 జిల్లాలకు 'యెల్లో అలర్ట్' జారీ చేసింది. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. మేడ్చల్, నల్లగొండ, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అదేవిధంగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక రాజధాని హైదరాబాద్‌లో మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తన ప్రకటనలో పేర్కొంది. వర్షాలతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పలు చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ప్రమాదం ఉండటంతో యంత్రాంగం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతోంది.

## సర్పంచ్‌లకు మంత్రి సీతక్క గుడ్ న్యూస్.. త్వరలో కొత్త బిల్లు!

హైదరాబాద్ : తెలంగాణలోని సర్పంచ్‌లకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తీపికబురు అందించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన నిధులు నేరుగా సర్పంచులకే అందేలా త్వరలోనే అసెంబ్లీలో నూతన బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు ఆమె ప్రకటించారు. ఈ మార్పు ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని ఆమె హామీ ఇచ్చారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్‌లో ఆదివారం 'సమర్థవంతమైన నాయకత్వం ద్వారా గ్రామ ప్రగతి' అనే అంశంపై సర్పంచుల కోసం నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో ఉప సర్పంచులకు చెక్ పవర్ కల్పిస్తూ తీసుకువచ్చిన చట్టం వల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యను ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, నిధుల విషయంలో ఎదురవుతున్న అవరోధాల వల్ల అభివృద్ధి పనులు ఆగకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులను ఉద్దేశించి మంత్రి పలు సూచనలు చేశారు. నాయకులుగా విమర్శలను, ఒత్తిళ్లను తట్టుకుని మానసికంగా దృఢంగా ఉండాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో కేవలం మౌలిక వసతులు కల్పించడమే కాకుండా, ప్రజల్లో నైతిక విలువలను పెంపొందించడంపై కూడా దృష్టి సారించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన తొమ్మిది రకాల ఆదర్శ గ్రామ సూత్రాలను పాటించి, గ్రామాలను ప్రగతి పథంలో నడిపించాలని ఆమె సూచించారు.

### పన్నులు వసూలు చేయడం పవన్‌కు తెలుసు

## పేపర్ మిల్లుపై పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు

అమరావతి: రాజమహేంద్రవరం పేపర్ మిల్లు వ్యవహారంపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి కీలక వ్యాఖ్యలు చేశారు. పారిశ్రామికాభివృద్ధి రాష్ట్ర పురోగతికి అవసరమే అయినప్పటికీ, యాజమాన్యాలు సామాజిక బాధ్యతను విస్మరించడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పేపర్ మిల్లు యాజమాన్యం కాలుష్య నివారణ చర్యలను గాలికి వదిలేసిందని పురందేశ్వరి విమర్శించారు. పరిశ్రమలు ఏర్పాటు చేసిన తర్వాత నిబంధనలను ఉల్లంఘిస్తామంటే అంగీకరించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పేపర్ మిల్లు నుంచి రావాల్సిన పన్ను బకాయిలు, జరిమానాలను ఏ విధంగా రాబట్టాలో సంబంధిత మంత్రి పవన్ కల్యాణ్‌కు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని ఆమె పేర్కొన్నారు. ఇదే క్రమంలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణను కూడా ఆమె వివరించారు. మంగళవారం రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని వంద ప్రాంతాల్లో ఏకకాలంలో పార్టీ పతాకాలను ఆవిష్కరిస్తామని, అనంతరం కంబాలచెరువు వద్ద భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజైన సెప్టెంబర్ 17 నుంచి నెల రోజుల పాటు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు పూర్తి సమన్వయంతో ముందుకు సాగుతాయని పురందేశ్వరి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే మూడు పార్టీల నేతలతో చర్చించారని ఆమె గుర్తుచేశారు. రాజమహేంద్రవరం కార్పొరేషన్ స్థానాన్ని బీజేపీకి కేటాయిస్తారన్న ప్రచారంపై స్పందిస్తూ.. 'కేటాయిస్తే మంచిదే కదా' అని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ అంటూ కథనాలు.. క్లారిటీ ఇచ్చిన ఇస్రో

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)ను ప్రైవేటీకరిస్తున్నారంటూ గత కొద్ది రోజులుగా మీడియాలో వస్తున్న ఊహాగానాలకు సంస్థ ఆదివారం పూర్తిస్థాయిలో తెరదించింది. ఇస్రోను ప్రైవేటీకరించే ఆలోచన లేదని, దేశ అంతరిక్ష ప్రయోగాలలో దాని ప్రాధాన్యం ఎప్పటికీ తగ్గదని స్పష్టం చేసింది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేసింది. ఇస్రో భవిష్యత్ పాత్రపై కొన్ని మీడియా సంస్థలు అసత్యాలు, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయని, ఈ కథనాలు పూర్తిగా నిరాధారమైనవని ఇస్రో పేర్కొంది. "ఇస్రోను ప్రైవేటీకరించరు, దాని ప్రాముఖ్యాన్ని తగ్గించరు. అత్యాధునిక అంతరిక్ష పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధి, వ్యూహాత్మక ప్రయోగాలు, అంతరిక్ష విజ్ఞానం, అన్వేషణ వంటి కీలక రంగాలలో ఇస్రో దేశానికి ప్రధాన సంస్థగా కొనసాగుతుంది" అని ఆ ప్రకటనలో తేల్చిచెప్పింది. అంతరిక్ష రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వెనుక ఉద్దేశం ఇస్రో పాత్రను తగ్గించడం కాదని, మరింత ఉన్నతమైన లక్ష్యాలపై దృష్టి సారించేలా చేయడమేనని వివరించింది. 2020లో ప్రారంభమైన సంస్కరణలు, 2023 భారత అంతరిక్ష విధానం ద్వారా దేశంలో బలమైన, ప్రపంచంతో పోటీపడగల అంతరిక్ష పర్యావరణ వ్యవస్థను నిర్మించడమే లక్ష్యమని తెలిపింది. దీనివల్ల ఇస్రో ప్రాధాన్యం తగ్గదని, భారత అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ స్వరూపం, సామర్థ్యం విస్తరిస్తాయని పేర్కొంది. సాంకేతికంగా అభివృద్ధి చెందిన, వ్యూహాత్మకమైన పనులను పరిశ్రమలకు అప్పగించడం ద్వారా ఇస్రో తన సమయాన్ని అధునాతన పరిశోధనలు (ఆర్ అండ్ డీ), కొత్త తరం టెక్నాలజీలు, సంక్లిష్టమైన జాతీయ ప్రాజెక్టులపై కేంద్రీకరించగలదని ఇస్రో తెలిపింది. ఇది "ఇస్రో నేతృత్వంలోని జాతీయ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థ"కు నాంది పలుకుతుందని వివరించింది.

భవిష్యత్ లక్ష్యాలు ఇవే..

భవిష్యత్తులో ఇస్రో పాత్ర మరింత బలోపేతం కానుంది. ముఖ్యంగా, మానవసహిత అంతరిక్ష యాత్రలు (గగన్‌యాన్), కొత్త తరం ప్రయోగ వాహనాలు, చంద్రుడు, ఇతర గ్రహాలపై పరిశోధనలు, 2035 నాటికి 'భారతీయ అంతరిక్ష్ స్టేషన్' ఏర్పాటు, 2040 నాటికి చంద్రుడిపై భారతీయుడిని పంపడం వంటి భారీ లక్ష్యాలపై ఇస్రో దృష్టి పెడుతుంది. ప్రస్తుతం 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యం. ఈ స్థాయి వృద్ధిని కేవలం ప్రభుత్వ వనరులతో సాధించడం అసాధ్యమని, దీనికి ప్రైవేట్ పెట్టుబడులు, పారిశ్రామిక సామర్థ్యం, ప్రపంచ మార్కెట్ అవకాశాలు అవసరమని ఇస్రో స్పష్టం చేసింది. 2020లో కొన్ని మాత్రమే ఉన్న స్పేస్ స్టార్టప్‌లు, నేడు 450కి పైగా పెరగడమే ఈ సంస్కరణల విజయానికి నిదర్శనమని పేర్కొంది.

### స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు..

## కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

హైదరాబాద్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభలో సోమవారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సభాపతి స్థానానికి ఎంతో గౌరవం ఉందన్నారు. స్పీకర్‌ను గౌరవించడం చట్టసభల్లో కనీస సంప్రదాయమని చెప్పారు. సభాపతిపై అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇది స్పీకర్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదని, సభలోని ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానమని అన్నారు. బీఆర్‌ఎస్ సభ్యులను కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి ఉసిగొల్పి పంపడం వల్లే ఆ పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సభ్యుల హక్కులను కాపాడుతున్న స్పీకర్‌ను ఉద్దేశపూర్వకంగా అవమానించడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో సంయమనం పాటిస్తుందని, దాన్ని తమ చేతగానితనంగా భావించవద్దని హెచ్చరించారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో సభలను చూశానని, చట్టసభల్లో ఇంత అభ్యంతరకరమైన భాషను ఎప్పుడూ చూడలేదని రేవంత్ అన్నారు. ఇలాంటి వైఖరిని క్షమిస్తూ పోతే ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న గౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. మరోవైపు బీజేపీపైనా సీఎం విమర్శలు చేశారు. బీఆర్‌ఎస్ నేతలను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో నిర్ణయం తీసుకున్న తర్వాత బీజేపీ లేవనెత్తిన అంశాలపై చర్చిస్తామని రేవంత్ స్పష్టం చేశారు.

## మహిళా ఎమ్మెల్యే చీర లాగిన
## వాళ్లను వదిలిపెట్టం: హరీశ్ రావు

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ సమావేశాల వేళ తమ పార్టీ ప్రజాప్రతినిధులపై పోలీసులు అత్యంత దురుసుగా వ్యవహరించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ సభ్యులు ఎవరూ సభలోకి అడుగుపెట్టకుండా అడ్డుకోవాలనే కుట్రతోనే రేవంత్ ప్రభుత్వం ఈ రకమైన అణచివేత చర్యలకు ఒడిగట్టిందని మండిపడ్డారు. ప్రతిపక్షం లేని సభను నడిపించుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తిన ఆయన... అసెంబ్లీ వద్ద చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై మీడియాతో మాట్లాడుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు నిరసన టీషర్టులు ధరించి పార్లమెంట్‌కు వెళ్లినప్పుడు లేని తప్పు, మేం అసెంబ్లీకి నల్ల టీషర్టులతో వస్తే తప్పవుతుందా? నల్ల టీషర్టులపై ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగడం నేరమా? ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతిపక్షాలకు లేదా?" అని హరీశ్‌రావు నిలదీశారు. తెలంగాణ శాసనసభ చరిత్రలో ఈరోజు ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని, ఇది అసలైన శాసనసభలా కాకుండా కౌరవసభలా మారిందని తీవ్రస్థాయిలో అభివర్ణించారు. మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీర లాగి, సబితా ఇంద్రారెడ్డి గొంతు నొక్కిన పోలీస్ అధికారులను, అలాగే మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కిందపడేసి హింసించిన ఖాకీలను సప్తసముద్రాల అవతల ఉన్నా వదిలేది లేదని తీవ్రంగా హెచ్చరించారు. ఆందోళనలో కేటీఆర్ చేయి, ముఖంపై గాయాలయ్యాయని, కనీసం ఆసుపత్రికి కూడా తరలించకుండా అడ్డుకోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులపై జరిగిన ఈ దాడులు, అక్రమ అరెస్టులన్నింటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా కేసీఆర్ భారీ ఉద్యమం



కేసీఆర్ నేరుగా భారీ ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించనున్నారని పార్టీ ప్రకటించింది. ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. సమావేశం అనంతరం వివరాలను అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాకు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నీటిని ఎత్తిపోయకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆరోపించారు. తమ ప్రభుత్వం 80 శాతం పూర్తి చేసిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మిగిలిన పనులు పూర్తిచేస్తే 60 టీఎంసీల నీరు అందుబాటులోకి వస్తుందని, కానీ కాంగ్రెస్ సర్కారు కక్షపూరితంగా దాన్ని పక్కనపెట్టిందని విమర్శించారు. "ఈ రెండు ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా, రాబోయే రోజుల్లో స్వయంగా కేసీఆర్ లక్షలాది మందితో ప్రత్యక్ష ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించాం" అని హరీశ్ రావు తెలిపారు. అసెంబ్లీలోనూ ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. సెక్షన్ 22ఏ కింద భూములను 'నిషేధిత జాబితా'లో చేర్చి రైతులను వేధించడం, విద్యుత్ కోతలు, రుణమాఫీ వైఫల్యం, పాలిటెక్నిక్ జీవో 97 రద్దు, సింగరేణి కుంభకోణాలు, పీఆర్సీ, డీఏలు, ఈహెచ్ఎస్ అమలులో వైఫల్యాలపై ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నిస్తామన్నారు. అసెంబ్లీకి కేసీఆర్ హాజరుకాకపోవడంపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను హరీశ్ రావు తిప్పికొట్టారు. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాడే వీధి స్థాయి భాషను వినడానికి కేసీఆర్ అసెంబ్లీకి రావాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ఎన్టీఆర్, జయలలిత, చంద్రబాబు వంటి నేతలు శాసనసభలో అవమానాలకు గురైనప్పుడు సభను బహిష్కరించి, ప్రజా తీర్పుతో తిరిగి ముఖ్యమంత్రులుగా వచ్చారని, కేసీఆర్ కూడా అదే మార్గంలో పయనిస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నేత భద్రత ఖర్చుపై మాట్లాడే సీఎం రేవంత్ రెడ్డి, కనీసం వార్డు మెంబర్‌గా కూడా లేని తన సోదరుడు తిరుపతి రెడ్డికి నలుగురు గన్‌మెన్లను పెట్టి రూ.40 కోట్లు ఖర్చు చేస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని కూడా సభలో ప్రస్తావిస్తామన్నారు. ప్రజా సమస్యలపై సమగ్ర చర్చకు వీలుగా అసెంబ్లీ సమావేశాలను నెల రోజుల పాటు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ రాజీనామా చేయాలన్న కాంగ్రెస్ డిమాండ్‌పై స్పందిస్తూ.. 'ఆరు గ్యారెంటీలు', రుణమాఫీ హామీని నిలబెట్టుకోనందుకు ముందుగా సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. పాలన చేతగాక, ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుండటంతోనే.. కేసీఆర్ రాజీనామా అంశాన్ని తెరపైకి తెచ్చి ప్రజల దృష్టిని మళ్లిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకున్నా.. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు, దళిత, గిరిజన, బీసీ వర్గాలను దారుణంగా మోసం చేసిందని విమర్శించారు.

## వైసీపీది ఉగ్రవాదుల తరహా రాజకీయం..ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండి

మొదటి పేజి తరువాయి



ప్రతిష్ఠాత్మక 'ఎకనామిక్ టైమ్స్' పత్రిక తనను 'వాటర్ మ్యాన్'గా అభివర్ణించడం సంతోషంగా ఉందని అన్నారు. అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల 'లీడర్‌షిప్ కాన్‌క్లేవ్'లో ఆయన పార్టీ నేతలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా సాగునీటి రంగంపై చంద్రబాబు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అభినందన తీర్మానం ప్రవేశపెట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీతో యువతకు ఉపాధి కల్పించిన చంద్రబాబు, ఇప్పుడు జల సంరక్షణతో 'వాటర్ మ్యాన్'గా మారారని కొనియాడారు. పట్టిసీమ, హంద్రీనీవా, వెలిగొండ, పోలవరం వంటి ప్రాజెక్టుల ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి సీఎం బాటలు వేస్తున్నారని ఎకనామిక్ టైమ్స్ కథనాన్ని ఆయన ఉటంకించారు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులను పూర్తి చేసే లక్ష్యాన్ని కూడా ఆ పత్రిక ప్రశంసించిందని తెలిపారు. ఈ ప్రశంసల నేపథ్యంలో పార్టీ నేతలంతా ఏకతాటిపై నిలబడి చంద్రబాబుకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చి అభినందనలు తెలిపారు.

కార్యకర్తలే పార్టీకి బలం.. కూటమి ఐక్యత ముఖ్యం

పొలిటికల్ గవర్నెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూ పాలనలో ముందుకు సాగుతున్నామని చంద్రబాబు తెలిపారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలకు పూర్తి గౌరవం ఇస్తామని, అనంతపురం జిల్లాకు చెందిన దళవాయి రమాదేవికి పదవి ఇవ్వడమే దీనికి నిదర్శనమని అన్నారు. క్షేత్రస్థాయిలో సమర్థంగా పనిచేసే వారికే పార్టీలో, చట్టసభల్లో అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. "పార్టీ బలోపేతం ఎంత ముఖ్యమో, కూటమి ఐక్యత కూడా అంతే ముఖ్యం. ఫ్లెక్సీలు, ఫోటోల కోసం వివాదాలకు తావివ్వకుండా కలిసికట్టుగా పనిచేయాలి. 2024 కంటే 2029లో మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి," అని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

గత పాలనపై విమర్శలు.. ఫ్యాక్ట్‌తో కౌంటర్ ఇవ్వండి

గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని వెంటిలేటర్‌పై పెట్టి, వ్యవస్థలను విధ్వంసం చేసిందని చంద్రబాబు విమర్శించారు. పాలకుడు ఎలా ఉండకూడదో చెప్పడానికి గత పాలనే ఒక కేస్ స్టడీ అని వ్యాఖ్యానించారు. "వైసీపీ ఒక గొడ్డలి పార్టీ. ఉగ్రవాదుల తరహాలో హిట్-రన్-హైడ్ అనే విధానంతో రాజకీయాలు చేస్తోంది. వారి ఫేక్ ప్రచారాన్ని తేలిగ్గా తీసుకోవద్దు. ప్రతి ఆరోపణను వాస్తవాలతో (ఫ్యాక్ట్) గట్టిగా తిప్పికొట్టాలి. సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటూ ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి," అని నేతలకు దిశానిర్దేశం చేశారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ విషయంలో వైసీపీ వక్రీకరణలకు పాల్పడుతోందని, వాటిని ఎండగట్టాలని సూచించారు.

అభివృద్ధి, సంక్షేమంలో దూకుడు

కేంద్ర సహకారంతో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని చంద్రబాబు వివరించారు. నెలకు రూ.73 వేల కోట్లతో 63 లక్షల మందికి పైగా పెన్షన్లు అందిస్తున్నామని, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్లు వంటి పథకాలను పునరుద్ధరించామని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టామని, మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, రాయలసీమలో పరిశ్రమలు, అమరావతిలో క్వాంటం టెక్నాలజీ హబ్ ఏర్పాటుతో రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా నడిపిస్తున్నామని వివరించారు. రాజముద్ర, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భూములకు భద్రత కల్పిస్తూ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

## నాయకులు అహంకారానికి దూరంగా ఉండాలి

అమరావతి: టీడీపీ ప్రజాప్రతినిధుల లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో కేంద్ర మంత్రి, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక ప్రసంగం చేశారు. నాయకత్వం బలంగా ఉంటేనే పార్టీ పటిష్ఠంగా ఉంటుందని, ప్రజా జీవితంలో ఉన్నవారు తమ ప్రవర్తన విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో అభ్యర్థి ప్రవర్తన 68.9 శాతం వరకు గెలుపోటములను ప్రభావితం చేస్తుందని పలు సర్వేలు చెబుతున్నాయని రామ్మోహన్ నాయుడు గుర్తుచేశారు. ఉత్తమ పనితీరుతో నాయకత్వాన్ని ఎలా బలోపేతం చేసుకోవాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని చూసి నేర్చుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు నిరంతరం ఓటర్లు, పార్టీ క్యాడర్‌కు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. యువత ఆకాంక్షలను అర్థం చేసుకోవడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని, ముఖ్యంగా జెన్ జీ యువత ఆలోచనలకు అనుగుణంగా మన కార్యాచరణ ఉండాలని పిలుపునిచ్చారు. కేవలం సమస్యలను గుర్తించడమే కాకుండా, వాటిని వేగంగా పరిష్కరించే నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యలను ఓపికగా వినే సహనం నాయకులకు చాలా అవసరమని అన్నారు. నాయకుడిగా ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా అహంకారాన్ని దరిచేరనీయవద్దని రామ్మోహన్ నాయుడు హితవు పలికారు. ప్రవర్తనే నాయకుడికి అసలైన కొలమానమని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## అమరావతిపై నాకు అభ్యంతరం లేదు..
## మా పార్టీ సీఎం అభ్యర్థి నేను కాదు: విజయసాయిరెడ్డి

అమరావతి: "అమరావతిని రాజధానిగా ఒప్పుకోవడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.. మనకు ఇష్టమున్నా లేకున్నా అమరావతిని రాష్ట్ర రాజధానిగా అంగీకరించి తీరాల్సిందే" అని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో సరికొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించిన ఆయన... భవిష్యత్ కార్యాచరణపై మీడియాతో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పి అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని.. ఏపీని రూ. 12 లక్షల కోట్ల అప్పుల ఊబి నుంచి బయటపడేసేందుకే తమ కొత్త పార్టీ ఉద్భవిస్తోందని స్పష్టం చేశారు. కేవలం రెడ్డి, కమ్మ సామాజిక వర్గాల వారే సీఎం స్థానంలో ఉండాలా? ఆయన ప్రశ్నించారు. బీసీలతో సహా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తామని... తమ పార్టీలో ఏకంగా 66 శాతం ప్రాధాన్యత యువతకే ఇస్తామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో ఆయన మరొక సంచలన ప్రకటన చేశారు. తన పార్టీకి తాను సీఎం అభ్యర్థిని కాదని స్పష్టం చేశారు. బాల్ థాకరే తరహాలో కేవలం 'మెంటర్' గా మాత్రమే దిశానిర్దేశం చేస్తానని తేల్చిచెప్పారు. తన కుటుంబ సభ్యులు ఎవరూ కూడా పదవుల్లో ఉండరని స్పష్టం చేశారు. రాష్ట్రం విడిపోయినప్పుడు రూ. 1.02 లక్షల కోట్లుగా ఉన్న అప్పులు, గత 12 ఏళ్ల పాలనలో రూ. 12 లక్షల కోట్లకు ఎలా చేరాయని... ఆ సొమ్ము ఎవరి జేబుల్లోకి వెళ్లిందని ప్రశ్నించారు. విపరీతంగా పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ ఛార్జీలు, ఇంటి అద్దెలను అదుపులోకి తీసుకురావడమే తమ పార్టీ ప్రధాన ధ్యేయమని వెల్లడించారు.

### మహిళలపై అనుచితమైన వ్యాఖ్యలు సహించం..

## డీఎంకేకు సీఎం విజయ్ వార్నింగ్!

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రతిపక్ష డీఎంకేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇవాళ అసెంబ్లీలో పోలీసు శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, డీఎంకే పాలనలో జరిగిన అవినీతిని, అక్రమాలను ఆధారాలతో సహా బయటపెట్టారు. డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్, ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ సహా పలువురు సీనియర్ నేతలపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ మాట్లాడుతూ.. రాజకీయ విమర్శలు సహజమేనని, కానీ మహిళలపై అనుచితమైన, కించపరిచే వ్యాఖ్యలు చేస్తే మాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలాంటి వ్యాఖ్యలు ఎవరు చేసినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సభలో స్పష్టం చేశారు. డీఎంకేకు ఓటు వేయని ప్రజలను ఆ పార్టీ నేతలు విమర్శించడంపై ఆయన మండిపడ్డారు. ప్రజల తీర్పును గౌరవించకపోవడం వల్లే డీఎంకే నేడు ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చిందని విజయ్ విమర్శించారు. అవినీతి ఆరోపణల గురించి ప్రస్తావిస్తూ, డీఎంకే బండారం మొత్తం అధికారిక రికార్డుల్లో, అసెంబ్లీ లైబ్రరీలో అందుబాటులో ఉందని విజయ్ అన్నారు. 1977 నాటి సర్కారియా కమిషన్ నివేదికను ఆయన ఉటంకించారు. వీరాణం పైప్‌లైన్ ప్రాజెక్ట్‌లో కాంట్రాక్టులు ఇచ్చేందుకు కమీషన్లు డిమాండ్ చేశారని, ఒక నిర్దిష్ట కంపెనీకి అనుకూలంగా వ్యవహరించేందుకు అప్పటి ముఖ్యమంత్రి కార్యాలయాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఈ ఆరోపణలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అంతేగాక ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఆరోపణలను కూడా విజయ్ సభ దృష్టికి తీసుకొచ్చారు. పార్టీ ఫండ్ల పేరుతో పెద్ద ఎత్తున డబ్బు వసూలు చేశారని, కొన్ని లావాదేవీలలో 7.5 నుంచి 10 శాతం వరకు కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి వి. సెంథిల్ బాలాజీ తన అధికారిక హోదాను దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. ఈ అక్రమ లావాదేవీలలో మాజీ మంత్రికి సంబంధించిన అధికారులు, వ్యక్తులు భాగస్వాములుగా ఉన్నారని విజయ్ తెలిపారు. ఈడీ ఆరోపణలకు సంబంధించి ఎంకే స్టాలిన్, ఉదయనిధి స్టాలిన్ పేర్లను కూడా ఆయన ప్రస్తావించారు. అయితే, ఇవి కేవలం ఏజెన్సీ చేసిన ఆరోపణలు మాత్రమేనని, కోర్టులో ఇంకా రుజువు కాలేదని గమనించాలి. డీఎంకే అవినీతికి సంబంధించిన రికార్డులు చాలా ఉన్నాయని, అవన్నీ చదవాలంటే దాదాపు రెండు రోజులు పడుతుందని, అందుకే సభలో కేవలం సారాంశాన్ని మాత్రమే ప్రస్తావిస్తున్నానని విజయ్ చెప్పారు. ఇప్పటికే బహిరంగ రికార్డుల్లో ఉన్న ఆధారాల కోసం డిమాండ్ చేయడం మాని, తమపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పాలని డీఎంకేకు సవాల్ విసిరారు. తాను పదవి కోసమో, అధికారం కోసమో రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడానికే వచ్చానని స్పష్టం చేశారు. సీఎన్ అన్నాదురై, ఎంజీ రామచంద్రన్, ఎన్టీ రామారావు వంటి మహనీయుల వారసత్వాన్ని గుర్తుచేస్తూ, రాజకీయ ప్రత్యర్థులపై ప్రజల అభిమానమే అంతిమంగా గెలుస్తుందని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

### విపక్షం గెలిస్తే రాహుల్‌కు ప్రధాని పదవిపై

## హక్కు ఉంటుంది: సీపీఎం నేత ఎంఏ బేబీ

ఢిల్లీ: లోక్‌సభలో విపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీకి, రానున్న ఎన్నికల్లో విపక్ష కూటమి అధికారంలోకి వస్తే ప్రధానమంత్రి పదవిని క్లెయిమ్ చేసే సహజమైన హక్కు ఉంటుందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే, ప్రధాని ఎవరనేది ఎన్నికల ఫలితాల తర్వాతే పార్టీలన్నీ కలిసి నిర్ణయించాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "సాధారణంగా ప్రతిపక్ష నాయకుడికి ఆ హక్కు ఉంటుంది. ఎన్నికల్లో విపక్షాలు విజయం సాధించాక, పార్టీలన్నీ కూర్చుని ప్రధాని ఎవరనే దానిపై పరిణతితో నిర్ణయం తీసుకుంటాయి" అని బేబీ వివరించారు. ఈ విషయంలో సీపీఐ(ఎం) ఎలాంటి క్లెయిమ్ చేయదని "మాకున్న బలంతో మేం క్లెయిమ్ చేయడం హాస్యాస్పదం అవుతుంది. కాబట్టి సహజంగా విపక్ష నాయకుడికి క్లెయిమ్ చేసే హక్కు ఉంటుంది" అని ఆయన అన్నారు. 2029 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో విపక్షాల ఐక్యత, నాయకత్వంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో బేబీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎన్నికలకు ముందు నాయకత్వంపై అనవసర ఊహాగానాల్లోకి వెళ్లడం తమ ఉద్దేశం కాదని, బీజేపీ/ఆర్ఎస్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా 1996లో యునైటెడ్ ఫ్రంట్ హయాంలో జ్యోతి బసు ప్రధాని పదవి అంశంపై పార్టీ సెంట్రల్ కమిటీలో జరిగిన చారిత్రక చర్చను ఆయన గుర్తుచేసుకున్నారు. రాహుల్ గాంధీని తమ పార్టీ ప్రధాని అభ్యర్థిగా ప్రకటించడం లేదని, కేవలం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడిగా ఆయనకు ఉన్న సహజమైన హక్కు గురించి మాత్రమే ప్రస్తావించానని బేబీ స్పష్టం చేశారు.

## తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర

హైదరాబాద్: తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు. రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవుతోందని అన్నారు. అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ స్పందించడం లేదని మండిపడ్డారు.

కొడంగల్‌లో 81 వేల ఓట్లు


తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు.

బీజేపీ వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

సారంపల్లి సేవలు చిరస్మరణీయం

రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికులు, పేదల సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు తమ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయని చెప్పారు.

## నెల్లూరులో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కు ఘనస్వాగతం



నెల్లూరు: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్ సోమవారం నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేశారు. వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ 25వ వార్షికోత్సవ (రజతోత్సవ) వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఆయన జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు రాష్ట్ర మంత్రులు డాక్టర్ పొంగూరు నారాయణ, వై. సత్యకుమార్ సాదరంగా స్వాగతం పలికారు. అక్షర విద్యాలయం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో దిగిన యోగికి మంత్రులతో పాటు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కుమార్తె, ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్, కుమారుడు హర్షవర్ధన్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం యోగి అక్షర విద్యాలయం ప్రాంగణంలో ఉన్న సోమా సాంకేతిక శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ నైపుణ్య శిక్షణ పొందుతున్న యువతీయువకులతో ఆయన ముఖాముఖి నిర్వహించారు. వారికి అందుతున్న సాంకేతిక శిక్షణ, భవిష్యత్ అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణ భారత్ ట్రస్ట్ అందిస్తున్న సేవలను, అక్షర విద్యాలయం ద్వారా గ్రామీణ యువతకు ఉపాధి కల్పనకు చేస్తున్న కృషిని యోగి ఆదిత్యానాథ్ ప్రశంసించారు. ప్రాంగణంలో విద్యార్థులు నిర్వహించిన స్కేటింగ్ ప్రదర్శనను కూడా ఆయన ఆసక్తిగా తిలకించారు. మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు స్ఫూర్తితో 2001లో ఏర్పాటైన స్వర్ణ భారత్ ట్రస్ట్, గ్రామీణ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ, ఆరోగ్య సేవలు అందిస్తూ 25 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ రజతోత్సవ వేడుకల్లో భాగంగా యోగి ఆదిత్యానాథ్ భోజనానంతరం ట్రస్ట్ ప్రాంగణానికి చేరుకుని, అక్కడ నిర్వహిస్తున్న ఇతర సేవా కార్యక్రమాలను పరిశీలిస్తారు. అనంతరం ప్రజా మందిరంలో జరిగే ప్రధాన సభలో ముఖ్య అతిథిగా ప్రసంగిస్తారు. ఆయన పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది.

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక




## ఖానాపూర్ పాత తాలూకా అభివృద్ధిపై అసెంబ్లీలో చర్చించాలి

**నేటి నుండి వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ను కోరుతున్న ప్రజలు**

**ఆదిలాబాద్ జిల్లా ఖానాపూర్ సెప్టెంబర్ 6( లోకల్ గైడ్) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ గిరిజన రిజర్వుడు నియోజకవర్గంలోని ఖానాపూర్ పాత తాలూకా లోని ప్రస్తుత ఖానాపూర్, పెంబి,కడం, దస్తురాబాద్,మండలాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై స్థానిక ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆదివాసి పోరు బిడ్డ వెడమ బొజ్జు పటేల్ శాశ్వత అభివృద్ధి పట్ల చర్చించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నా రు. గత అనేక దశాబ్దాలుగా ఈ గిరిజన నియోజకవర్గంలో ఎందరో ఎమ్మెల్యేలు ఆధిపత్యం వివిధ పార్టీలు ప్రభుత్వాల్లో ప్రాతినిధ్యం వహించిన అప్పటి ఖానాపూర్ పాత తాలూకా అభివృద్ధికి నోచుకోక అలమటిస్తూనే ఉంది పేరుకు ఖానాపూర్ నియోజకవర్గమైన ఈ ప్రాంతంలో ఇప్పటికీ శాశ్వత ప్రతిపాదికన అభివృద్ధి కార్యక్రమాలు అంచుకు కూడా జరగలేదు అని ప్రజలు విమర్శిస్తున్నారు కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాలిటెక్నిక్ లకు నోచుకోలేదు 30 ఏళ్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వంలో అప్పటి ఆదివాసి అనుభవశాలి స్వర్గీయ కొట్నాక్ భీమ్రావు గిరిజన మంత్రి హయంలో అప్పటి స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఖానాపూర్ పాత తాలూకా సస్యశ్యామలంగా రెండు పంటలు పండించే ఖానాపూర్ మండలంలోని మేడమ్ పెల్లి గ్రామ పంచాయతీలో గల సదర్ స్మార్ట్ కాల్వను చీటికీ మాటికి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పై ఆధారపడకుండా రెండు పంటలకు నీరు సమృద్ధిగా అందించేందుకు బ్యారేజీ వందల కోట్లతో నిర్మిస్తామని హామీ ఇచ్చారు ఈ మేరకు సర్వేన సైతం పూర్తి చేయించారు ఈ హామీని గడిచిన పదేళ్ల బి ఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ మాజీ ముఖ్యమంత్రి నిర్మిస్తామని ప్రకటించడంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు అయితే కాంట్రాక్ట్ కమిషన్లకు అక్రమంగా డబ్బులు సంపాదించేందుకు ఖానాపూర్ పాత తాలూకా ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించి పక్క నియోజకవర్గం నిర్మల్ అభివృద్ధి చేసుకునేందుకు అక్కడి నాయకులు చేసిన కుట్రలో బ్యారేజీ నిర్మాణం ఇక్కడ జరగకుండా అక్కడి మామడ మండలం పొన్కల్ ప్రాంతంలో బ్యారేజ్ నిర్మాణానికి శంకుస్థాపనలు చేసి నిర్మాణం పూర్తి కాకుండా వదిలేసిన క్రమంలో మళ్లీ ఈ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ హయాంలోనే పూర్తి చేసి ప్రారంభించారు అయితే ఈ ప్రాంతం నుంచి అక్కడికి తరలించిన క్రమంలో ఈ ప్రాంత ఖానాపూర్ పాత తాలూకా రైతాంగానికి ఇబ్బందులు కలగకుండా ఏడు కిలోమీటర్లు ప్రత్యేక కెనాల్ నిర్మిస్తామని అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి మోసం చేశారన్న ప్రజల విజ్ఞప్తులు స్వీకరించిన ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయడానికి కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ హామీ ఇచ్చారు ఈ మేరకు 7కిలోమీటర్ల ప్రత్యేక కెనాల్ ను పొనకల్ బ్యారేజీ నుండి ఖానాపూర్ పాత తాలూకా రైతాంగానికి నేరుగా నీరు చేరేందుకు నిర్మింప చేయడానికి అసెంబ్లీలో చర్చించి నిధులు మంజూరు చేయించాలని కోరుతున్నారు అలాగే ఇటీవల హామీ ఇచ్చిన ఆయిల్ ఫామ్ ఇండస్ట్రీ తో పాటు ఖానాపూర్ పాత తాలూకాలో ఏ మండల కేంద్రంలోనైనా శాశ్వత ప్రతిపాదికన యువతకు మేలు కలిగే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు నియోజకవర్గంలో ఏకైక మున్సిపాలిటీ ఖానాపూర్ పట్టణానికినిధులు లేక అభివృద్ధి లో వెనుక బడుతుంది. ఖానాపూర్ నియోజకవర్గంలో ఏకైక మున్సిపాలిటీగా ఏర్పడ్డ ఖానాపూర్ పట్టణానికి అత్యధిక నిధులు కేటాయింపజేసి అభివృద్ధి చేయాలని ఈ విషయంపై అసెంబ్లీలో చర్చించాలని బొజ్జు పటేల్ ఎమ్మెల్యేను స్థానికులు కోరుతున్నారు ముఖ్యంగా పట్టణంలో రోడ్డు వైడనింగ్ తీవ్ర సమస్యగా మారి అనేక ఇబ్బందులకు ప్రమాదాలకు గురిచేస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రికి సంబంధిత మంత్రులకు వివరించి సరిపడ నిధులు మంజూరు చేయించి రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని ఖానాపూర్ పట్టణంలో మధ్యలో ఆగిపోయిన రోడ్డు వేయడానికి పనులు యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని కోరుతున్నారు.

## ప్రతి ఇంటా మొక్క.. పచ్చని భాగ్యనగర్ తండా లక్ష్యం!

**ఉచితంగా జామ, నిమ్మ మొక్కల పంపిణీ.. సర్పంచ్ బానోత్ హీరాలాల్**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 7, లోకల్ గైడ్ న్యూస్ :** గ్రామంలోని ప్రతి ఇంట్లో కనీసం ఒక మొక్కను నాటి, గ్రామాన్ని హరితమయంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు, స్వచ్ఛమైన ప్రాణవాయువు అందించేందుకు తమ వంతు బాధ్యత నిర్వర్తించినట్లవుతుందని తెలిపారు. మొక్కల పెంపకంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా జామ, నిమ్మ తదితర హైబ్రిడ్ రకాల మొక్కలను తెప్పించి గ్రామ ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని సర్పంచ్ తెలిపారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు పెంచుతూ గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, వార్డు సభ్యులు గాంధీ, నాయకులు భూక్యా సక్రియ, బానోత్ మోతిలాల్, అశోక్, నరేష్, పంచాయతీ సిబ్బంది నంద, హేంచంద్, గణేష్, రాధా, రమేష్, రాకేష్, చరణ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుడిపూడి తిరుమల రావు తాతయ్య దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వెంకటేశ్వర్లుకు ఘన నివాళి.. కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే**



కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 7,లోకల్ గైడ్ న్యూస్ : గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన, కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు గారి తాతయ్య దుగ్గినేని వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆదివారం నిర్వహించిన ఆయన దశదినకర్మ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వెంకటేశ్వర్లు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు కుమారులు దుగ్గినేని రామారావు, సత్యనారాయణ,దుగ్గినేని కోటయ్యతో పాటు కాంగ్రెస్ నాయకులు ఉమాశంకర్, విష్ణువర్ధన్ రెడ్డి, గుడిపూడి నర్సయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, జక్కుల కుమార్, సర్పంచ్ పూసం ఎల్లయ్య, ఈసం మోతి వీరస్వామి, దేగల ఉపేందర్, కడియాల సుధాకర్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్, షేక్ హాజిమియా, వరికొర్ల వీరభద్రం, సామినేని తిరుపతిరావు, కుమారస్వామి, భూషణం ఎల్లయ్య, మాలి వీరస్వామి, బాణోత్ నాయక్, బానోత్ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.


## శిథిలావస్థలో బైరంపల్లి ప్రభుత్వ పాఠశాల భవనం..

పేద విద్యార్థుల గుడి అదే సర్కారు బడి...

విద్యార్థుల జీవితాలకు వెలుగు రేఖల కాంతి నిలయాలు. ప్రభుత్వ పాఠశాలలు...

గత పది సంవత్సరాలుగా నిరుపయోగంగా .నిరాధరణగా.

సర్కారు బడికి సహాయం ఎప్పుడని నూతన భవనం నిర్మించాలని పేద విద్యార్థుల పదేళ్ల ఎదురుచూపులు..



**లోకల్ గైడ్ న్యూస్ 07 కొందుర్గ్.. :** రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలంలోని.బైరంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల.పరిస్థితి చాలా దారుణంగా.తయారైంది గడిచిన పది సంవత్సరాల నుండి శిథిలావస్థకు చేరుకున్న. ఏ ఒక్కరు కూడా పట్టించు కోలేదు.. ప్రభుత్వ భవనం ను వెంటనే పునర్నిర్మించి గ్రామీణ ప్రాంత పేద పెద్యార్థులకు పూర్తి సౌకర్యాలతో నిర్మిస్తామన్నా గత ప్రభుత్వం మాట ఉత్త నీటి మూటలే అయ్యాయి ప్రస్తుత ప్రభుత్వం కొలువు దీరి రెండున్నర ఏళ్ళైనా ప్రజా ప్రభుత్వం నేటికి సైతం పాఠశాల వైపు కన్నెత్తి చూడక పోవటం దాని బాగోగుల గురించి ఆలోచించక పోవటం చాలా.బాధాకరం గ్రామంలో చాలా మంది పేద ప్రజలు కూలి పనులు చేసుకుంటూ వారి జీవన విధానం సాగిస్తున్నారు వారి పిల్లలని ప్రభుత్వం పాఠశాలలో చదివించాలని ఉన్న సరైన పాఠశాల వసతుల లేక పోవటం వల్ల అప్పుల పాలవుతూ సమీప ప్రాంతంలోని ప్రైవేటు బడులకు పంపించాల్సి వస్తుందంటున్నారు గ్రామ ప్రజలు... గ్రామంలో పాఠశాలకు రెండు వేరు వేరు భవనాలున్నాయి అందులో ఒక్కటి గడచిన పది సంవత్సరాలుగా శిథిలావస్థలో ఉండగా మరొకటి ఒక హాళు మాత్రమే ఉపయోగంలో ఉంది ప్రస్తుతం పిల్లలు చదువుతున్న పాఠశాల భవనంలో ఒక చిన్న హాళ్లు దానికి అనుబంధంగా.ఒక ఆఫీసు రూం ఉంది దానిలో మళ్ళీ ఇతర వస్తు సామాగ్రి కి పొగ మరల ప్రభుత్వం గ్రామాలకు అందించే ఇంటర్ నెట్ కన్నేషన్ సామాగ్రి కూడాను అందులో ఉంచారు .. ఒక్క హాల్లో ఐదు తరగతుల చదువులు. విద్యార్థుల రోజువారి కష్టాలు అన్నీ ఇన్ని కాదు.. పాఠశాలలో చదువు మాత్రమే చక్కగా ఉన్న సౌకర్యాలకు మాత్రం శూన్యం.విద్యార్థులు టాయిలెట్స్ బాత్ రూంలో కూడా లేవు విద్యార్థులు కాలకృత్యాలకు ఆరు బయటకు వెళ్లాల్సిన పరిస్థితులు గ్రామీణ పేద విద్యార్థులకు.చక్కటి వసతులతో నాణ్యమైన ప్రభుత్వ విద్య అంటున్న ఈ గ్రామంలో మాత్రం అందుకు పరిస్థితులు. చాలా బిన్నంగా ఉన్నాయి గత ప్రభుత్వం లో ఈ పాటశాల.పూర్తి నిరాదరణకు గురైంది. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కూడా రెండున్నర ఏళ్లైన నూతన పాఠశాల భవనం జాడేలేదు.. విద్యార్థులు మా కోసం ఎవరైనా సహాయంగా రారా అని చాలా దీనంగా. ప్రతిరోజూ ఎదురు చేస్తుంటారు... పేద విద్యార్థుల.గుడి అదే మన బైరంపల్లి ప్రభుత్వ పాఠశాల బడి .. నేటికైన సంబంధిత అధికారులు ప్రజా పాలకులు.వెంటనే చర్యలు చేపట్టి.పూర్తి సౌర్యాలతో నూతన పాఠశాల భవనం నిర్మించాలని గ్రామీన పేద విద్యార్థులకు నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలని గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లి దండ్రులు కృతజ్ఞులుగా కోరుతున్నారు...

# అక్రమ కట్టడాలకు అడ్డేది..?

ఆదిలాబాద్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

అనుమతులు లేకుండానే కట్టడాల జోరు

నోటీసులకే పరిమితమవుతున్న చర్యలు

టౌన్ ప్లానింగ్ పర్యవేక్షణపై అనుమానాలు

ఆదిలాబాద్ దస్నాపూర్ వాగును ఆనుకుని బఫర్ జోన్లో అక్రమంగా నిర్మించిన భవనాలు





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 7 :** ఆదిలాబాద్ పట్టణంలో అక్రమంగా భవన నిర్మాణాలు జోరుగా సాగుతున్నా వాటిపై పర్యవేక్షణ మాత్రం అంతంతమాత్రంగానే ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలోని తిరుమలనగర్, భగత్సంగ్నగర్, న్యూహౌసింగ్ బోర్డు, గ్రీన్ సిటీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, రాంనగర్ తదితర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతు న్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల అనుమతులు లేకుండానే పనులు చేపడుతుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో అను మతులకు భిన్నంగా అదనపు అంతస్తులు, వాణిజ్య నిర్మాణాలు చేపడుతున్నారన్న చర్చ జరుగుతోంది. నిర్మాణం ప్రారంభ దశలోనే నిబంధనలను పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు.. పనులు పూర్తయ్యే వరకు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్త మవుతున్నాయి. దీంతో అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసే బాధ్యత ఎవరిది? నిబంధనలు ఉల్లంఘిస్తున్న నిర్మాణదారులపై చర్యలు ఎప్పుడు? అన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. జోరుగా సాగుతున్నా వాటిపై పర్యవేక్షణ మాత్రం అంతంత మాత్రంగానే ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఆస్ మనవైల్ పరిధిలోని తిరుమలనగరి, భగతసించనగం. న్యూహౌసింగ్ బోడ్డు, కపిల్ హెల్స్ రాల్స్, రాంనగర్ తదితర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయను ఆరోపణలు ఉన్నాయి. కొన్నిచోట్ల అనుమతులు లేకుగానే పనులు చేపడుతుండగా.. మకొన్ని ప్రాంతాల్లో అనుమతు లకు ఔన్నంగా అదనపు అంతస్తులు వాణిజ్య నిర్మాణాలు చేపడుతున్నారన్న చర్చ జరుగుతోంద నిర్మాణం ప్రారండ దశలోనే నిబందనలను పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అదికారులు. పనులు పూర్తయ్యే వరకు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అక్రమ నిర్మా జాలకు అడ్డుకట్ట వేసే బాధ్యత ఎవరిది? నిబంధనలు ఉల్లం ఘసున్న నిర్మాణదారులపై చర్యలు ఎప్పుడు? అన్న ప్రశ్నలు ప్రజల్లో తలెత్తుతున్నాయి.

అనుమతుల పేరిట గోల్ మాల్..

అదిలాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాల్లో భ్రమః నిర్మాణా లను తీసుకున్న అనుమతులకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణాలకు మధ్య తేడా ఉంటోందన్న ఆరోపణలు ఉన్నాయి. అనుమతుల్లో చూపిన అంతస్తులు, నిర్మాణ విస్తీర్ణం, పార్కింగ్ తదితర అంశాలను పక్కనపెట్టి పనులు చేపడుతున్నారని స్థానికులు వెబుతున్నారు. ప్రధాస రహదా దులకు ఆనుకుని వాణిజ్య భవనాలు వెలుస్తుండటంతో భవిష్యతి బాఫిక్, పార్కింగ్ సమస్యలు పెరిగే అవకాళ్ళు ఉందంటున్నారు. అనుమతులకు అనుగుణంగానే నిర్మాణాలు జరుగుతున్నాయా లేదా అన్నది అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలవాలని కోరుతున్నారు.

నోటీసులతోనే సరిపెడుతున్న వైనం..

నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగు తున్నట్లు గుర్తించిన సందర్భాల్లో పోటీసులు జారీ చేస్తున్నా తన్నార చర్యలపై సృష్టత లేదన్న విమర్శలు ఉన్నా యి. నోటీసులు న్ని తర్వాత కూడా కొన్నిచోట్ల నిర్మాణ పనులు కొన సాగుతున్నాయన్న ఇడ మణలు వినిపిస్తున్నాయి. ఉల్లంఘనలను గుర్తించిన వెంటనే వసులు నిలిపివేసి చట్టపరమైన వర్మ తీసుకోవాల్సి ఉన్నా. నోటీసులతో వ్యవహారం ముగుసో రన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి నిర్మాత శ్రీకస్థాయిలో పరిశీలంది తప్పుం నిర్ధారణ అయితే కలిగిన చర్యలు తీసుకోవాలని పక్షణవాసులు కోడతున్నారు.

టౌన్ ప్లానింగ్ పర్యవేక్షణ కరువు..

నిర్మాణాలకు అనుమతులు ఉన్నాదూ.. అనుమతులకు అను గులంగానే పనులు సాగుతున్నాయి అనే అంశాలను వదంతడం పర్యవేక్షించాటున చాద్యత టికి ప్లానింగ్ ఏభాగంపై ఉంటుంది. అయితే పట్టణంలో వేగంగా పెరుగు తున్న నిర్మాణాలను పరిశీలిస్తే శ్రీరస్థాయిలో పర్యవేక్షణ ఏ మేరకు జరుగుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కారిడా రులు ఎప్పటికప్పుడు పనిఖీలు నిర్వహిస్తే అనుమతులు లేని నిర్మాణాలను ప్రారంభ దశలోనే అనుకునే అవకాశం తడటుంది. ప్రధాన ప్రాపశాలు, కొత్తగా ఆరవృద్ధి దండుతున్న కాలనీల్లో ప్రత్యేక తడులు చేపట్టాలని ప్రజలు కోరుకున్నారు..

అక్రమాలకు అడ్డుకట్ట పడేదెప్పుడు.. అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు కొనసాగలే పట్టలు ప్రణాళికపై కుభావల పనటంతో పాటు మౌలిక వసతులపై కూడా భారం పడ అవకాశం ఉంది.. భవన నిర్మాణ అనుమతుల ద్వారా మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి కూడా గండి పడే పరిస్థితి ఉందన్న అభిప్రా రయాలు వ్యక్తమవుతున్నాయి. ఇటికె పర్త నిర్మాణాలను కూడా పరిశీలించి అనుమతులు క్షేత్రస్థాయి నిమ్మకాలను పని పోల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నాడు ఇప్పటికైనా పక్త్తే క్షణ పెంచి ఇళ్లను నిర్మాణాలకు అడ్డుకట్ట వేస్తారా లేక నోటీ సలతోనే కాలం వెళ్లదీస్తారా అన్నది వేది చూడాల్సిందే..

అక్రమ నిర్మాణాలు ఇలా..

పట్టణంలో అనుమతుల పరిధిని దాటి నిర్మాణాలు చేపరు తున్న ఉదంతాలు అనేకం ఉన్నాయి. సుభాషినగరిలోని 17వ వార్డులో ఒక అంతస్తుకు అనుమతి తీసుకుని ఆదనపు అంతస్తు నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. 41వ వార్డు పరిధిలో అనుమతులు లేటంలానే పెంట్ హౌస్ నిర్మాణం దేపట్టిన పరిస్థితి కనిపిస్తోంది. దస్నాపూర్ నాగును ఆనుకుని జపరజోన్లో వాణి భవనం నిర్మాణం చేపట్టగా.. ఐస్లాండ్ జోన్ పరిధిలోనూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు వెలిశాయి. మరోవైపు మున్సిపల్ పరిధిలో 96 అక్రమ సర్కా బాలను గుర్తించుగా 35 నిర్మాణాలకు నోటీసులు జారీ చేశావు ? సన్యాణాలను కూల్చివేయంగా.. 89 సిర్మాణాలు పెండింగ్ లో ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ లెక్కలు మాస్తే పట్టణంలో ఆశ్రమ నిర్మాణాల విస్తృతి ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది.

# స్వచ్ఛ వాయు సర్వేక్షణలో నల్గొండకు జాతీయ స్థాయి గుర్తింపు.

**ఎన్ సి ఏ పి వార్డు స్థాయి స్వచ్ఛ వాయు సర్వేక్షణ--**

**2026లో కేటగిరీ--3లో 2వ ర్యాంక్.**

**అవార్డుతో పాటు రూ.20 లక్షల నగదు బహుమతి**

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక గుర్తింపు సాధించింది. కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ లో భాగంగా నిర్వహించిన వార్డు స్థాయి స్వచ్ఛ వాయు సర్వేక్షణ--






2026 లో దేశవ్యాప్తంగా 130 పట్టణ స్థానిక సంస్థలు పాల్గొనగా, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ నంబర్--16 కేటగిరీ--3లో జాతీయ స్థాయిలో 2వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా రూ.20 లక్షల నగదు బహుమతితో కూడిన అవార్డును నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి. వంశీకృష్ణ, వార్డు నంబర్--16 కార్పొరేటర్ పెరిక స్వాతి స్వీకరించారు.సెప్టెంబర్ 7న న్యూఢిల్లీలోని ఇందిరా పర్యావరణ భవన్లో గంగా ఆడిటోరియంలో జరిగిన స్వచ్ఛ వాయు దివస్--2026 కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైర్పర్సన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ, ఎయిర్ క్వాలిటీ మేనేజ్మెంట్ కమిషన్ చైర్పర్సన్ రాజేష్ వర్మ, కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి తన్మయ్ కుమార్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ అండ్ స్పెషల్ సెక్రటరీ సుశీల్ కుమార్ అవస్థి, అదనపు కార్యదర్శి ఆశుతోష్ అగ్నిహోత్రి, అదనపు కార్యదర్శి మరియు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్పర్సన్ డా. అమందీప్ తదితరులు హాజరయ్యారు.ఎన్సిఏపి లో భాగంగా నిర్వహించిన సర్వేక్షణలో గాలి నాణ్యత మెరుగుదల, రహదారి దుమ్ము నియంత్రణ, ఘన వ్యర్థాల నిర్వహణ, పచ్చదనం పెంపు, ప్రజల్లో అవగాహన వంటి అంశాలపై పట్టణ స్థాయిలో చేపట్టిన చర్యలను పరిగణనలోకి తీసుకున్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జంక్షన్ల అభివృద్ధి, ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, బ్లాక్ ప్లాంటేషన్, ట్రాఫిక్ కారిడార్లలో పచ్చదనం పెంపు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల రూపాంతరం, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ప్లాంట్ వంటి చర్యలను చేపట్టింది. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "ఈ జాతీయ స్థాయి అవార్డు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్కు గర్వకారణం. నల్గొండ ఎమ్మెల్యే,రోడ్లు--భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహాయ సహకారాలతో నల్గొండ నగర అభివృద్ధికి మరింత వేగం తీసుకువచ్చి, అన్ని డివిజన్లలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక పట్టణ సౌకర్యాలు కల్పిస్తూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ను తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్--1 కార్పొరేషన్గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం" అని మేయర్ తెలిపారు. కమిషనర్ బి. వంశీకృష్ణ మాట్లాడుతూ "మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారం, మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో నల్గొండ నగరానికి మరింత మెరుగైన పట్టణ మౌలిక వసతులు, ఆధునిక పౌర సౌకర్యాలు, పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చదనం, సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను అందించే దిశగా చర్యలు కొనసాగిస్తాం.స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నల్గొండ నిర్మాణానికి మరింత సమన్వయంతో పనిచేస్తాం" అని కమిషనర్ తెలిపారు.కేటగిరీ--3లో జాతీయ స్థాయిలో సాధించిన 2వ ర్యాంక్‌తో పాటు రూ.20 లక్షల నగదు బహుమతితో లభించిన ఈ అవార్డు నల్గొండ నగర అభివృద్ధి ప్రస్థానంలో మరో కీలక మైలురాయిగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.

## ఘనంగా నూతన టీ, కాఫీ షాప్ ప్రారంభోత్సవం

గ్రామాల్లో యువత స్వయం ఉపాధి సాధించడం అభినందనీయం:

సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ



**లోకల్ గైడ్ సెప్టెంబర్ 7 బయ్యారం :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ మరియు కాఫీ షాప్‌ను గ్రామపంచాయతీ సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో యువత ఇలాంటి వ్యాపారాలు ప్రారంభిస్తూ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన టీ, కాఫీలతో పాటు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. గ్రామంలో వ్యాపారం విజయవంతమై మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షిస్తూ, యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు సర్పంచ్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి . ప్రోప్రేటర్ అడిదల ఆశదేవితో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దేవుని పూజించి ....... ఆ దేవుణ్ణి ఆశీస్సులతో ఆశదేవి "టీ హబ్ " షాప్ మంచిగా సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు... ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి వార్డు సభ్యులు కంద్రాతి యాకేష్, మక్కల దుర్గారావు మరియు దేరంగుల సమ్మయ్య, షేక్ సైదులు, గుర్రం సాయి తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ పోరుబాట

**హామీల అమలులో జాప్యంపై డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 7 (లోకల్ గైడ్ ప్రతినిధి):** కుత్బుల్లాపూర్నియోజకవర్గంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు నిరసన గళం వినిపించారు. ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో నెరవేరలేదని పేర్కొంటూ కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.గౌరవ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుఆదేశాలమేరకునిర్వహించిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. హామీలను త్వరితగతిన అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఉద్యమకారుడు జాలిగాం రాకేష్ మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో 131వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాస్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు సోమేష్ యాదవ్, డివిజన్ సీనియర్ నాయకులు కిషోర్ చారి, సతి రెడ్డి, దుర్గా రెడ్డి, రమణ రెడ్డి, వెంకట్, నసీర్, బాంబే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీల సాధన కోసం అవసరమైతే మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.

## ఆర్ గ్యారంటీలను అమలు చేయాలి.

**420 హామీలను వెంటనే పరిష్కరించాలి.**

**సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో వినతి.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. :** కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై సోమవారం ఆరవ రోజు బీఆర్ఎస్ నల్గొండ ఇంచార్జ్ కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100మందికి పైగా పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు జరపాలని. 420 హామీలను పరిష్కరించాలని... వెయ్యి రోజుల పాలన ముగిసినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తుందని.. వెంటనే అన్ని హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో ప్రజా ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు..అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం ముందు.. అసంబ్లీ ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యే లను పోలీసులు అడ్డుకోవడం.. హరీష్ రావు పై,మహిళా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పై పోలీసుల దాష్టికం పై పెద్ద ఎత్తున.. నిరసన వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి,రెగట్టే మల్లిఖార్జున రెడ్డి నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ మైనం శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మారగోని గణేష్ బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్,దొడ్డి రమేష్ పెరిక యాదయ్య పేర్ల అశోక్ రత్నగిరి శ్రీనివాస్ కుందూరి ప్రవీణ్ రెడ్డి మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, రావుల శ్రీనివాసరెడ్డి, పల్లె రంజిత్, పిన్నపు రెడ్డి మధుసూదన్ రెడ్డి గంజి రాజేందర్,మాతంగి అమర్ పెరిక కరణ్ జయరాజ్, దండంపెల్లి సత్తయ్య, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నార.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## బీఆర్ఎస్ నేతలపై పోలీసుల దాడులు ఖండనీయం

**జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ తీవ్ర ఆగ్రహం**



**కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 7, లోకల్ గైడ్ న్యూస్ :** బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు వ్యవహరించిన తీరును వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై పోలీసులతో దాడులు చేయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు నాయకత్వంలో అసెంబ్లీకి వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులపై పోలీసులు వ్యవహరించిన తీరును గౌసుద్దీన్ తీవ్రంగా తప్పుబట్టారు. కేటీఆర్, హరీష్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తదితర నాయకులపై పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. అలాగే మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి తదితరుల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరును కూడా ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను నెరవేర్చడంలో విఫలమైందని గౌసుద్దీన్ విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు డిక్లరేషన్ల పేరుతో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా ఆయా వర్గాల ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ ప్రజల తరఫున గొంతెత్తుతున్న బీఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం, వారిపై పోలీసులతో దాడులు చేయించడం ఎంతమాత్రం సమర్థనీయం కాదన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేసినంత మాత్రాన ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను ఆపలేరని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ నాయకులపై ఇలాంటి చర్యలు పునరావృతమైతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని గౌసుద్దీన్ హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులపై జరిగిన ఘటనలకు బాధ్యులైన వారు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ భగ్గుమన్నది.. ప్రజావాణిలో వినతిపత్రం

**ప్రజావాణిలో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ వినతిపత్రం**

**ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ ఘాటు విమర్శలు**



**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 7:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకులు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) పిలుపు మేరకు సోమవారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ ఎనమళ్ళ రమేష్ ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఎంపీడీఓకు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ శాసనసభ్యుడు, కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ గుర్క జైపాల్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆడబిడ్డలకు తులం బంగారం, స్కూటీలు, రైతులకు రైతుబంధు--రైతుభరోసా, నిరుద్యోగులకు ఉద్యోగ క్యాలెండర్, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేల పింఛన్ వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించిన జైపాల్ యాదవ్, రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాంనుంతల సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీనునాయక్, కౌన్సిలర్లు నాగిళ్ళ జగన్, దుద్దు ఆంజనేయులు, సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్, ఎంగలి రఘు, సైదులు గౌడ్, చుక్క నిరంజన్, కమటం వెంకటయ్య, వస్పుల సాయిలు, లండం యాదయ్య, రమేష్ నాయక్, దేరంగుల వెంకటేష్, కొమ్ము ప్రసాద్, రాముల మహేష్, మహేష్ నేత, పుల్లారెడ్డి శ్రీశైలం, మాలేపల్లి పరమేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ దండోరా ఉద్యమ కారులను తెలంగాణ ఉద్యమ కారులు గా గుర్తించాలి.

**ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ( మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘం ) ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లుహాజరై మాట్లాడుతూ మాదిగ దండోరా ఉద్యమం లేనిది తెలంగాణ ఉద్యమం ఎక్కడిదని గుర్తు చేశారు.తక్షణమే తెలంగాణ ఉద్యమ కారుల గుర్తింపు కమిటీ లో మాదిగ దండోరా నాయకులకు అవకాశం కల్పించాలి. మాదిగ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.మాదిగ అమరవీరుల కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.హైదరాబాద్ నగరం నడిబొడ్డున 5 ఎకరాల లో మాదిగ స్మృతి వనం నిర్మించాలి.ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకులు పై ఉన్న కేసులను వెంటనే ఎత్తివేయాలి. తెలంగాణ ఉద్యమ కారుల మాదిరిగా మాదిగ దండోరా ఉద్యమ కారులకు నెలకు 25 వేల రూపాయల పెన్షన్ తో పాటు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలి.ఈ కార్యక్రమంలో విద్యార్థులు హరీష్ , శంకర్, రమేష్ , నాగేశ్వరరావు, హనుమంతు , విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## 20 ఏళ్ల నిరీక్షణకు నేటితో తెర....

**పెద్దపోర్లకు బస్సు సౌకర్యం**



**నారాయణపేట సెప్టెంబర్ 7:**ఎన్నో ఏళ్లుగా విద్యార్థు లు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న రవాణా ఇబ్బం దులను దృష్టిలో పెట్టుకొని, గ్రామ సర్పంచ్ బోయిన్ పల్లి కాశమ్మ ఆధ్వర్యంలో, పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డి కే అరుణమ్మ ,రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో పెద్దపోర్ల గ్రామానికి సోమవారం నూతన బస్సు సౌకర్యం ప్రారంభమైంది. నూతనంగా గ్రామానికి చేరుకున్న బస్సుకు గ్రామ సర్పంచ్ బోయిన్ పల్లి కాశమ్మ పూజా కార్యక్రమం నిర్వహించి, గ్రామ ప్రజల సమక్షంలో బస్సు సౌకర్యా న్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ సంతోషం తెలిపారు. ఈ బస్సు సౌకర్యంతో విద్యార్థులు విద్యాసంస్థ లకు, ప్రజలు నారాయ ణపేట తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు ఎంతో సౌలభ్యం కలగ నుంది. 20 ఏళ్లుగా ఎదు రుచూస్తున్న గ్రామ ప్రజల కల నేడు సాకారం కావడం పెద్దపోర్ల గ్రామ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచింది.బస్సు సౌకర్యం కల్పించిన ఆర్టీసీ అధికా రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో నారాయణపేట డిపో మేనే జర్ రామ్మోహన్, పంచాయ తీ కార్యదర్శి రాఖీ, మాజీ సర్పంచ్ రవికుమార్, మాజీ ఎంపిటిసి పాతపల్లి శివప్ప, ఉట్కూర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోరం మహేశ్, ఉపసర్పంచ్ కొల్లూ ర్ మాధవి నాగేష్, గ్రామ పెద్దలు సాయిలు, చిన్న వెంకటయ్య, నర్వ భీమ య్య, గాల్ల నర్సిము లు, వడ్ల సత్యప్ప, జీర్లపల్లి కృష్ణ య్య, సాలె లక్ష్మయ్య, యువ నాయకులు బోయి న్ పల్లి నరేష్, సంటి రాము, సత్యం అంజి, వెంకటేష్, సంటి రవి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:1.బస్సును ప్రారంబించిన సర్పంచ్

## సైబర్ భద్రతపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎస్పీ వినీత్



**నారాయణపేట సెప్టెంబర్ 7:**తెలంగాణ సైబర్ సెక్యూ రిటీ బ్యూరో ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భం గా రూపొందించిన సైబర్ భద్రత అవగాహన వాల్ పోస్టర్‌ను సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ ఆవిష్కరిం చారు.వినాయకుడి నుంచి సైబర్ భద్రత పాఠాలు అనే సందేశంతో రూపొందించిన పోస్టర్‌లో సైబర్ మోసాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వినూత్నంగా వివరించారు. వినాయకుడి పెద్ద చెవులు ప్రతి విషయా న్ని జాగ్రత్తగా వినాలని, చిన్న కళ్లతో నిశితంగా గమ నించాలని, పెద్ద తలతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్న ట్లుగా పోస్టర్‌లో అవగాహన కల్పించారు. అత్యాశ, భయం, తొందరపాటు వంటి భావోద్వేగాలను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మలుచుకుం టారని, ప్రతి గణేష్ మండ పం దగ్గర ఈ అవగాహన వాల్పోస్టర్ ఏర్పాటు చేయాలని అందుకు మండప యజమానులు ఏర్పాటు చేసి ప్రజలకు అప్రమత్తం చేయాలని ఎస్పీ సూచించారు.తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్‌కాల్స్, మెసేజ్‌లు, ఈ-మెయిల్స్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. అనుమానాస్పద లింకు లను క్లిక్ చేయడం, గుర్తు తెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం చేయవ ద్దన్నారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం/డెబిట్ కార్డు సమాచారం, పాస్‌వ ర్డ్‌లు, ఓటీపీ, పిన్ వంటి రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని స్పష్టం చేశారు.ఆన్‌లైన్ ఉద్యోగా లు, పెట్టుబడులు, రుణా లు, బహుమతులు, లాట రీల పేరుతో వచ్చే ఆకర్షణీ యమైన ప్రకటనలను నమ్మి మోసపోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితుల తో వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దన్నారు. ఖాతా ల భద్రత కోసం బలమైన పాస్‌వర్డ్‌లు ఏర్పాటు చేసుకుని టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ వినియోగించాలని తెలిపారు.ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే ఆలస్యం చేయకుండా 1930 హెల్ప్ లైన్‌కు ఫోన్ చేయాలని, ఓఓఓ.ఛిఎవతీఛితీఅఎవ.స్త్రశీజ.ఱఅలో ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. మోసం జరిగిన వెంటనే స్పందిస్తే డబ్బును తిరిగి పొందే అవ కాశాలు మెరుగుపడతా యని తెలిపారు. ప్రజల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరంత రం అవగాహన కార్యక్రమా లు నిర్వహిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో పేట ఇంచార్జి సైబర్ క్రైం డీఎస్పీ కాజల్ జస్వాల్,ఆర్ ఐ విజయ భాస్కర్, జిల్లా సైబర్ టీం పోలీసులు రమేష్, పవన్ తది తరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:2.పోస్టర్ ఆవిష్కరించిన ఎస్పి

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన కాంగ్రెస్.

**పేట మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి.**



నారాయణపేట సెప్టెంబర్ 7 ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిం దని నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి , కౌన్సిలర్ కాకర్ల నారా యణమ్మ విమర్శించారు. సోమవారం బి ఆర్ ఎస్ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నారాయణపేట కలెక్టర్ ప్రజావాణిలో వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీ ల పేరుతో ప్రజల ను మోసం చేసిందనీ అన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత పేద ప్రజల కు ఎన్నో సంక్షేమ పథకాల ను ప్రవేశపెట్టి ఆదుకున్న వ్యక్తి కెసిఆర్ అని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలను కూడా పేద ప్రజలకు అందించ డంలో కాంగ్రెస్ నాయకుల వాటాలను వేసుకుంటు న్నారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ అధికారంలోకి రావాలని పేద ప్రజలు ఇప్పటికే ఆయనను దేవుడిలాగా భావిస్తున్నారని తెలిపా రు.ఇప్పటికైనా సీఎం రేవం త్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలతోపాటు పేద ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను వెంటనే అమ లు చేసి వారిని ఆదుకోక పోతే బి ఆర్ఎస్ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామ నిఅన్నారు.ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకు లు,ప్రజా ప్రతినిధు లు,మాజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:3.హామీలు అమలు చేయాలని ప్రజావాణిలో వినతి పత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి.

## ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్క రించాలి

**కలెక్టర్ ప్రియాంక**



**నారాయణపేట సెప్టెంబర్ 7:** ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి వీలైనంత త్వరగా వాటిని పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్ట రేట్ లోని ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవా రం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 12 ఫిర్యాదు లు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీ లు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ప్రజావాణి అర్జీల ను పెండింగ్ లో పెట్టకుండా సత్వరం పరిష్కరించా లన్నారు. శాఖల వారీగా ఆయా అర్జీలను ఎప్పటి కప్పుడు పరిశీలించి వెంట నే పరిష్కరించాలన్నారు. అదనపు కలెక్టర్ శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:4.ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

## రోడ్డు మరమ్మతు చేసి ఆద ర్శంగా నిలిచిన యువకులు



**నారాయణపేట సెప్టెంబర్ 7:**నారాయణపేట పట్టణంలోని 5వ వార్డు లో నాగుల కట్ట వద్ద పాడైన రోడ్డు ను మరమ్మతు చేసి యువకులు ఆదర్శంగా నిలిచారు.బాపూనగర్ నాగులకట్ట దగ్గర ఎక్సైజ్ ఆఫీస్ ముందు గల రోడ్డు చిన్నగా ఉండడం వల్ల ప్రమాద కరంగా మారింది. ఇప్పటి వరకు దాదాపు 8 మంది బైక్ పై నుండి జారి పడడం ప్రమాదాలకు గుర య్యారు. దాంతో బాపూన గర్ యువత స్పందించి సోమవారం అ రోడ్డు ను కాంక్రీంట్ తో వెడల్పు చేసా రు. రోడ్డును విస్తీర్ణం చేసా రు.అటుగా వెళ్తున్న పలు వురు వారిని అభినందిం చారు.

ఫోటో రైట్ అప్:5.రోడ్డు మరమ్మతు చేస్తున్న యువకులు

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అరెస్టు పై ఎంపీ డీకే అరుణ తీవ్ర ఆగ్రహం

**రాష్ట్రంలో 'చోటా హిట్ల ర్' పాలన నడుస్తోందని ధ్వజం.**



**నారాయణపేట సెప్టెంబర్ 7:**రాష్ట్రంలో ప్రజాస్వామ్యా న్ని పూర్తిగా అపహాస్యం చేస్తూ, నిరంకుశ, నిర్బంధ పాలన సాగిస్తున్నారని ఎంపీ. డీకే అరుణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు అగాధంలో పడిందని, ఫీజు రీయింబర్స్మెంట్ రాక విద్యా ర్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలియజేయా లని, ప్రభుత్వానికి కనువి ప్పు కలిగేలా శాంతియుతం గా నిరసన తెలుపుతున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుని అరె స్టు చేయడం అత్యంత దుర్మార్గపు చర్య అని తీవ్రం గా ఖండించారు.నిరసన తెలిపే రాజ్యాంగబద్ధమైన హక్కును కాల రాస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.రాష్ట్రంలో 'చోటా హిట్లర్' పాలన కొనసాగు తుందని, ప్రజల సమస్య లపై గళమెత్తితే అణచి వేయడమే లక్ష్యంగా, రాజ్యాంగ విరుద్ధమైన పాల న సాగిస్తున్నా రన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడ మే పనిగా కాంగ్రెస్ ప్రభు త్వం పెట్టుకుందన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడు తున్న బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం వెనుక ప్రభుత్వ భయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.అక్రమ అరెస్టులకు బీజేపీ భయప డబోదనీ అన్నారు. ప్రభు త్వం వెంటనే రామచందర్ రావు ని, అలాగే అరెస్ట్ చేసిన ఇతర నాయకులను, విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.ఫీజు రీయింబర్స్మెంట్ సమస్య ను తక్షణమే పరిష్కరించ కపోతే, విద్యార్థుల పక్షాన బీజేపీ ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుంద ని ప్రభుత్వాన్ని డీకే అరుణ హెచ్చరించారు.

ఫోటో రైట్ అప్:6.ఎంపి.డి కే అరుణ

## ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై పోలీసుల దాడి అప్రజాస్వామికం

**కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల ఆగ్రహాన్ని ఆపలేరు**

**శేరిలింగంపల్లి ఉద్యమ నేత చిర్రా రవీందర్ యాదవ్ ధ్వజం**




**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:** శాసనసభకు నల్లచొక్కాలతో హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని శేరిలింగంపల్లి ఉద్యమ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు. పార్లమెంటుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నల్ల టీషర్ట్‌తో వెళ్లవచ్చని, రాష్ట్ర శాసనసభకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నల్ల అంగీలతో వెళ్లకూడదా అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై నిరసన తెలిపే ప్రతిపక్ష హక్కును ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ముఖ్యంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి చీరను పోలీసులు లాగడం అత్యంత శోచనీయమని, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు గాయాలు కావడం, వారు కిందపడే పరిస్థితి రావడం బాధాకరమన్నారు. పోలీసుల అత్యుత్సాహంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై జరిగిన అణచివేత కాదని, ప్రజాస్వామ్య విలువలు, ప్రతిపక్షాల హక్కులు, స్వేచ్ఛగా నిరసన తెలిపే రాజ్యాంగబద్ధ హక్కులపై జరిగిన దాడిగా చిర్రా రవీందర్ యాదవ్ అభివర్ణించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక న్యాయం, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో న్యాయం అనే ధోరణిని కాంగ్రెస్ ప్రభుత్వం విడనాడాలని హితవు పలికారు. నల్లచొక్కాలను పోలీసులు అడ్డుకోగలరేమో కానీ ప్రజల్లో పెరుగుతున్న ఆగ్రహాన్ని మాత్రం ఈ ప్రభుత్వం అడ్డుకోలేదని ఆయన హెచ్చరించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షం చేసే నిరసనలను అణచివేయడం కాకుండా, ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని చిర్రా రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు.



## పేదింటి బిడ్డ సంజనకు డాక్టర్ సీటు

**-- ఘనంగా సన్మానించిన గ్రామపంచాయతీ**



**లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పేద, అణగారిన వర్గాల కుటుంబం నుంచి వచ్చి కష్టపడి చదివి ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన ఎన్కతల గ్రామానికి చెందిన సంజనను గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం సంజనను శాలువాతో సత్కరించి, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సంజన ఎంబీబీఎస్‌లో సీటు సాధించడం ఆమె కుటుంబానికే కాకుండా మొత్తం ఎన్కతల గ్రామానికి గర్వకారణమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు, సామాజిక సవాళ్లు ఎన్ని ఎదురైనా పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సంజన తన విజయంతో నిరూపించిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, ముఖ్యంగా యువతులు సంజనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పిలుపునిచ్చారు. చదువే జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని, తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడంలో ఎలాంటి వెనకడుగు వేయకూడదని అన్నారు. సంజన విజయం గ్రామంలోని మరెంతో మంది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని, ఆమె బాటలో మరిన్ని కుటుంబాల నుంచి విద్యార్థులు ఉన్నత చదువుల వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం మాట్లాడుతూ భారతదేశంలో మహిళలకు విద్య అందని రోజుల్లోనే వారికి విద్య, సమానత్వం, హక్కులు కల్పించేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహోన్నతమైన పోరాటం చేశారని గుర్తుచేశారు. మహిళలు చదువుకుంటేనే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ బలంగా విశ్వసించారని అన్నారు. మహిళలకు విద్యా హక్కు, సమాన హక్కులు, గౌరవంగా జీవించే అవకాశాల కోసం అంబేద్కర్ చేసిన కృషి ఫలితంగానే నేడు సంజన వంటి ఎంతోమంది మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి వైద్యులు, ఇంజనీర్లు, అధికారులు వంటి ఉన్నత స్థానాలకు ఎదుగుతున్నారని మల్లేశం అన్నారు."అవకాశం లభిస్తే అణగారిన వర్గాల పిల్లలు కూడా ఆకాశమే హద్దుగా ఎదగగలరని సంజన నిరూపించిందన్నారు. ఒకప్పుడు మహిళలకు చదువు అందని పరిస్థితులు ఉన్న ఈ దేశంలో, నేడు ఒక గ్రామీణ యువతి ఎంబీబీఎస్ సీటు సాధించి డాక్టర్‌గా ఎదగబోతుండటం అంబేద్కర్ ఆశయాలకు ప్రతిబింబమన్నారు. సంజన విజయం కేవలం ఒక విద్యార్థి విజయం కాదని గ్రామీణ, అణగారిన వర్గాల యువతలో కొత్త ఆశలను నింపే విజయం" అని కట్టెల మల్లేశం అన్నారు. సంజన భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఆమె విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి గ్రామం నుంచి మరింత మంది విద్యార్థులు ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్‌తో పాటు గ్రామ పెద్దలు, యువత, ప్రజలు ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రముఖ నాయకులు లంబడి సురేష్, శనేశ్వర ఆలయం కమిటీ చైర్మన్ పట్లోళ్ల మహిపాల్ రెడ్డి. మాజీ ఉపసర్పంచ్ నారాయణరెడ్డి, గ్రామపంచాయతీ సభ్యులు, కట్టెల నాగరాజు కర్బార్ మేతరి శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు డప్పు పోచయ్య, తలారి ఆనంద్ గ్రామపంచాయతీ సిబ్బంది, పలు యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హామీల అమలులో కాంగ్రెస్ సర్కార్ విఫలం...మాజీ ఎమ్మెల్యే హరిప్రియ

**మహిళలపై పోలీసుల దాడులు సిగ్గుచేటు...మహిళా సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి**



కామేపల్లి, సెప్టెంబర్ 7, లోకల్ గైడ్ న్యూస్ : ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసులు వ్యవహరించిన తీరు సిగ్గుచేటని ఇల్లందు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తీవ్రస్థాయిలో విమర్శించారు. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై పోలీసులు జరిపిన దాడిని నిరసిస్తూ సోమవారం కామేపల్లి మండల నాయకులతో కలిసి ఆమె నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా హరిప్రియ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను తెలియజేస్తున్న మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు అనాగరికంగా వ్యవహరించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. మహిళలను గౌరవించాల్సిన ప్రభుత్వం, మహిళా ప్రజాప్రతినిధులపై పోలీసుల చేత దాడులు చేయించడం సిగ్గుచేటని అన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి మహిళా సమాజానికి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తే పోలీసుల బలంతో అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని హరిప్రియ అన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి తప్ప, పోలీసు చర్యలతో వారి గొంతు నొక్కే ప్రయత్నం చేయకూడదని పేర్కొన్నారు.



హామీల అమలులో ప్రభుత్వం విఫలం

అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని హరిప్రియ విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కామేపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేయాలని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని హరిప్రియ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, శ్రీనివాసరావు, సమా మోహన్ రెడ్డి, కామేపల్లి గ్రామశాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, కుమార్, జల్లీ రాములు, కృష్ణ ప్రసాద్, లూసి తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# ఇది ప్రజాస్వామ్యమా రాక్షస రాజ్యమా

**అసెంబ్లీ సాక్షిగా ఖాకీల పైశాచికంపై తాటి వెంకటేశ్వర్లు నిప్పులు**

**కేటీఆర్, హరీష్ రావు సహా ప్రజాప్రతినిధుల అరెస్టులపై భగ్గుమన్న మాజీ ఎమ్మెల్యే**



**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** ప్రజాస్వామ్య దేవాలయం ముంగిట ఖాకీ బూట్ల చప్పుడుతో ప్రతిపక్షాల గొంతు నొక్కే దుర్మార్గపు సంస్కృతికి తెరలేచిందని, ప్రజా సమస్యలపై శాంతియుతంగా గళమెత్తుతున్న ప్రతిపక్ష నేతలను అణచివేయడమే ప్రజాపాలనా? అని మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో నిలదీశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అక్రమ అరెస్టులను ఆయన ముక్తకంఠంతో ఖండించారు. ప్రస్తుత పాలకుల వైఖరి చూస్తుంటే తెలంగాణలో ప్రజాస్వామ్యం బతికే ఉందా లేక నిరంకుశ పాలన నడుస్తోందా అన్న అనుమానం కలుగుతోందని మండిపడ్డారు. సంస్కారహీనమైన చర్య.. సబితమ్మపై పురుష పోలీసుల ప్రతాపమా పోలీసుల తీరు అత్యంత హేయంగా మారిందని తాటి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస విచక్షణ మరిచి, మహిళా శాసనసభ్యులు అని కూడా చూడకుండా చీరలు పట్టుకుని ఈడ్చిపారేయడం పాలకుల దిగజారుడుతనానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో తొలి మహిళా హోంమంత్రిగా పనిచేసిన గౌరవనీయురాలైన సబితా ఇంద్రారెడ్డిని మహిళా పోలీసులు కాకుండా పురుష పోలీసులు అడ్డగించి అరెస్ట్ చేయడం ఏ రాజ్యాంగ సూత్రాల్లో భాగమని ప్రశ్నించారు. ఈ తోపులాటలో ప్రజాప్రతినిధులకు గాయాలు కావడం అత్యంత బాధాకరమని, అధికారం చేతిలో ఉందని విర్రవీగితే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. గొంతు నొక్కితే తిరుగుబాటు తప్పదు! ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం నేరమా? ప్రజా సమస్యలను లేవనెత్తే ప్రతిపక్ష నాయకుల గొంతును ఖాకీల సాయంతో నొక్కేయడమే ప్రజాస్వామ్యమా? అని ప్రభుత్వాన్ని సూటిగా నిలదీశారు. నిరంకుశత్వంతో పాలించాలని చూసిన ఏ ప్రభుత్వమూ ప్రజా క్షేత్రంలో నిలబడలేదని తాటి వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన అణచివేత ధోరణిని వీడాలని, ప్రతిపక్ష నేతలపై అక్రమ అరెస్టులు, దౌర్జన్యాలు తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో ప్రజలే ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## తెల్లవారుజామున 4 గంటలకు జరిగిన అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం!



**జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండె గణేష్ ముదిరాజ్ మాట్లాడుతూ:** లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి హక్కులు, గౌరవం, స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అయితే తెల్లవారుజామున 4 గంటలకు ఒక పౌరుడిని అరెస్ట్ చేయడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని అన్నారు. చట్టం అందరికీ సమానంగా ఉండాలని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రజలను భయపెట్టడం, వారి గొంతును అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెంటనే ప్రజలకు వెల్లడించాలని, చట్టబద్ధమైన ప్రక్రియను పారదర్శకంగా పాటించాలని డిమాండ్ చేశారు. అన్యాయం ఎక్కడ జరిగినా ప్రశ్నిస్తామని, ప్రజల హక్కుల కోసం ఎల్లప్పుడూ అండగా నిలబడతామని గుండె గణేష్ ముదిరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఏ. లక్ష్మణ్, నాగేశ్వర్ గౌడ్, మక్తా డివిజన్ అధ్యక్షులు జె. శ్రీను, ఆర్.ఆర్. జిల్లా ఎస్.టి. మోర్చా అధ్యక్షులు జి. విజేందర్, జిల్లా ఎస్.సి. మోర్చా ఉపాధ్యక్షులు ప్రభాకర్, జిల్లా దివ్యాంగుల కన్వీనర్ పి. నాగులు, సీనియర్ నాయకులు పాపయ్య, కె. ప్రసాద్, బాలరాజ్ పాల్గొన్నారు.

## కనీస వేతనాల సలహా మండలి లో జాతీయ సంఘాలను చేర్చాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (లోకల్ గైడ్ ) :** కేంద్ర ప్రభుత్వం నియమించిన జాతీయ కనీస వేతనాల సలహామండలిలో సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీలను చేర్చక పోవడాన్ని వ్యతిరేకిస్తూ ఈరోజు సుల్తానాబాద్ పూసాల పెద్దమ్మ గుడి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ కనీస వేతనాల సలహా మండలిని నియమించింది, ఇందులో చట్టపరంగా ఐదు జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులను సభ్యులుగా చేర్చాలి, కానీ జాతీయ సంఘాలైన సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీల ప్రతినిధులను నియమించకుండా తన కార్మిక వ్యతిరేక చర్యను మరొకసారి రుజువు చేసుకుంది. దేశంలో పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు నిర్ణయించే, సూచనలు ఇచ్చే ఈ సలహా మండలికి తన తొత్తు సంఘాల ప్రతినిధులను, యాజమాన్య ప్రతినిధులను, స్వచ్ఛంద సంస్థల పేరుతో బిజెపి ప్రభుత్వానికి వంతబడే వారితో ఈ సలహా మండలి నియమించడం అంటే కార్మికుల యొక్క కనీస వేతనం ఇవ్వకుండా దేశంలోని పెట్టుబడుదారులకు, కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను దోచిపెట్టడానికి ఈ సలహా మండలి పనిచేస్తుందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర బీజేపీ ప్రభుత్వం తన తప్పుడు వైఖరిని మానుకొని గుర్తింపు పొందిన జాతీయ కార్మిక సంఘాల అయినటువంటి సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎన్టియుసి సంఘాల జాతీయ నాయకులను కనీస వేతనాల సలహా మండలిలో చేర్చాలని డిమాండ్ చేశారు, లేకపోతే ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తునపోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, కోకన్వీనర్ మాతంగి రాజమల్లు, రైస్ మిల్లు ఆపరేటర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నౌండ్ల బ్రహ్మచారి, బండారి స్వామి, వీరగోని కిరణ్, పర్వతాలు, బండారి తిరుపతి, మాతంగి శంకర్, శీను, నయీమ్, సలోమి, ఈశ్వరమ్మ, బచ్చన్దేవ్, వకీల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**అధికారులకు జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశం**



**సిద్దిపేట, సెప్టెంబర్ 07(లోకల్ గైడ్):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హతల మేరకు సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలు, వినతులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల పెండింగ్ వివరాలను ఆన్‌లైన్ ద్వారా సమీక్షించారు.ప్రజలు ఎంతో నమ్మకంతో తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించి డిస్పోజల్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సమయపాలన పాటిస్తూ విధిగా హాజరు కావాలని సూచించారు.ప్రజల నుంచి అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హత ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 70 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నాగరాజమ్మ, ఎస్‌డీసీ సుదర్శన్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు ఇవ్వాలి... కారేపల్లిలో బస్‌షెల్టర్లు నిర్మించాలి

**ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి.. లేనిపక్షంలో ప్రజా పోరాటాలు: డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదేర్ల వినయ్ కుమార్**

**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 7, లోకల్ గైడ్ న్యూస్ :** ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. అర్ధాంతరంగా నిలిపివేసిన డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ల జారీని వెంటనే పునరుద్ధరించాలని, కారేపల్లి మండల కేంద్రంలో బస్‌షెల్టర్ల నిర్మాణం చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు, సింగరేణి మండల కార్యదర్శి ఆదేర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు, విద్యార్థులకు ఎంతో కీలకమైన డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ల జారీని నిలిపివేయడం దుర్మార్గమని విమర్శించారు. ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులతో పాటు అనేక ప్రభుత్వ సేవలకు జనన ధ్రువీకరణ పత్రాలు అవసరమవుతున్న నేపథ్యంలో వాటిని అందుబాటులో లేకుండా చేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ కోసం సివిల్ కోర్టును ఆశ్రయించాలని నిబంధనలు చెబుతున్నట్లు పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇది ఎంతవరకు సాధ్యమని ప్రశ్నించారు. ప్రజలకు అందుబాటులో ఉండే గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ప్రభుత్వ




కార్యాలయాలు ఉన్నప్పటికీ, జనన ధ్రువీకరణ పత్రాల కోసం కోర్టుల చుట్టూ తిప్పడం సరికాదని అన్నారు. ఆగస్టు 6 నుంచి నిలిపివేసిన డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ల జారీని ప్రభుత్వం వెంటనే పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు.

కారేపల్లిలో బస్‌షెల్టర్లు నిర్మించాలి

కారేపల్లి మండల కేంద్రం కావడంతో నిత్యం వేలాది మంది వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తున్నారని వినయ్ కుమార్ తెలిపారు. అయితే బస్టాండ్ సెంటర్, సినిమా హాల్ సెంటర్ వంటి ప్రధాన ప్రాంతాల్లో ప్రయాణికులు నిలబడేందుకు కనీసం బస్‌షెల్టర్లు లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఎండ, వర్షాల నుంచి ప్రజలకు రక్షణ కల్పించేలా ఆయా ప్రాంతాల్లో వెంటనే బస్‌షెల్టర్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్ల సమస్యతో పాటు బస్‌షెల్టర్ల నిర్మాణంపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఆదేర్ల వినయ్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు దిలీప్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు ఫ్రెండ్లీ పోలీసు... నేడు రేవంత్ పోలీసు

**హామీల అమలు కోరితే కేసులు పెడతారా**

**మండిపడిన మాజీ ఎమ్మెల్యే శ్రీ ఎస్. రాజేందర్‌రెడ్డి**

**నారాయణపేట సెప్టెంబర్ 7:** తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రె స్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేసే విధంగా ప్రభు త్వం చర్యలు తీసుకోవా లని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎస్. రాజేందర్‌రెడ్డి డిమాం డ్ చేశారు. ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి మరో మారు గుర్తు చేస్తూ సోమ వారం గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రియాంక కు విన తిపత్రం సమర్పించారు. అంతకు ముందు యాద్గీర్ రోడ్డులోని మాజీ ఎమ్మెల్యే నివాసం నుంచి కలెక్టరేట్ వరకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి భారీ ఎత్తు న ర్యాలీ నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్. రాజేంద ర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్ని కల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారం టీలు, 420 హామీలను నమ్మి ప్రజలు అధికారాన్ని అప్పగించారని అన్నారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కాల యాపన చేస్తున్నారని విమ ర్శించారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభు త్వంపై ఉందని ఆయన అన్నారు. రైతులు, మహిళ లు, యువత, నిరుద్యోగు లు, ఉద్యోగులు, పేదలు, వృద్ధులు, వికలాంగులు, రైతు కూలీలు వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాల ని డిమాండ్ చేశారు. ఎన్నిక ల హామీలను అమలు చేయాలని ప్రజల తరఫున ప్రభుత్వాన్ని మరోమారు ప్రశ్నిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్‌కు హటావో తెలంగాణకు బచావో అని యావ త్తు తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగు ణంగా ప్రభుత్వం పనిచే యాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడి మరింత పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని హెచ్చరిం చారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను కలిసి ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలుపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకునేలా చూడాలని



కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లో సమాచార బోర్డు పై అధికా ర్ల పేర్లు కాగితాలపై రాసి ఉండడం, కలెక్టర్ పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు మొలసి ఉండడం, మంచి నీటి సదుపాయం లేని విష యాలపై అసహనం వ్యక్తం చేస్తూ జిల్లా కార్యాలయా లు అంటే ఇలాగానే ఉండేది అని విస్మయం వ్యక్తం చేశారు. ర్యాలీ మధ్యలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బిఆర్ ఎస్ శ్రేణులు ప్రయత్నించ గా పోలీసులు అడ్డుకున్నా రు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతిని ధులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాడు ఫ్రెండ్లీ పోలీసు... నేడు రేవంత్ పోలీసు...

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసు వ్యవస్థను " ఫ్రెండ్లీ పోలీసు" గా ప్రజలకు చేరు వ చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అది "రేవంత్ పోలీసు"గామారిపోయిందని బీఆర్ఎస్ జిల్లా అధ్య క్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి విమ ర్శించారు. ప్రభుత్వం ప్రజల కు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరడం కూడా రేవంత్ రెడ్డి ప్రభు త్వంలో తప్పుగా మారిపో యిందని ఆయన అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే, హామీల అమలు కోసం డిమాండ్ చేస్తే వెంటనే పోలీసులు జోక్యం చేసుకు ని కేసులు నమోదు చేయ డం ఏమిటని ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలనే గుర్తు చేస్తూ తమ పార్టీ ఎమ్మెల్యేలు టీషర్టులపై రాసుకుని అసెంబ్లీకి రావ డంలో తప్పేముందని



ఎస్.రాజేందర్‌రెడ్డి ప్రశ్నిం చారు. ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీ లను గుర్తు చేయడాన్ని కూడా ప్రభుత్వం అడ్డుకోవ డం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. టీషర్టులపై హామీలను రాసుకుని అసెంబ్లీకి వచ్చిన తమ పార్టీ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకున్నారని, అయితే అదే హామీలు తెలంగాణ ప్రజల గుండెల్లో, వారి మనసుల్లో ఉన్నాయ ని పేర్కొన్నారు. పోలీసుల ను ఉపయోగించి టీషర్టుల తో వచ్చిన తమ పార్టీ ఎమ్మెల్యేలను అడ్డుకోవ చ్చు కానీ ప్రజల మనసుల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ అమల కు నోచుకొని హామీలను ఎలాఅడ్డుకుంటారు...వాటిని ఎలా చెడగొడతారు అని ఎస్.రాజేందర్‌రెడ్డి ప్రశ్నిం చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తున్న ప్రతిపక్షాలపై కేసులు పెట్ట డం, పోలీసులతో అడ్డుకో వడం కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వా న్ని ప్రశ్నించడం ప్రతిపక్షాల హక్కు అని, ప్రజలకు ఇచ్చి న హామీల అమలుపై ప్రశ్నిం చే గొంతులను అణచివే యడం ద్వారా ప్రజా సమ స్యలు పరిష్కారం కావని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడం మా బాధ్యత అని హామీలు అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని పోలీసు కేసులతో ప్రజల ప్రశ్నించే గొంతును అణచివేయలేరు అని ఆయన స్పష్టం చేశారు.

ఫోటో రైట్ అప్:7.నిరసన ర్యాలీ చేస్తున్న బి ఆర్ ఎస్ శ్రేణులు,8.కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తున్న ఎస్ ఆర్ రెడ్డి

# రైతు కుటుంబానికి స్థిరమై న ఆదాయం కల్పించేలా ప్రణాళికలురూపొందించాలి

**జిల్లా కలెక్టర్ ప్రియాంక.**

**నారాయణపేట సెప్టెంబర్ 7 :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రైతు కుటుంబానికి ప్రత్య క్షంగా ప్రయోజనం చేకూరే లా, స్థిరమైన ఆదాయ వన రులను కల్పించే విధంగా సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారు లను ఆదేశించారు. సోమ వారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కరువు నివా రణ పై జిల్లా కలెక్టర్ ప్రియాంక అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో డ్రాట్ మిటిగేషన్ కార్యక్ర మంలో భాగంగా నారాయ ణపేట జిల్లా లోని ఉట్కూర్ మండలాన్ని ఎంపిక చేయ గా దానిని అమలు చేసే బాధ్యతను వాసన్ సంస్థ చేపట్టగా సోమవారం కలె క్టర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వాసన్ సంస్థ ప్రతినిధులు డీ పీ ఆర్ ను పవర్ పాయింట్ ప్రజంటే షన్ ద్వారా జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ గ్రామీణ కుటుంబాల అవసరాలు, స్థానిక వనరులు, రైతుల సామర్థ్యాలను పరిగణన లోకి తీసుకుని ఒకే సమగ్ర ప్రణాళిక కింద వివిధ కార్య క్రమాలను అనుసంధానం చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న నిధు లను చిన్నచిన్న కార్యక్రమా లుగా విభజించడం కంటే, ఎక్కువ మంది రైతు కుటుంబాలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే ఒక ప్రధాన ప్రణాళికను రూపొం దించి అమలు చేయాలని తెలిపారు.వ్యవసాయంతో పాటు పశుసంవర్ధక, పౌల్ట్రీ, డెయిరీ, గొర్రెలు, మేకల పెంపకం తదితర లైవ్‌స్టాక్ రంగాలను ప్రణాళికలో భాగం చేయాలని సూచిం చారు. ముఖ్యంగా పౌల్ట్రీ, లైవ్‌స్టాక్ రంగాల్లో ఉన్న అవకాశాలను గుర్తించి, రైతులకు అవసరమైన ఇన్ పుట్స్,



సాంకేతిక సహా యం, శిక్షణ, వెటర్నరీ సేవలు, మార్కెట్ లింకేజీ అందేలా సమగ్ర వ్యవస్థను రూపొందించాలని ఆదేశిం చారు.ఒక్కో చోట ఒక యూనిట్ ఏర్పాటు చేసి వదిలేయకుండా, ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు పూర్తి విలువ గొలుసు అభి వృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. ఉత్పత్తికి అవసరమైన ముడి సరు కులు, ఇన్‌పుట్స్, ఉత్పత్తి, సేకరణ, ప్రాసెసింగ్, నిల్వ, మార్కెటింగ్ వంటి అన్ని అంశాలను సమన్వయం చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీని కేవలం సహ జ వనరుల నిర్వహణ కార్యక్రమాలకు మాత్రమే పరిమితం చేయకుండా, ప్రతి కుటుంబం యొక్క ఆదాయం, ఆహార భద్రత, వ్యవసాయం, పశుసంపద, ఎంటర్‌ప్రైజెస్, ఉపాధి అవ కాశాలను అనుసంధానం చేసే వేదికగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచిం చారు.ప్రతి కుటుంబానికి వారి అవసరాలు, సామ ర్థ్యాలకు అనుగుణంగా తగిన ఎంటర్‌ప్రైజ్‌ను గుర్తించి, ఆర్థిక సంస్థలు, సంబంధిత శాఖలు, మార్కె ట్ సంస్థల సహకారంతో అమలు చేసే విధంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశిం చారు.ఇప్పటికే ఉన్న ఎఫ్ పీ వో లను బలోపేతం చేయాలని, ప్రతి ప్రాంతంలో కొత్త రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ఏర్పాటు చేయడం కంటే, ఇప్పటికే సమర్థవంతంగా పనిచే స్తున్న ఎఫ్ పీ వో లను గుర్తించి వాటిని మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ సూచించారు. అవసరం ఉన్న ప్రాంతాల్లో మాత్రమే కొత్త ఎఫ్ పీ వో లను ఏర్పాటు చేసి, వాటికి ప్రాసెసింగ్, నిల్వ, మార్కె టింగ్, వర్కింగ్ క్యాపిటల్, సాంకేతిక సహాయం వంటి అంశాల్లో అవసరమైన సహకారం అందించాలని తెలిపారు.ప్రతి ప్రణాళిక ఆర్థికంగా సాధ్యమైనది, దీర్ఘకాలికంగా నిలకడైనది, కుటుంబానికి ఆదాయం సమకూర్చే విధంగా ఉండా లని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రణాళిక రూపొందించే సమయంలో పెట్టుబడి, ఆదాయ అవకాశాలు, మార్కెట్, నిర్వహణ వ్యయం, కుటుంబానికి కలిగే ప్రయోజనం వంటి అంశాలను సమగ్రంగా అంచనా వేయాలని అధికా రులను ఆదేశించారు "ఒక గ్రామం--ఒక సమగ్ర ప్రణాళిక--ప్రతి కుటుంబా నికి ప్రయోజనం--స్థిరమైన ఆదాయం" అనే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి, వాటిని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. ప్రతి ప్రణాళిక ఆర్థికంగా సాధ్యమైనది,దీర్ఘకాలికంగా నిలకడైనది, కుటుంబాలకు స్థిరమైన ఆదాయం అందిం చే విధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి/ కార్యక్రమ నోడల్ అధికారి సక్రియా నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, వాసన్ సంస్థ ప్రతినిధులు అనిల్ ఉప్పల పాటి, బక్కా రెడ్డి, లక్ష్మణ్, మండల వ్యవ సాయ శాఖ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:9.సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

# జర్నలిస్టులపై కలెక్టర్ నిర్లక్ష్యం తగదు

**ఫీజు రాయితీ జీవో వెంటనే విడుదల చేయాలి**

**500 మంది జర్నలిస్టు కుటుంబాల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు**

**ఉద్యమం తప్పదని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ హెచ్చరిక**

**పెద్దపల్లి , సెప్టెంబరు 7: (లోకల్ గైడ్ ) :** ప్రజలకు--ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్రంలోని 32 జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లల ప్రైవేట్ విద్యా ఫీజుల రాయితీకి సంబంధించి కలెక్టర్లు జీవోలు జారీ చేసినా.. పెద్దపల్లి జిల్లాలో మాత్రం ఆ ప్రక్రియను నాన్చడం దారుణమన్నారు. జిల్లా కలెక్టర్ నిర్లక్ష్య, అహంకార ధోరణి కారణంగా జిల్లావ్యాప్తంగా దాదాపు 500 మంది జర్నలిస్టు కుటుంబాలకు చెందిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మొదటి బిడ్డకు 100 శాతం, రెండో బిడ్డకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాల్సి ఉన్నప్పటికీ, జిల్లా యంత్రాంగం నుంచి స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో ప్రైవేట్




పాఠశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం జర్నలిస్టు కుటుంబాలపై ఒత్తిడి తెస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మొదటి సెమిస్టర్ పరీక్షల సమయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ తన నిర్లక్ష్యాన్ని వీడి తక్షణమే జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీ జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాకు చెందిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయరమణారావు, డీసీసీ అధ్యక్షుడు మక్కాన్ సింగ్ తదితరులు ఈ సమస్యపై తక్షణమే స్పందించి కలెక్టర్ ద్వారా జీవో జారీ చేయించాలని కోరారు.

దశలవారీ ఉద్యమం తప్పదు

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ఇంకా జాప్యం చేస్తే మాత్రం ఇక చూస్తూ ఊరుకునేది లేదని శ్రీనివాస్ హెచ్చరించారు. జర్నలిస్టులందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి దశలవారీగా తీవ్రస్థాయి ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు.

ఇళ్ల స్థలాలపై కూడా కార్యాచరణ ఏది

గతంలో జర్నలిస్టులకు మంజూరైన ఇళ్ల స్థలాల విషయంలోనూ జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందేలా సంబంధిత అధికారులతో వెంటనే కార్యాచరణ రూపొందించి ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను ఇకనైనా అధికారులు ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించాలని కోరారు.

## 9 ఏళ్ల బాలుడిని అధికారికంగా దత్తత ఇచ్చిన కలెక్టర్ హైమావతి

బాలుడిని బాగా చదివించి, ఇష్టమైన రంగంలో ప్రోత్సహించాలి: కలెక్టర్



**సిద్దిపేట, సెప్టెంబర్ 07(లోకల్ గైడ్):** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాకు చెందిన 9 ఏళ్ల బాలుడిని కరీంనగర్ జిల్లాకు చెందిన సింగిల్ పేరెంట్ మహిళకు సోమవారం అధికారికంగా దత్తత ఇచ్చారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి చేతుల మీదుగా దత్తత ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హైమావతి దత్తత తీసుకున్న తల్లితో మాట్లాడుతూ బాలుడిని బాగా చదివించాలని, అతనికి ఇష్టమైన రంగంలో ప్రోత్సహించాలని సూచించారు. బాలుడి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసే పూర్తి బాధ్యత తల్లిదేనని తెలిపారు. జిల్లాలో పిల్లలు లేని దంపతులు పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే సిద్దిపేటలోని శిశు గృహం లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అధికారికంగా దత్తత తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సీహెచ్. శారద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె. రాము, శిశు గృహ సామాజిక కార్యకర్త రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చరీ జాతీయ స్థాయి పోటీలకు సుల్తానాబాద్ విద్యార్థి యశ్వంత్ ఎంపిక



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (లోకల్ గైడ్) :** సంగారెడ్డి జిల్లా కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్-2026లో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి టి. యశ్వంత్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి (నేషనల్స్) పోటీలకు ఎంపికయ్యారని కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ సునీల్ తెలిపారు. అక్టోబర్ 23 నుండి 26 వరకు రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరగనున్న జూనియర్ నేషనల్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలలో యశ్వంత్ తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి యశ్వంత్‌ను కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత అభినందించారు. యశ్వంత్ తన ప్రతిభతో కళాశాలకు, మన ప్రాంతానికి ఎంతో గర్వకారణంగా నిలిచారని కొనియాడారు. జాతీయ స్థాయి పోటీలలో కూడా ఇదే విధమైన ప్రతిభను చాటి విజయం సాధించాలని, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు.

## సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

తొలగించిన ల్యాబ్ టెక్నీషియన్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి: బీఎల్‌పీ



**సిద్దిపేట, సెప్టెంబర్ 07(లోకల్ గైడ్):** సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ పవన్ మృతి ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బీఎల్‌పీ) సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తలారి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు నెలల తరబడి జీతాలు అందకపోవడం, ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. 10--15 ఏళ్లుగా పనిచేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం బాధాకరమన్నారు. ఇటీవల ఆస్పత్రిలో చోటుచేసుకున్న ఘటనల నేపథ్యంలో ఉద్యోగుల్లో అభద్రతా భావం నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో కాంట్రాక్టర్ చల్ల శ్రీనివాసరెడ్డి వ్యవహారాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, తప్పులు నిర్ధారణైతే కాంట్రాక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తొలగించిన ల్యాబ్ టెక్నీషియన్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. అలాగే ఆస్పత్రి సూపరింటెండెంట్ పనితీరుపై ఉన్న ఆరోపణలు, అనుమానాలపై కూడా సమగ్ర విచారణ జరిపించాలని కలెక్టర్‌ను కోరారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎల్‌పీ నాయకులు దబ్బేట ఆనంద్, దబ్బేట భగవాన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులకు నిరసన



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (లోకల్ గైడ్) :** వర్షాకాల అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన తీరును తీవ్రంగా ఖండిస్తూ, సుల్తానాబాద్ పట్టణంలోని రాజీవ్ రహదారిపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తున్న ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం, అక్రమంగా అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతుకలను అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని హెచ్చరించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## కెలో ఇండియా గేమ్స్ లో స్టేట్ లెవెల్ కి ఎంపిక అయినా కొందుర్గు న్యూ మాక్స్ కుంగ్-ఫూ విద్యార్థినిలు..

ఆత్మ రక్షణ న్యూ మాక్స్ కుంఫూ లో రాణిస్తున్న విద్యార్థినీయులను వినందించన్న నాయకులు

మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్.

కొందుర్గు గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్..



**లోకల్ గైడ్ న్యూస్ 07 కొందుర్గ్.. :** కిలో ఇండియా గేమ్స్ లో బాగంగా న్యూ మాక్స్ కుంపూ కొందుర్గ్ బ్యాచ్ విభాగానికి చెందిన విద్యార్థులు కొత్తూరు జడ్పీ హెచ్ఎస్ హైస్కూల్ ఆవరణంలో నిన్న జరిగిన అస్మిత వుషు లీగ్ 2026-27 అర్ అర్ డిస్ట్రిక్ట్ లెవెల్ సెలెక్షన్స్ సీనియర్ -55 కేటగిరి లొ నహీద్ జహాన్ గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. సబ్ జూనియర్ విభాగంలో -22 కేటగిరి లొ సిలివేర్ మెడల్ సాధించడం జరిగింది తంగేళ్లపల్లి యశస్వి.సి. యాసహ్వాని జూనియర్ విభాగంలో -45 కేటగిరి లొ బ్రౌన్స్ మెడల్ సాధించడం జరిగింది.-22 విభాగంలో పెరుమాళ్ళ సమీక్షా బ్రౌన్స్ మెడల్ సాధించడం అందరిని సంతోషానికి గురి చేశారు ఓ స్టేట్ లెవల్ ఎంపికైన విద్యార్థినిలను స్థానిక ప్రజా ప్రజా ప్రతినిధులు గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ వార్డ్ సభ్యులు దుర్గనీ శ్రీను విద్యార్థులను అభినందించారు..విద్యార్థుల శిక్షణ ఉపాద్యాయలు రమేష్ మాస్టర్ ను ఘనంగా సన్మానించారు..

## కొందుర్గు ఎస్సైని మర్యాద పూర్వ కంగా కలిచిన సిపిఐ ప్రజాసంగాల నాయకులు ....

మండలంలోని పేద ప్రజలకు సముచిత స్థానం కల్పించాలి.

సి పి ఐ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు బుద్ధుల జంగయ్య..



**లోకల్ గైడ్ న్యూస్ 07 కొందుర్గ్.. :** పి కొందుర్గు పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన ఎస్సై వరప్రసాద్ సర్ ను మర్యాదపూర్వకగా కలసి ప్రజా సమస్యలపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య ఎస్సై గారితో మండల పరిధిలోని కొన్ని సమస్యలను ఎస్సై గారి దృష్టికి తీసుకురావడంతో ప్రజలకు అందుబాటులో ఉండి లా అండ్ ఆర్డర్ సమస్యలపై ఎలాంటి విన్నతులు తమ దృష్టికి వచ్చిన అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని తెలపడం జరిగింది అనంతరం శాలువాతో సన్మానించి ఎస్ఐ గారికి అభినందనలు తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు బి యాదయ్య మండల ప్రధాన కార్యదర్శి పామిడి జంగయ్య మండల ప్రచార కార్యదర్శి చింతలపల్లిజంగయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన బుడోఖాన్ కరాటే విద్యార్థులు

ముంబైలో జరిగిన 4వ ఆల్ ఇండియా లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్

బంగారు వెండి పథకాలతో మెరిసిన షాద్నగర్ విద్యార్థులు




**లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్ నగర్ పట్టణానికి చెందిన యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ఆదివారం ముంబైలోని మీ హీర్ సెన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన నాలుగోవ ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2026 లో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరిచారు. ఛాంపియన్షిప్ లో భాగంగా కుమ్మితే,కటాస్ విభాగంలో షాద్నగర్ విద్యార్థులు పాల్గొని బంగారం, వెండి పతకాలను సాధించారు. కుమితే విభాగంలో సురేష్ హరీష్ రోహన్ విష్ణువర్ధన్ బంగారు పథకాలు సాధించగా కటాస్ విభాగంలో ఇమాన్యుయల్ హరికృష్ణ బద్రీనాథ్ బంగారు పథకాలు సాధించారు. మొత్తం ఎనిమిది బంగారు పథకాలు ఐదు వెండి బతకాలను షాద్నగర్ విద్యార్థులు సాధించినట్లు యాదవ్ బుడో ఖాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ మీడియాకు తెలిపారు

## కడ్తాలలో వైభవంగా పోచమ్మ బోనాలు

పోచమ్మ ఆలయానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ రూ.30 వేల విరాళం



**కడ్తాల్, సెప్టెంబర్ 7:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల ఉత్సవాలు రంగారెడ్డి జిల్లా కడ్తాల్ పట్టణంలో భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. పోచమ్మ బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనాలతో ఊరేగింపు గా ఆలయానికి చేరుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పోచమ్మ ఆలయ ఉత్సవాలకు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.30 వేల విరాళాన్ని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా ఆలయ కమిటీ అధ్యక్షుడు గొల్ల సత్యంతో పాటు సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయన బోనాల ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంప వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ.. తెలంగాణ పల్లె సంస్కృతి, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే బోనాల పండుగను ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు. బోనాల సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను అలంకరించి అమ్మవారికి సమర్పించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, ఆలయ సభ్యులు కార్తీక్, చేగురి రాములు, మల్లేష్ గౌడ్, రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఫ్రంట్ పేజీకి మరింత పవర్‌ఫుల్ ప్రధాన శీర్షిక కావాలంటే: "కడ్తాలలో కదం తొక్కిన బోనాల జాతర.. పోచమ్మ ఆలయానికి రూ.30 వేల విరాళం"

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొందుర్గు మండల కేంద్రంలో రాస్తారోకో..

కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పరి పాలనను వీడాలి..

మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ..

మాజీ మండల అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి..

మాజీ జెడ్పీటిసి తనయుడు ఎదిరే రామకృష్ణ.. ..



**లోకల్ గైడ్ న్యూస్ 07 కొందుర్గ్:** కొందుర్గు మండల కేంద్రములో నేడు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న మొదటి రోజు ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడాన్నీ నిరసిస్తూ కొందుర్గ్ మండల ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధి నిధులు మండల కేంద్రంలోని రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రతి పక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ను నల్ల దుస్తులు ధరించి వచ్చారు అనే ఉద్దేశ పూర్వకంగా పోలీసులను పెట్టి వాళ్లను అరెస్టు చేయడం, బట్టలు చింపడం తోయడం లాంటి హేయమైన చర్యకు నిరసనగా ఈ రాస్తారోకో కార్యక్రమం అని అన్నారుకాంగ్రెస్ వెయ్యి రోజుల కాంగ్రెస్ పరిపాలనలో ఇచ్చిన వాగ్దానాలను హామీలను నిలబెట్టుకోలేదని వారం రోజుల నుంచి కూడా కార్యక్రమాలు చేపట్టినందుకు అక్కసుతో అసెంబ్లీలోకి వెళ్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను పెట్టి ఎమ్మెల్యే ఎమ్మెల్సీలను అసభ్యంగా, నీచంగా, మహిళలు అని కూడా చూడకుండా అవమానించడం వారిని దెబ్బలు తగిలే విధంగా తోయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన చర్య కాదని , ప్రజాస్వామ్యంలో ఏ రకమైన బట్టలు వేసుకొని ఎక్కడికైనా వెళ్లవచ్చు అని కేంద్రంలో రాహుల్ గాంధీ నిరసన దుస్తులు ధరించి పార్లమెంటుకు వెళ్లలేదా అని ప్రశ్నించారు..రస్తా రోకో లో పాల్గొన్న మండల బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, రెడ్డి నర్సింలు,ఎదిర రామకృష్ణ, వాసూరి, నర్సింలు, వెంకట్ రెడ్డి, ప్రేమ్ కుమార్,ఎండి హలీం,బి రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్, గోపాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్, పుట్ట పాటి శ్రీనివాస్, చిట్యాల రవి, కోట కృష్ణ, రామచంద్రయ్య, టేకులపల్లి పల్లి కృష్ణ, రవి గౌడ్, గొల్ల. వెంకటేష్, పెరుమల్ రెడ్డి, యాదయ్య,ధోరేటి రాజు,బి ప్రవీణ్, రవి, హనుమయ్య ఉన్నారు...

## నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులతో రావిచేడ్ సుభిక్షంగా ఉండాలి

సర్పంచ్ బొప్పిడి గోపాల్ ప్రత్యేక పూజలు..



**లోకల్ గైడ్కడ్తాల్ సెప్టెంబర్ 7:** రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామ ప్రజలపై నల్ల పోచమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, గ్రామం సుఖసంతోషాలతో, పాడిపంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, రావిచేడ్ సర్పంచ్ బొప్పిడి గోపాల్ ఆకాంక్షించారు. కడ్తాల్ మండలం రావిచేడ్ గ్రామంలో సోమవారం బోనాల పండుగను పురస్కరించుకుని నల్ల పోచమ్మ ఆలయంలో సర్పంచ్ బొప్పిడి గోపాల్ తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ.. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు సంతోషంగా ఉండాలని, గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించాలని నల్ల పోచమ్మ తల్లిని మనస్ఫూర్తిగా ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూపతి, అనిల్, సరిత, నాయకులు శ్రీశైలం యాదవ్, పాండు, సాయికుమార్, కృష్ణయ్య, బీరప్పతో పాటు యువకులు ప్రశాంత్, రాజు, వంశీ, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆదివాసీ హక్కులను కాపాడాలి

గిరిజన వ్యతిరేక విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడనాడాలి




**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల పట్ల వివక్షత చూపుతూ, అటవీ హక్కుల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయకుండా ఆదివాసీ గిరిజనులను వారి భూముల నుంచి వెళ్లగొట్టే కుట్రలను వెనక్కి తీసుకోవాలని గిరిజనుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ న్యూ ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణ గిరిజన సంఘం (టీజీస్ ) ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ (ఆర్మ్ ) ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గిరిజనులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటి పరిష్కారంపై తగిన చర్యలు తీసుకోవడం లేదని వారు అన్నారు అదే రకంగా దేశవ్యాప్తంగా ఆదివాసి గిరిజనులు తమ సమస్యలకు పరిష్కారం కోసం ఢిల్లీ నడిబొడ్డున జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహించి తమ సమస్యల పరిస్కారం కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాటం నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు అదే విదంగా అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి గిరిజనులకు భూమిపై హక్కులు కల్పించాలని, గిరిజనులను వారి సాగుభూముల నుంచి తొలగించే చర్యలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనుల భూ సమస్యలను పరిష్కరించడంతో పాటు పోడు సాగుదారులకు హక్కు పత్రాలు అందించాలని కోరారు. అదే విదంగా దేశంలో గిరిజన నిరుద్యోగం రోజురోజుకూ పెరుగుతోందని, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ సంస్థల్లో అనేక ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడం లేదని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. గిరిజన యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్ర త్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి, భూమి తదితర మౌలిక సమస్యలను పరిష్కరించడంతో పాటు గిరిజనుల రాజ్యాంగ హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు ఈ మహాధర్నాలో గిరిజనుల భూ సమస్యలు, అటవీ హక్కుల చట్టం అమలు, నిరుద్యోగం, విద్య, వైద్యం తదితర సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తూ తమ హక్కుల కోసం నిరంతరం పోరాటం నిర్వహిస్తామని వారు అన్నారు అదే రకంగా ఈ మహా ధర్నా కార్యక్రమంలో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుండి గిరిజన ఆదివాసులు పాల్గొన్నారు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా నాయకులు గోపి నాయక్ నేనావాత్ పార్వతి శంకర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమి ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

-కంచె, హెచ్చరిక బోర్డు తొలగించి ట్రాక్టర్‌తో దున్ని ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటారని ఆరోపణ



**పెద్దపల్లి , సెప్టెంబర్ 7: (లోకల్ గైడ్ ) :** శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని ఆరోపిస్తూ పందిల్ల మాజీ ఉపసర్పంచ్ దాసరి రమేష్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిలోకి అక్రమంగా ప్రవేశించి కంచె, హెచ్చరిక బోర్డును తొలగించడంతో పాటు ట్రాక్టర్‌తో భూమిని దున్ని ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటినట్లు ఆయన ఆరోపించారు. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. పందిల్ల రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 805/3లో 4 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ భూమిని గతంలో రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని, హద్దులు నిర్ణయించి కంచె, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే కౌంజు కుమారస్వామి అనే వ్యక్తి తిరిగి ఆ భూమిలోకి ప్రవేశించి సాగు చేస్తున్నట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా ప్రభుత్వ భూమిలో రెండు ఇళ్లను నిర్మించి వాటిని ఇతరులకు అద్దెకు ఇస్తున్నారని, ఆయా నిర్మాణాలకు గ్రామపంచాయతీ నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదని రమేష్ ఆరోపించారు. మిషన్ భగీరథ ప్రధాన తాగునీటి పైప్‌లైన్ నుంచి అక్రమంగా నల్లా కనెక్షన్ తీసుకున్నట్లు కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై గతంలో 2025 మే 26, ఆగస్టు 4 తేదీల్లో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని రమేష్ తెలిపారు. తాజాగా 2026 సెప్టెంబర్ 4న రాత్రి సమయంలో ప్రభుత్వ భూమికి ఏర్పాటు చేసిన కంచెను తొలగించి, ట్రాక్టర్‌తో భూమిని దున్ని ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటినట్లు ఆరోపించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రమేష్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఆక్రమణకు గురైనట్లు ఆరోపిస్తున్న భూమిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రం లేదా నర్సరీ ఏర్పాటుకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు

## బ్రౌన్ ఫీల్డ్ అలైన్మెంట్ ను గ్రీన్ ఫీల్డ్ గా మార్చాలి...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** నేషనల్ హైవే 63బాధిత హాజీపూర్,లక్షెట్టిపేట మండలాల రైతులు,వారి కేసు కోర్టులు పరిధిలో విచారణలో ఉండగానే నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తు సోమవారం ఆర్ డి ఓ కార్యాలయం ముందు ధర్నా చేసి,ఆర్ డి ఓ కు వినతి పత్రం అందజేసి,నోటీసు ప్రతులను కాల్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు తుల మధుసూదన్ రావు,రైతులు మాట్లాడుతు 2023లో నేషనల్ హైవే పాత రోడ్డు ప్రకారంగా రాయపట్నం నుండి మంచిర్యాల వరకు అలైన్మెంట్ ఇచ్చి గెజిట్ పాస్ చేయగా,చెన్నూరు శాసనసభ్యులు,రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ రోడ్డుపై కుట్ర చేసి స్థానికేతరులైన ఆంధ్ర కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పెద్ద ఎత్తున డబ్బులు సంచుల మూటలు మార్చుకొని,ఒక రాజకీయ దళారీ ద్వారా ఢిల్లీ వరకు వెళ్లి బ్రౌన్ ఫీల్డ్ అలైన్మెంట్ మార్చి గ్రీన్ ఫీల్డ్ గా పైరవీలు చేసి మార్చారని,తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన చేసిన పని వలన వందలాది మంది రైతుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎల్లంపల్లి ప్రాజెక్టులో ముంపుకు గురైన 2మండలాల రైతులు,వారికి ఉన్న కొద్దిపాటి ఎకరం,అరెకరం వ్యవసాయ భూములతో జీవనం గడుపుతున్న వారిని పూర్తిగా సర్వనాశనం చేసే దిశగా ఈ అలైన్మెంట్ కి మంత్రి పూనుకున్నాడని అన్నారు. కాంగ్రెస్ రైతుల సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని చెప్పే పెద్దపెల్లి ఎంపి వంశీకృష్ణ,తన తండ్రి చేసిన తప్పుడు పనుల వల్ల,కొంతమంది స్వార్థ ప్రయోజన రాజకీయాల కోసం,రైతుల భూములు ఈ విధంగా లాక్కోవడం కాంగ్రెస్ పార్టీకి,కాకా కుటుంబానికి చెల్లిందని అన్నారు. ఆగర్భ శ్రీమంతులైన వీరు,ఆంధ్ర ఎంగిలి మెతుకుల కోసం ఎందుకు ఇంత దిగజారి రైతుల జీవితాలు ఆగం చేశారో చూస్తే వీరికి తెలంగాణ ప్రజలన్నా,తెలంగాణ ప్రాంతంలోని రైతులపై వారికి ఉన్న ప్రేమ ఏ పాటిదో అర్థమవుతుందని అన్నారు. పార్లమెంట్ సభ్యుడు వంశీకృష్ణ ప్రజాస్వామ్యం మీద కపట ప్రేమ ఆపి,మీ నాన్న రాష్ట్ర మంత్రి వివేక చేసిన తప్పును ఇప్పటికైనా సవరించుకొని కేంద్ర మంత్రి నితిన్ ఘట్కరితో మాట్లాడి వెంటనే గ్రీన్ ఫీల్డ్ ను బ్రౌన్ ఫీల్డ్ గా మార్చి మీ చిత్తశుద్ధిని చాటుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు హైకోర్టులో న్యాయం కోసం వేసిన కేసుపై తుది తీర్పు రాకముందే రెవెన్యూ అధికారులు ఆగమేఘాల మీద నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తు కలెక్టర్ పూర్తిగా రైతు వ్యతిరేకిగా మారి ఆంధ్ర పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకొని హైకోర్టు తుది తీర్పు వెలువడే వరకు ఏ విధమైన నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోరాదని,అందుకు కలెక్టర్ కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఉత్తర తెలంగాణ మంచిర్యాల జిల్లాలో వందలాది మంది రైతుల జీవితాలు నాశనం అవుతున్న అసెంబ్లీలో ఈ రైతుల పట్ల చర్చ జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇప్పుడు నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై చర్చకు వచ్చే విధంగా అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడాలని,రాబోయే రోజుల్లో అసెంబ్లీ ముందటనే కాంగ్రెస్ రైతులకు చేస్తున్న ద్రోహం,వివేక్ చేసిన అన్యాయాన్ని ఎలుగెత్తి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మున్నారాజా సిసోడియా,నాగేశ్వరరావు,హరికృష్ణ,సత్యం,శ్యాంసుందర్,లగిశెట్టి రాజమౌళి,ఉస్మాన్ పాషా,మల్లేష్,తిరుపతి,భీమన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలి



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** గౌరవప్రదమైన అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను చర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ విజయ్ నాయుడు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత గౌరవప్రదమైన పదవుల్లో ఒకటైన అసెంబ్లీ స్పీకర్ పదవిని కించపరిచే విధంగా మాట్లాడటం బీఆర్ఎస్ నాయకుల అహంకారానికి, బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని విజయ్ నాయుడు స్పష్టం చేశారు. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఈ ఘటనను తీవ్రంగా ఖండించి, ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ఆయనను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులు ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా హుందాతనంతో వ్యవహరించాలని, భవిష్యత్తులో రాజ్యాంగబద్ధమైన పదవులపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజయ్ నాయుడు కోరారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక




## రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా తమ్మిశెట్టి శ్రీనివాసరావు

**ఘనంగా సన్మానించిన కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు**



కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 7, లోకల్ గైడ్ న్యూస్ : కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు తమ్మిశెట్టి శ్రీనివాసరావు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికై అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడి అవార్డు అందుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ గుర్తింపు తనపై మరింత బాధ్యతను పెంచిందని, ఇకపై మరింత అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. తనను సన్మానించిన కళాశాల అధ్యాపకులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దుర్గాప్రసాద్, రాజ్యలక్ష్మి, సాజిదా, సుధారాణి, లక్ష్మీనారాయణ, రాంబాబు, ఖాసీం, వనిత, యాకుబ్ పాషా, యాకయ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## శాసన సభ చరిత్ర లో ఇదో చీకటి రోజు..

**వెంటనే స్పీకర్ కు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ క్షమాపణ చెప్పాలి.**

**వనపర్తి జిల్లా మాలమహానాడు అద్యక్షులు మద్దిలేటి డిమాండ్..**



వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 7: శాసన సభ స్పీకర్ ను అత్యంత హేయంగా, అవమానకరంగా,కించపరుస్తూ మాట్లాడటం శాసన సభ చరిత్ర లో చీకటి రోజుగా పరిగనించి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పై అనార్హుడిగా పరిగనించి పదవీ నుంచి తొలగించాలని వనపర్తి జిల్లా మాలమహానాడు అధ్యక్షులు మద్దిలేటి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో ఇలా ... ఒక గౌరవ ప్రదస్థానంలో ఉండి అసెంబ్లీకే ఆత్మలాంటి స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన తాతా మదుసూదన్ తక్షణమే క్షమాపణ చెప్పాలన్నారు. ఈ దుస్సంఘన భాషపై ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, ఉద్యోగ, కార్మిక, కర్షక,విద్యార్థి లోకం ఖండించా లన్నారు. దళితులపై తాతాకు ఎంత వ్యతిరేక స్వాభావం ఉందో ఆయన మాటల్లోనే అర్థమవుతుందన్నారు. నిజంగా దళితుల జాతికి చీకటి రోజు గా పరిగనిస్తున్నామన్ ఆయన చెప్పారు. ఈ సంఘటన తెలంగాణ సమాజ ఆత్మగౌరవానికి అవమానకర మన్నారు. బీ ఆర్ ఎస్ అధినేత కేసీ ఆర్ కు దళితిల పట్ల ప్రేమాభిమానులు ఉంటే అతని పార్టీ, పదవీ నుంచి బేషరత్ గా తొలగంచాలని ఆయన కోరారు. పదవీని అడ్డుపెట్టుకుని ఇష్టానుసారం గా మాట్లాడుతే సహంచబోమన్నారు.ఆయన అనుచిత మాటలు అత్యంత తీవ్రమైన నేరమైనవనీ, సభా ప్రాంగణంలో సభాపతి గడ్డం ప్రసాద్ పై అంత అభ్యంతరకరమైన భాష వాడటం ఇది కేవలం దళితులకు జరిగిన అవమానమే కాదని, శాసన సభకు జరిగిన అవమానంగా పరిగణించి అతని ఎమ్మెల్సీ పదవీ నుంచి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హతలేని వారికి పదవులు ఇస్తే ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టన్నారు. ఎం మాట్లాడినా చెల్లుతుందని అనుకునే తాతా లాంటి వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నిజంగా దళితుల పట్ల చిత్త శుద్ధి ఉంటే కేసీ ఆర్ అతనిపై చర్యలు తీసుకుని సభాపతి కి క్షమాపణ చెప్పించే చర్యలు తీసుకోవాలన్నారు.

## సౌత్ ఏషియన్ డ్రిప్ట్‌బాల్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన గౌరీశంకర్

**అభినందించిన కలెక్టర్**



నారాయణపేట సెప్టెంబర్ 7 : నారాయణపేట జిల్లా ధన్వాడ మండలం మంది పల్లి గ్రామానికి చెందిన యువ క్రీడాకారుడు బడుగు గౌరీశంకర్ నేపాల్ రాజధాని ఖాట్మండులో జరిగిన సౌత్ ఏషియన్ డ్రిఫ్టబాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుతూ స్వర్ణ పతకం సాధించిన గౌరీశంకర్‌ను కలెక్టర్ సోమవారం సన్మానించి అభినందించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువ క్రీడాకారుడు అంతర్జాతీయ వేదికపై ప్రతిభ కనబరచడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. గౌరీశంకర్ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంత ర్జాతీయ పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని, తద్వారా దేశానికి, రాష్ట్రా నికి, నారాయణపేట జిల్లా కు మరింత కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.యువత చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకుని తమ ప్రతిభను వెలికితీసు కోవాలని ఆమె సూచించా రు. క్రీడల్లో రాణించే యువ తకు ప్రోత్సాహం అందిం చేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి వెంకటేష్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:10.గౌరీ శంకర్ ను అభినందించిన కలెక్టర్

## అభ్యర్థుల తరపున కుటుం బ సభ్యులు పత్రాలు సమర్పించవచ్చు

**మ్యాపింగ్, హియరిం గ్‌కు హాజరు కాలేని వారి కి తదుపరి షెడ్యూల్‌లో అవకాశం.**

**జిల్లా కలెక్టర్ ప్రియాంక.**



నారాయణపేట సెప్టెంబర్ 7: ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా చేపడు తున్న మ్యాపింగ్, విచారణ ప్రక్రియకు సంబంధించి అభ్యర్థులకు ఎలాంటి అపోహలు ఉండాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రియాంక సోమ వారం ఓ పత్రికా ప్రకటన లో స్పష్టం చేశారు.అభ్యర్థి స్వయంగా హాజరు కాలేని పరిస్థితుల్లో, అభ్యర్థి తరపు న కుటుంబ సభ్యులు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరై పత్రాలను సమర్పిం చవచ్చని ఆమె తెలిపారు. అభ్యర్థికి సంబంధించిన 11 ఆమోదయోగ్యమైనపత్రాల్లో, కేసు స్వభావాన్ని బట్టి అవసరమైనధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుంద ని పేర్కొన్నారు.వయస్సు, జన్మతేదీ, మ్యాపింగ్‌కు సంబంధించిన అంశాలు లేదా ఇతర కారణాలతో విచారణకు హాజరు కావా ల్సిన సందర్భాల్లో సంబం ధిత పత్రాలను సమర్పించి తమ అభ్యర్థనను నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలి పారు.నోటీసు అందజేసే సమయంలో లేదా సంబం ధిత పత్రాలను స్వీకరించే సమయంలో కూడా అభ్యర్థి లేదా వారి తరఫున హాజరై న కుటుంబ సభ్యుడి ఫోటో ను అధికారులు అక్కడిక క్కడే తీసుకుని రికార్డులో నమోదు చేస్తారని తెలిపా రు. అభ్యర్థి స్వయంగా ఫోటో సమర్పించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బీ ఎల్ వో లు పై విషయాలను గుర్తు పెట్టు కోవాలని కలెక్టర్ ఆదేశించా రు. ఇప్పటికే నిర్ణయించిన షెడ్యూల్‌లో విచారణకు హాజరు కాలేకపోయిన వారికి కూడా మరో అవకా శం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. ఏదైనా కారణం తో హియరింగ్‌కు హాజరు కాలేకపోయిన కేసులను గుర్తించి, తదుపరి షెడ్యూల్ లో తిరిగి విచారణకు అవ కాశం కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.మ్యాపింగ్‌కు సంబంధించి పెద్ద సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్న ప్రాంతా ల్లో ప్రత్యేకంగా తదుపరి తేదీలను నిర్ణయించి, అభ్య ర్థులు లేదా వారి కుటుంబ సభ్యులు హాజరై అవసర మైన పత్రాలను సమర్పించే లా చర్యలు తీసుకుంటామ ని తెలిపారు.అభ్యర్థులు తమకు సంబంధించిన పోలింగ్ స్టేషన్ నంబర్, తదుపరి విచారణ తేదీ తదితర వివరాలను సంబం ధిత సూపర్ వైజర్, బూత్ స్థాయి అధికారి లేదా ఇతర సంబంధిత అధికారులను సంప్రదించి తెలుసుకోవాల ని కలెక్టర్ సూచించారు.హియరింగ్‌కు హాజరు కాలేకపోయిన వారు ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని, తదుపరి షెడ్యూల్ లో అవకాశం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ ప్రియాంక స్పష్టం చేశారు. అర్హతను నిర్ధారించే సంబంధిత ధ్రువ పత్రాలతో హాజరై ప్రక్రియను సద్వినియోగం చేసుకోవా లని అభ్యర్థులను ఆమె కోరారు.

ఫోటో రైట్ అప్:11.కలెక్టర్ ప్రియాంక

## చర్ల మండల ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : బీజేపీ మండల అధ్యక్షులు నూనె రమేష్



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : చర్ల మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు అధికారులను కలిసి మండలంలోని పలు ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నూప రమేష్ మాట్లాడుతూ చర్ల మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల లేమి, సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలు, తాగునీరు, సాగునీటి వసతులు, ఇతర సంక్షేమ పథకాల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ప్రజావాణికి వస్తున్న అర్జీలపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు త్వరగా న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, సమస్యలు తీవ్రతరమైతే ప్రజాపోరాటాలు చేస్తామని నూప రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కార్మికులకు రోడ్డు భద్రత, గంజాయి, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన






పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 07 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐ ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు ఇతర పరిశ్రమల్లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులకు రోడ్డు భద్రత, గంజాయి వినియోగం డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైస్ మిల్ సూపర్‌వైజర్లు యాజమాన్యాల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ ధరించడం, అతివేగంగా నిర్లక్ష్యంగా వాహనాలునడపకపోవడం, రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండడం వంటి అంశాలపై కార్మికులకు అవగాహన కల్పించారు.దఅలాగే మద్యం సేవించి లేదా గంజాయి వంటి మత్తు పదార్థాలు తీసుకుని వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు, ప్రాణనష్టం చట్టపరమైన పరిణామాల గురించి వివరించారు. ఎవరూ మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా, వాటికి దూరంగా ఉండాలని సూచించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండి సురక్షిత సమాజ నిర్మాణానికి సహకరించాలని సుల్తానాబాద్ సీఐ, ఎస్ఐ కోరారు.అదేవిధంగా రైస్ మిల్ సూపర్‌వైజర్లు యాజమాన్యాలు తమ వద్ద పనిచేస్తున్న కార్మికులకు రోడ్డు భద్రతా నియమాలు, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలపై నిరంతరం అవగాహన కల్పించాలని పోలీసులు కోరారు.సురక్షితమైన ప్రయాణం ప్రమాదరహిత సమాజం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, ఎస్ఐ చంద్ర కుమారులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## 6 గ్యారంటీలు.. 420 హామీలను వెంటనే అమలు చేయాలి : బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా చర్ల మండలంలో ఆరో రోజు నిరసన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో-కన్వీనర్ ఐనవోలు పవన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి ప్రజావాణి కార్యక్రమానికి చేరుకుని మండల అభివృద్ధి అధికారికి (ఎండీఓ) 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తయినా హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఈ నెల 2వ తేదీ నుంచి 8వ తేదీ వరకు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఇప్పటికే ఐదు రోజుల పాటు నిరసన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున 33 నెలలకు ఒక్కో మహిళకు రూ.82,500 బకాయి ఉందని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఆడబిడ్డలకు తులం బంగారం హామీ బకాయిగా ఉందని పేర్కొన్నారు. ఆసరా పెన్షన్లు 33 నెలలకు ఒక్కొక్కరికి రూ.66 వేల బకాయి, దివ్యాంగులకు కూడా రూ.66 వేల బకాయి ఉందని ఆరోపించారు. విద్యార్థులకు స్కూటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ.12 వేల కోట్ల బకాయిలు, రైతు భరోసా, నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, రైతు కూలీలకు రూ.12 వేలు, ఆటో కార్మికులకు రూ.12 వేల హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని దొడ్డి తాతారావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్.డి. అజీజ్, యడ్ల రామదాసు, తోటపల్లి మాధవరావు, యువజన నాయకులు కాకి అనిల్, అంబోజి సతీష్, కొంబత్తి రాము, తడికల బుల్లెబ్బాయి, గోరింట్ల వెంకటేశ్వరరావు, కట్టడం కన్నారావు, కారం కన్నారావు, సంతపూరి సతీష్, కుక్కడపు సాయి, గాదంశెట్టి కిషోర్, పాసిగంటి సంతోష్, తడికల చంద్రశేఖర్, రావుల కిషోర్, మేడబత్తిని గోవర్ధన్, రాట్నాల శ్రీరామ్మూర్తి, మైప వెంకటేశ్వర్లు, తడికల వెంకటేశ్వర్లు, మామిడి రాజు, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఘటనపై పెద్దపల్లిలో బీఆర్ఎస్ నిరసన

**సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం.. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ధర్నా**



**పెద్దపల్లి, సెప్టెంబర్ 7 (లోకల్ గైడ్):** తెలంగాణ అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులతో పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ పెద్దపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం భారీ ధర్నా నిర్వహించారు. పెద్దపల్లి బస్టాండ్ వద్ద జరిగిన ఈ నిరసన కార్యక్రమానికి బీఆర్ఎస్ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నాయకత్వం వహించారు.బీఆర్ఎస్ నాయకులు, యూత్ విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ యూత్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీషర్టులు ధరించి శాంతియుతంగా అసెంబ్లీకి వెళ్లారని తెలిపారు.అయితే అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడంతో పాటు తోపులాటకు పాల్పడటం, నాయకులను అదుపులోకి తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఆయన ఆరోపించారు. ప్రజల తరపున అసెంబ్లీలో ప్రశ్నించాల్సిన ప్రతిపక్ష ఎమ్మెల్యేల హక్కులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేలతో పోలీసులు దురుసుగా వ్యవహరించారన్న ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకుల గొంతును నొక్కే ప్రయత్నం చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన అసహనాన్ని బయటపెట్టుకుంటోందని విమర్శించారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రతిపక్షాలపై ఆంక్షలు విధించడం సరికాదని దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యలపై దృష్టి సారించి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, యూత్ విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీంతో పెద్దపల్లి బస్టాండ్ పరిసరాల్లో కొంతసేపు రాజకీయ వాతావరణం వేడెక్కింది.

## పశ్చిమ కాంగ్రెస్ శ్రేణుల నిరసన...

**ఎం ఎల్ సి తాత మధు వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్...**

**అంబేద్కర్ జంక్షన్ వద్ద దిష్టిబొమ్మ దగ్ధం...**

**సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఎంఎల్సీ మధుపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు...**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్07ం(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ: దళిత సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర నిరసన కార్యక్రమం చేపట్టారు.పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు అరూరి సాంబయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతల వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని, స్పీకర్ చైర్‌ను అవమానించేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని అవమానమని మండిపడ్డారు.దళిత వర్గానికి చెందిన స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. తాతా మధు వ్యాఖ్యలపై ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ నాయకులు సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎమ్మెల్సీ తాతా మధుపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థను అవమానించే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే భర్తరఫ్ చేయాలని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులు డిమాండ్ చేశాయి.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,మేర సంఘం చైర్మన్ వెంకటరాజం,ఎనుమాముల మార్కెట్ చైర్మన్ పులి ప్రియాంక అనిల్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ ,లీగల్ సెల్ చైర్మన్ తోట రాజ్ కుమార్,మైనారిటీ సెల్ చైర్మన్ అజీజ్ ఉల్లా బేగ్,ఐ ఎన్ టి యు సి కూర వెంకట్,మీడియా సెల్ ఇంచార్జ్ మార్క విజయ్,మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు,పోతుల శ్రీమన్నారాయణ,జక్కుల రవీందర్,మామిండ్ల రాజు,బోడ డిన్న,నసీం జహాన్,నాయకులు అంబేద్కర్ రాజు,అంకుస్,కార్తీక్ ,సమత,రహీమున్నీసా డివిజన్ అధ్యక్షులు తదితరులు హాజరయ్యారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం : తోటమల్ల వరప్రసాద్



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు వెలువడిన అనుచిత వ్యాఖ్యలను చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు తోటమల్ల వరప్రసాద్ తీవ్రంగా ఖండించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ సభలో కన్నీరు కార్చడం తనను ఎంతగానో కలచివేసిందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్ పట్ల గౌరవం, మర్యాద పాటించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని వరప్రసాద్ అన్నారు. రాజకీయ అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ రాజ్యాంగ సంస్థల గౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం సముచితం కాదన్నారు. అదేవిధంగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించే లేదా అధికారిక విధి నిర్వహణలో జోక్యం చేసుకునే ఏ చర్యనైనా సమర్థించలేమని ఆయన స్పష్టం చేశారు. ఘటనలకు సంబంధించిన పూర్తి వాస్తవాలను సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా పరిశీలించి, చట్టపరమైన అంశాలు ఉన్నట్లయితే వర్తించే చట్టాలు, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైన సందర్భంలో చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించి అరెస్టు వంటి చర్యలు తీసుకోవడం సంబంధిత దర్యాప్తు అధికారుల పరిధిలో ఉంటుందని తెలిపారు. రాజ్యాంగ సంస్థల గౌరవం, శాసనసభ ప్రతిష్ట, పోలీసు వ్యవస్థ విధి నిర్వహణకు భంగం కలగకుండా చూడటం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరి బాధ్యత అని తోటమల్ల వరప్రసాద్ స్పష్టం చేశారు. రాజకీయ నాయకులు తమ నిరసనలు, అభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తం చేయాలని, చట్టపరమైన వ్యవస్థను మరియు రాజ్యాంగ సంస్థలను గౌరవించాలని ఆయన కోరారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు వేగవంతంగా పూర్తి చేయాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**మ్యాపింగ్ లేని, అనామలీస్ ఉన్న ఓటర్లకు నోటీసులు తప్పనిసరిగా జారీ చేయాలి**

**నోటీసు జారీ చేసిన 7 రోజుల వ్యవధి అనంతరం నిబంధనల ప్రకారం విచారణ నిర్వహించాలి**

**హియరింగ్ అనంతరం డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి**




**పెద్దపల్లి, సెప్టెంబర్-07:(లోకల్ గైడ్ ) :** ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్, నోటీసుల జారీ, నిర్వహించిన విచారణలు, డేటా నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని జిల్లాల వారీగా సమీక్షించారు. ఇప్పటివరకు జనరేట్ చేసిన నోటీసులు, ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, పూర్తయిన విచారణల వివరాలను పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడా జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా ప్రతి దశను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మ్యాపింగ్ లేని ఓటర్లు, వివిధ రకాల అనామలీస్ గుర్తించిన ఓటర్లకు సంబంధించి నోటీసులు తప్పనిసరిగా జనరేట్ చేసి, సంబంధిత ఓటర్లకు జారీ చేయాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తగిన సమయం కల్పించి విచారణ నిర్వహించాలని సూచించారు.నోటీసు జారీ చేసిన అనంతరం లిఏడు రోజుల వ్యవధి ఉండేలా చూసి విచారణ నిర్వహించాలనిలి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. విచారణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని, అర్హత కలిగిన ఓటర్ల హక్కులు పరిరక్షించబడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో లిప్రతి వారం క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలనిలి ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు ప్రక్రియపై అవసరమైన సమాచారం అందిస్తూ, వారి సూచనలు, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని తెలిపారు.డేటా ఎంట్రీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు అవసరమైతే అదనపు లాగిన్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హియరింగ్ పూర్తయిన అనంతరం సంబంధిత వివరాలను డేటాలో లిఎలాంటి పొరపాట్లు లేకుండా, అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలనిలి అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశలోనూ ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం లో ఆర్డీవో గంగయ్య, ఈ సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



## స్నేహ ఆస్పత్రిలోమహిళకు క్లిష్టమైన అండాశయ మాస్ శస్త్ర చికిత్స చేసిన డాక్టర్లు

### పేద మహిళలకు ఉచి తంగా శస్త్రచికిత్స



నారాయణపేట సెప్టెంబర్ 7:కడుపులో36 ఏళ్ల మహి ళకు గడ్డ, కడుపునొప్పితో స్నేహ హాస్పిటల్స్‌ను సంప్ర దించారు. పరీక్షల్లో తీవ్రమై న రక్తహీనతతో పాటు పొత్తి కడు పులో పెద్ద మాస్ గుర్తించ బడింది.అల్ట్రాసౌండ్‌లో రెండు అండాశయాల్లో అనుమానం కనిపించగా, ఎడమ వైపు సుమారు 10 ఐ 12 సెం.మీ. పరిమాణంలో ం ఉన్న మాస్, అలాగే పొత్తికడుపులో అధికంగాగుర్తించబడింది. శస్త్రచికిత్స సమయంలో పరిస్థితి మరింత క్లిష్టంగా ఉన్నట్లు డాక్టర్లు గుర్తించా రు. రెండు పేగులు, మూత్రా శయం మరియు గట్టిగా అతుక్కుపోయి ఉండగా, ఎడమ వ కావడంతో అంత ర్గత రక్తస్రావం జరుగుతు న్నట్లు గుర్తించారు. అదనం గా, గర్భాశయం ఎడమ ప్రాంతంలో కూడా గుర్తించబడింది.అత్యంత జాగ్రత్తగా ఖస్త్రవంఅశీఅం తొలగించి, రక్తస్రావాన్ని నియంత్రిస్తూ డాక్టర్లు క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవం తంగా పూర్తి చేశారు.మానవతా దృక్ప థంతో రోగి ఆర్థిక పరిస్థితిని దృష్టి లో ఉంచుకుని ఉచితంగా శాస్త్ర చికిత్స చేసినట్లు డాకర్ మదన్ మోహన్ రెడ్డి డాకర్ ప్రిటిరెడ్డి తెలిపారు. స్నేహ హాస్పిటల్స్‌లో శస్త్ర చికిత్సకు ఎటువంటి ఛార్జీలు తీసుకోకుండా ఉచితంగా చికిత్స అందిం చారు. రోగి, వారి కుటుంబ సభ్యుల నుంచి అవసర మైన మందులు, రక్తం, ఖర్చులు మాత్రమే తీసుకు న్నారు.ఆర్థికంగా వెనుకబ డిన కుటుంబాలకు అవస రమైన వైద్య సేవల ను అందించడం మా బాధ్యతగా భావిస్తున్నా ము" అని స్నేహ హాస్పిట ల్స్ వైద్య బృందం పేర్కొంది.

ఫోటో రైట్ అప్:12.మహిళకు శాస్త్ర చికిత్స చేసిన డాక్టర్లు

## చర్ల మండలంలో దయనీయంగా పాఠశాలల పరిస్థితి

### లోక్ రక్షక్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ కే భాష పాఠశాలల పర్యటన



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** విద్యారంగంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ లోక్ రక్షక్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కే. భాష ఆధ్వర్యంలో పాఠశాలల పర్యటన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.సి.పురం, మేడివాయి, కొత్తగట్ల, గొమ్మగూడెం, లింగాల తదితర గ్రామాల్లోని పాఠశాలలను నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా లోక్ రక్షక్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండా చరణ్ మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏకంగా 9 పాఠశాలల్లో ఒక్కో ఉపాధ్యాయుడే విధులు నిర్వహిస్తూ బోధనతో పాటు పాఠశాల నిర్వహణ బాధ్యతలు కూడా చేపట్టాల్సి వస్తోందని అన్నారు. ఒకవైపు బోధన, మరోవైపు అడ్మినిస్ట్రేటివ్ పనులు నిర్వహించడం ఒక్క ఉపాధ్యాయుడికి ఎలా సాధ్యమవుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన పథకం లెక్కలు, స్టాక్ రిజిస్టర్లు, విద్యార్థుల ఆధార్ సీడింగ్, నిత్య హాజరు నమోదు, వివిధ ప్రభుత్వ పథకాల నివేదికలు, ఆన్‌లైన్ వివరాల సమర్పణ వంటి అనేక పనులతో ఉపాధ్యాయులపై అదనపు భారం పడుతోందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల కొరత, పనిభారం కారణంగా తరగతి గదుల్లో నాణ్యమైన బోధనకు ఆటంకం ఏర్పడుతోందన్నారు. లింగాల పాఠశాలకు గత మూడు సంవత్సరాలుగా శాశ్వత భవనం లేకపోవడంతో గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇచ్చిన తాత్కాలిక రేకుల షెడ్డులోనే విద్యార్థులు చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులకు కనీస మరుగుదొడ్ల సౌకర్యం కూడా లేకపోవడం ఆ పాఠశాల దయనీయ పరిస్థితికి నిదర్శనమన్నారు. పలు పాఠశాలల్లో మంచినీటి సౌకర్యం, భవనాలు, ప్రహరీ గోడలు వంటి మౌలిక వసతులు కూడా కొరవడినట్లు తెలిపారు. మండలంలోని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం సక్రమంగా అమలు కావడం లేదని లోక్ రక్షక్ పార్టీ నాయకులు ఆరోపించారు. కొన్ని పాఠశాలల్లో మధ్యాహ్న సమయంలో ఉపాధ్యాయులు అందుబాటులో లేని పరిస్థితులు కూడా తమ పర్యటనలో కనిపించాయని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల కారణంగా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి తగ్గి డ్రాప్‌అవుట్లు పెరిగే ప్రమాదం ఉందని, నిరుపేద విద్యార్థులు బాలకార్మికులుగా మారే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలని, ఉపాధ్యాయుల కొరతను తీర్చడంతో పాటు మౌలిక వసతులు కల్పించాలని కొండా చరణ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమస్యలన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని లోక్ రక్షక్ పార్టీ నాయకత్వం కోరింది.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలి

### అర్హులందరికీ ఓటు హక్కు.. అనర్హుల పేర్ల తొలగింపు

### జిల్లా ఎన్నికల రోల్ అబ్జర్వర్ యోగితా రాణా






**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 7:** సమగ్ర ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్--2026) ప్రక్రియను పూర్తి పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, జిల్లా ఎన్నికల రోల్ అబ్జర్వర్ డా.యోగితా రాణా అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతోపాటు, అనర్హుల పేర్లను నిబంధనల ప్రకారం తొలగించాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షాతో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు, తహసీల్దార్లతో ఎస్ఐఆర్--2026 ప్రక్రియపై ఆమె సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రత్యేక సవరణ గతంలో నిర్వహించిన సవరణలకు భిన్నంగా అత్యంత సమగ్రంగా కొనసాగుతోందన్నారు. 2002, 1984 నాటి రికార్డులు, సంబంధిత పత్రాలను ఆధారంగా చేసుకుని ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. పేర్లలో స్వల్ప వ్యత్యాసాలు, పత్రాల సరిపోలికలో సమస్యలు ఉన్నట్లయితే వాటిని వెంటనే గుర్తించి, అవసరమైన ధ్రువపత్రాలను 24 గంటల్లోగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్ల సంఖ్యను పరిశీలించాలని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) పాత్ర కీలకమని, అధికారులు--బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి ఓటర్ల జాబితాలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా మాట్లాడుతూ, ఆదిలాబాద్, బోథ్ (ఎస్టీ) నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసినట్లు తెలిపారు. ప్రారంభంలో 595 పోలింగ్ కేంద్రాల్లో 4,66,784 మంది ఓటర్లు ఉండగా, ఎన్యూమరేషన్ ఫామ్ మ్యాపింగ్ ద్వారా 3,86,015 మంది ఓటర్ల వివరాలను అనుసంధానించినట్లు వెల్లడించారు.దూర ప్రాంతాల ఓటర్ల సౌకర్యార్థం కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో 4,03,625 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పోస్ట్ డ్రాఫ్ట్ దశలో సుమారు 1,50,425 నోటీసులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఆదిలాబాద్ అర్బన్ మండలంలో హియరింగ్స్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతంగా కొనసాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు అందిస్తున్న సహకారం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. మిగిలిన ప్రక్రియలోనూ ఇదే విధమైన సహకారం అందించాలని కోరారు.సమావేశానికి ముందు రోల్ అబ్జర్వర్ కు జిల్లా కలెక్టర్ పూల మొక్కనందించి స్వాగతం పలికారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రా, ఎస్.రాజేశ్వర్, డీఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్‌రావు, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, వివిధ మండలాల తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సంజీవ్ రెడ్డి కి షోకాజ్ నోటీస్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 7 :** ఆదిలాబాద్ :- కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పండినందుకు గాను మరియు పార్టీని బలహీనపర్చటానికి, నష్టం కలిగేలా పాల్పడుతున్నాడని అధిష్టానన్ని ఎదురించి టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్ గానైనా పోటీచేస్తానని మీడియా ముఖంగా ప్రకటించినందుకు పార్టీ నియామావళికి విరుద్ధంగా ప్రవర్తించినందుకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది . 10 రోజులలోగా పూర్తి వివరణతో కూడిన సమాధానం ఇవ్వాలని క్రమశిక్షణ కమిటీ కోరింది. లేని యెడల కఠిన చర్యలు తీసుకొనబడతాయాని హెచ్చరించింది.

## అర్ధరాత్రి పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**రామగుండం,సెప్టెంబర్,7: (లోకల్ గైడ్ ) :** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పెద్దపల్లి జోన్ పరిధిలోని పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌ను అర్ధరాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ స్టేషన్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలు, వాటి ప్రస్తుత స్థితిగతులు, నిందితుల అరెస్టులు, పెండింగ్‌లో ఉన్న కేసులు,అవి పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను ఎస్ఐ నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను సమీక్షించారు.సీపీ మాట్లాడుతూ, రాబోయే వినాయక చవితి పండుగను ప్రశాంతమైన, శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.రూరల్,టౌన్ పరిధుల్లో ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సమన్వయంతో సంఘటనా స్థలానికి చేరుకుని,పరిస్థితిని అంచనా వేసి తక్షణమే స్పందించాలని సూచించారు.ఏదైనా సమస్య తలెత్తినప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించడం అత్యంత కీలకమని తెలిపారు."క్షేత్రస్థాయిలో 90 శాతం సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ మూడు విషయాలను గుర్తుంచుకోవాలి. సంఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకోవాలి, సమన్వయంతో




పనిచేయాలి, సమస్యపై తక్షణమే స్పందించాలి" అని సీపీ స్పష్టం చేశారు.నేరాలకు సంబంధించిన సమస్యలు,విధి నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులు, ఆదేశాలు, సూచనలు, సీసీటీఎన్ఎస్ తదితర అంశాలపై అవసరమైనప్పుడు హెడ్‌క్వార్టర్స్‌ను సంప్రదించాలని సూచించారు. అవసరమైతే హెడ్‌క్వార్టర్స్ నుంచి ప్రత్యేక బృందాన్ని పంపించి సహకారం అందిస్తామని సీపీ తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ దృశ్యమాన పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు అధికారులు, సిబ్బంది సమిష్టిగా, సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఏమాత్రం ఉపేక్షించవద్దని, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.

## డబ్ల్యూ ఏ బి ఏ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నూకల మోహిని.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. :** దివ్యాంగ క్రీడాకారులకు బాక్సింగ్‌లో సమాన అవకాశాలు కల్పించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి శిక్షణ, పోటీలు , అవసరమైన సహకారం అందించడమే ప్రధాన లక్ష్యంగా డబ్ల్యూ ఏ బి ఏ పనిచేస్తుందని వీల్ చైర్ అడాప్ట్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ నూకల మోహిని అన్నారు. వీల్ చైర్ అడాప్ట్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నూకల మోహిని సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అడాప్టివ్ బాక్సింగ్‌ను విస్తరించడం, క్రీడాకారులు, కోచ్‌లు, టెక్నికల్ అధికారులను ప్రోత్సహించడం, సురక్షితమైన సమానమైన క్రీడా వాతావరణాన్ని కల్పించడం కోసం డబ్ల్యూ ఏ బి ఏ కృషి చేస్తుందని పేర్కొన్నారు. అలాగే మహిళలు, యువత, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన దివ్యాంగ క్రీడాకారులకు కూడా అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు."వికలాంగత క్రీడలకు అడ్డంకి కాదని ,ప్రతిభకు బాక్సింగ్ వేదిక అని పేర్కొన్నారు. ప్రతి క్రీడాకారుడికి సమానమైన రింగ్, సమానమైన గౌరవం, సమానమైన అవకాశం కల్పించడమే డబ్ల్యూ ఏ బి ఏ లక్ష్యం" అని నూకల మోహిని తెలిపారు.

## బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం....



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 7 :** కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో.. 420 హామీలను విస్మరించడమే కాక.. గత ఎతీం ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి వినియోగించిన సంక్షేమ పథకాలను కాలరాయడమే ప్రభుత్వ పరిపాలనగా పెట్టుకుందన్నారు.. జైనథ్ మండలంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను వ్యతిరేకిస్తూ బి ఆర్ఎస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా మాజీ మంత్రి జోగు రామన్న గారి ఆదేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ 420 హామీలపై వినతి పత్రాన్ని అందజేశారు. ప్రజా సంక్షేమ పథకాలపై రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు చేయాలని కోరారు.... ఈ కార్యక్రమంలో ధర్మపాల్, కొండ గణేష్, అన్నెలా వసంత్,అనిల్, దివిటి రాజు.అడప తిరుపతి, అశోక్ స్వామి, సంతోష్ కలీం, మహేష్,,

## ఆదిలాబాద్‌లో హైటెన్షన్.. జాతీయ రహదారిపై తీవ్ర ఉద్రిక్తత

### బీఆర్ఎస్ ఆందోళనతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య ఘర్షణ వాతావరణం



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 7 :** ఆదిలాబాద్: జాతీయ రహదారి దస్నాపూర్ బ్రిడ్జి వద్ద సోమవారం తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అసెంబ్లీ ఎదుట నల్ల దుస్తులతో నిరసనకు వెళ్లిన బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి దిగ్బంధం చేపట్టారు. మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జాతీయ రహదారిపై బైఠాయించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా కార్యకర్తలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోవడంతో అక్కడ హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఆందోళనను అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ క్రమంలో మాజీ మంత్రి జోగు రామన్నను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రామన్న అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పోలీసు వాహనాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసు కాన్వాయ్‌కు అడ్డంగా పడుకుని జోగు రామన్నను వెంటనే విడుదల చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. దీంతో దస్నాపూర్ బ్రిడ్జి పరిసరాల్లో కొంతసేపు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు భారీగా మోహరించారు.

## దస్నాపూర్ బ్రిడ్జిపై బీఆర్ఎస్ భారీ రాస్తారోకో -- జోగు రామన్న అరెస్ట్





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 7 :** ఆదిలాబాద్, దస్నాపూర్: అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసుల వ్యవహారాన్ని నిరసిస్తూ మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ దస్నాపూర్ బ్రిడ్జి వద్ద జాతీయ రహదారిపై భారీ రాస్తారోకో చేపట్టింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో జాతీయ రహదారి దద్దరిల్లగా, పోలీసులు--కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రాస్తారోకో కారణంగా కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించగా, కార్యకర్తలు బైఠాయించి అడ్డుకోవడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. మాజీ మంత్రి జోగు రామన్న గారి అక్రమ అరెస్టు సందర్భంగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు కాన్వాయ్ కి అడ్డంగా పడుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై ఐటెంషన్ వాతావరణం నెలకొంది. ఆయన అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు పోలీసు వాహనాలను అడ్డుకునే ప్రయత్నం చేయగా, పోలీసులు భారీగా మోహరించి పోలీసులకు కార్యకర్తలకు భారీ తోపులాట నెలకొంది....అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహా మహిళా ఎమ్మెల్యేల పట్ల మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు హరీష్ రావు లతో బి ఆర్ఎస్ ఎమ్మెల్యేలు ను కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా పోలీసులతో అడ్డగించడం కొట్టడం దుశ్చర్యలకు పాల్పడుతూ వ్యవహరించిందని ఆరోపించారు. శాంతియుతంగా నల్ల దుస్తులు ధరించి నిరసన వ్యక్తం చేయడానికే పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం మహిళా సమాజాన్ని అవమానపరచడమేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం శాశ్వతం కాదని సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు గట్టి గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు..

ఈ నిరసన కార్యక్రమంలో అలాల్ అజేయ్, మెట్టు ప్రహ్లాద్, సేవ్వా జగదీష్, దాసరి రమేష్, ఛందల రాజన్న, ధమ్మపాల్, దివిటి రాజు, బట్టు సతీష్, బుట్టి శివ, మద్దుల ఉషన్న, అనిల్, గణేష్ యాదవ్, భోజన్న, కనక రమణ, వెంకన్న, అఖిలేష్, సంతోష్, సలీం, ఏజాజ్, మోసిన్ తదితరులు పాల్గొన్నా

## పోలీస్ గ్రీవెన్స్ లో బాధిత ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ ..

### బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు ఆదేశం ..



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ పరిదిలో నుంచి వచ్చిన దాదాపు 38 మంది బాధితులసమస్యలను, ఫిర్యాదులను సవివరంగా విని సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధితులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ , సంబంధిత పోలీస్ అధికారులు సిబ్బందితో మాట్లాడి బాధితుల ఫిర్యాదుల విషయంలో ఎలాంటి జాప్యం చేయకుండా, వాస్తవాలను పూర్తిస్థాయిలో విచారించి అవసరమైన చోట కేసులు నమోదు చేయడం, దర్యాప్తు చేపట్టడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారంపై స్పష్టమైన సమాచారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రజలు తమ సమస్యలను పోలీస్ శాఖ దృష్టికి తీసుకువచ్చినప్పుడు వాటిని బాధ్యతాయుతంగా స్వీకరించి, బాధితులకు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోండి!

- 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలను అమలు చేయాలి.
- వెయ్యి రోజులు గడిచినా పూర్తిస్థాయిలో అమలు కాని హామీలు.
- తాండూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ పంజుగుల శ్రీశైల్ రెడ్డి.
- ఎన్నికల హామీల అమలు కోసం ప్రజావాణిలో వినతి.



**లోకల్ గైడ్/తాండూర్:** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని తాండూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ పంజుగుల శ్రీశైల్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు,సోమవారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైల్ రెడ్డి,మండల అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ...ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 మోసపూరిత గ్యారెంటీలను ప్రకటించి అధికారంలోకి వచ్చిందని, 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి... వెయ్యి రోజులు గడుస్తున్నా అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. దీంట్లో భాగంగానే,మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం, స్కూటీ అందించాలని కోరారు.అదేవిధంగా రైతులందరికీ ప్రతి పంటకు రైతుభరోసా, పంటలకు బోనస్, ఎరువుల కొరత లేకుండా సరఫరా చేయడంతో పాటు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు కల్పించి జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని కోరారు. విద్యార్థులకు విద్యాభరోసా కల్పించి పెండింగ్ ఫీజు బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు రూ.4 వేల పింఛన్ అందించాలని, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం చేయాలని కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి, యువజన, రైతు వర్గాలకు ఇచ్చిన డిక్లరేషన్ల హామీలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ హామీల అమలును ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం ఆపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల్ పార్టీ అధ్యక్షులు కోహిర్ శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి సి.రంగయ్య, పెద్దేముల్ మండల్ ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షులు డివై. ప్రసాద్, గ్రామ సర్పంచ్ డివై నర్సిములు.ఆయా గ్రామాల సర్పంచులు జ్ఞానేశ్వర్, లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మామిళ్ళ వెంకట్,మాజీ సర్పంచ్లు వీరన్న,శ్రీనివాస్,చంద్రప్ప,జనార్దన్ రెడ్డి, నర్సిములు, పార్టీ సీనియర్ నాయకులు రమేష్,యాదప్ప, శ్రీనివాస్, విట్టల్,అంజి,సత్తర్, యువనాయకులు రవికుమార్ రెడ్డి.కిషన్,మాధవ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నగేష్ రాహుల్,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల బెడదపై రైతులకు అవగాహన

- పత్తి, కంది పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన వ్యవసాయ అధికారులు.
- నియంత్రణ చర్యలపై పలు సూచనలు



**లోకల్ గైడ్/తాండూర్:** పెద్దేముల్ మండల కేంద్రంలో పత్తి, కంది పంటల్లో రసం పీల్చే పురుగులు, త్రిప్స్ నియంత్రణపై వ్యవసాయ శాఖ అధికారులు సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి పి. పావన్ ప్రీతమ్, వ్యవసాయ విస్తరణ అధికారి బి. చంద్రకళ రైతులతో కలిసి పంట పొలాలను సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా పవన్ ప్రీతం మాట్లాడుతూ...పత్తి పంటలో జాసిడ్స్, తెల్లదోమలు, పేనుబంక, త్రిప్స్ వంటి రసం పీల్చే పురుగుల వల్ల ఆకులు పసుపు రంగులోకి మారడం, ముడుచుకోవడం, మొక్క ఎదుగుదల తగ్గడం, దిగుబడి తగ్గే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కంది పంటలోనూ త్రిప్స్, పేనుబంక వంటి పురుగులను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రించాలని సూచించారు. పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, ఆర్థిక నష్టం స్థాయికి చేరినప్పుడు మాత్రమే పంటకు, లక్ష్య పురుగుకు లేబుల్ క్లెయిమ్ ఉన్న పురుగుమందులను సిఫారసు చేసిన మోతాదులో ఉపయోగించాలని సూచించారు.రైతులు ఒకేసారి రెండు లేదా అంతకంటే ఎక్కువ పురుగుమందులను కలిపి పిచికారీ చేయరాదని, ఒకే రకమైన మందులను వరుసగా ఉపయోగించకుండా వివిధ రకాల మందులను మార్చి మార్చి వినియోగించాలని తెలిపారు. ముఖ్యంగా పిచికారీ సమయంలో ఆకుల కింది భాగం కూడా పూర్తిగా తడిసేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పురుగుల ఉధృతి అధికంగా ఉన్నప్పుడు రైతులు స్వయంగా మందుల మోతాదును పెంచకుండా సంబంధిత ఏఈఓలు లేదా మండల వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి సాంకేతిక సలహాలు పొందాలని మండల వ్యవసాయ అధికారి పి. పావన్ ప్రీతమ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ చంద్రకళ, రైతులు వెంకట్, కృష్ణ, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక




# సన్న రకం వరి రైతులు వివరాలు నమోదు చేసుకోవాలి.

- ఏడు రకాల సన్న ధాన్యానికి మాత్రమే రూ.500 బోనస్
- సెప్టెంబర్ 10లోగా వివరాల నమోదు తప్పనిసరి.
- మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం.



**లోకల్ గైడ్/తాండూర్:** తెలంగాణ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యానికి ప్రకటించిన రూ.500 బోనస్ పొందేందుకు అర్హత కలిగిన రైతులు తమ పంట వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని పెద్దేముల్ మండల వ్యవసాయ శాఖ అధికారి పవన్ ప్రీతం సూచించారు. ప్రభుత్వం గుర్తించిన నిర్దేశిత ఏడు రకాల సన్న రకం వరి ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి, వాటికి బోనస్ అందించనున్నట్లు తెలిపారు. బోనస్‌కు అర్హత కలిగిన సన్న రకం వరి వంగడాల్లో =చీ=-15048, ఖచీవీ-1638, దీూ-5204, జై శ్రీరామ్, ఎమీ-సోనా, జీ+ూ-1798, ఔ+ూ-44 (సిద్ధి) ఉన్నాయని వెల్లడించారు. ఈ వంగడాలను సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఫైన్ ప్యాడీ వెరైటీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఒక వేళ రిటైలర్ దుకాణాల నుంచి సన్న రకం వరి విత్తనాలను కొనుగోలు చేసిన రైతులు సంబంధిత విత్తన విక్రయ కేంద్రంలో 'తెలంగాణ సీడ్ సేల్స్ రిజిస్ట్రేషన్' ద్వారా విత్తనాలు, సాగు వివరాలను నమోదు చేసుకోవాలి. అలాగే, స్వయంగా అభివృద్ధి చేసుకున్న లేదా తమ వద్ద ఉన్న విత్తనాలతో సన్న రకం వరిని సాగు చేసిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వద్ద తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ వివరాలను ఈ నెల10వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. నిర్ణీత గడువులోగా నమోదు చేసుకోని రైతులకు ధాన్యం కొనుగోలు, రూ.500 బోనస్ విషయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వివరించారు.కావున సన్న రకం వరి సాగు చేసిన రైతులు ఈ విషయాన్ని గమనించి, ఎలాంటి ఆలస్యం చేయకుండా గడువులోగా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు.

# అంగరంగ వైభవంగా అంబురామేశ్వర జాతర ఉత్సవాలు.

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి
- అంబరామేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు



**లోకల్ గైడ్/తాండూర్:** పెద్దేముల్ మండల పరిధిలోని తట్టేపల్లి పరివాహక ప్రాంతంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ అంబురామేశ్వర జాతర ఉత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ముగిశాయి. తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అంబరామేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు స్వామివారికి పూజలు, మొక్కులు చెల్లించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అంబురామేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులతో మాట్లాడి జాతర ఏర్పాట్లను పరిశీలించారు.భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తుల భద్రతకు చర్యలు చేపట్టారు. జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ప్రశాంతంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ధారాసింగ్, కార్యదర్శి నసీర్, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ, ఆలయ కమిటీ చైర్మన్ ఉడువల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ ఉప్పరి మల్లేశం, మాజీ ఎంపీటీసీ శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, తట్టెపల్లి స్థానిక నాయకులు జగన్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నారాయణ గౌడ్, ఏ బ్లాక్ అధ్యక్షులు నర్సింలు, ఆయా గ్రామాల సర్పంచులు సురేష్, సుమిత్ర, అశోక్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాము, తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు





**లోకల్ గైడ్/బంట్వారం:** శాసన మండలి సమావేశం సందర్భంగా ఖమ్మం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బంట్వారం మండల కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేపట్టారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బంట్వారం పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నత పదవిలో ఉన్న స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ 20 26 వేగవంతంగా పూర్తి చేసినందుకు చర్యలు తీసుకుంటున్నాం.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి వీడియో కాన్ఫరెన్స్ లో వివరణ.

జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.** : ఎస్ఐఆర్--2026 ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డికి తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల అధికారి పి. సుదర్శన్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్--2026 ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని జిల్లా కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో నోటీసులు జారీ చేసిన కేసుల తదనంతర ప్రక్రియ కొనసాగుతోందని, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేస్తామని చెప్పారు. డాక్యుమెంటేషన్ పరిశీలన,విచారణ ప్రక్రియ కొనసాగుతోందని, డాక్యుమెంట్లు లేని కేసులకు అవసరమైన పత్రాలను త్వరగా సేకరించి ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఫామ్--7, ఫామ్--8లను సిద్ధంగా ఉంచుకోవాలని బీఎల్ఓలను ఆదేశించడమే కాకుండా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇప్పటికే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై వివరించామని సీఈఓ కి తెలిపారు.అంతకుముందు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పి. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, ఏఈఆర్ఓలు నోటీసులు జారీచేసిన ఓటర్లు సమర్పించిన డాక్యుమెంట్లను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత సమయంలోపు పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,జిల్లారెవెన్యూ అధికారి దశరథ, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

అధికారులకు అదనపు కలెక్టర్ విక్టర్ ఆదేశం



**కామారెడ్డి జిల్లా సెప్టెంబర్ 7 లోకల్ గైడ్ :** కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ ప్రజల నుంచి 58 ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, నిబంధనల మేరకు క్షుణ్ణంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పరిష్కరించగల సమస్యలను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. ఇతర శాఖల సమన్వయం అవసరమైన అంశాలపై సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని నిర్ణీత సమయంలో చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై నమ్మకంతో ప్రజావాణిని ఆశ్రయిస్తున్నందున, వారి దరఖాస్తులపై అధికారులు బాధ్యతాయుతంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ విక్టర్ స్పష్టం చేశారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, సీఈఓ చందర్, ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ, డీఆర్వో పాండు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 18న ఇంద్రాపార్క్‌ను ఆదివాసీ గర్జనతో హోరెత్తిద్దాం

ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర పిలుపు



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** ఆదివాసీల హక్కులు, అస్తిత్వం, రాజ్యాంగ రక్షణ కోసం సెప్టెంబర్ 18న హైదరాబాద్ ఇంద్రాపార్క్ వద్ద నిర్వహించనున్న ఆదివాసుల ఆత్మగోస మహాసభను వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర పిలుపునిచ్చారు. చర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాసభ ప్రధాన డిమాండ్లలో భాగంగా లంబాడాలను షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) జాబితా నుంచి తొలగించే అంశంపై రాజ్యాంగబద్ధమైన ప్రక్రియలో సమగ్ర విచారణ జరిపి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎస్టీ రిజర్వేషన్ ఎవరి దయతో వచ్చినది కాదని, అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఆ హక్కు ఎవరికి చెందాలో రాజ్యాంగబద్ధమైన విచారణ ద్వారా తేల్చాలని అన్నారు. దశాబ్దాలుగా ఆదివాసీ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినా సరైన పరిష్కారం లభించలేదని రాజు దొర పేర్కొన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగ అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం అర్హులైన ఆదివాసీలకు పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీలు తరతరాలుగా జల్--జంగల్--జమీన్ కోసం పోరాడారని, భూమి, అడవి, సంస్కృతి, అస్తిత్వ పరిరక్షణ కోసం ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్, ఆర్టికల్ 342 తదితర రక్షణలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా ప్రభుత్వాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎస్టీ రిజర్వేషన్ల ద్వారా విద్య, ఉద్యోగాలు, ఉపాధి, రాజకీయ రంగాల్లో అవకాశాల పంపిణీపై సమగ్ర సమీక్ష జరగాలని, కుల ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. అక్రమంగా పొందిన ధృవీకరణ పత్రాలపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల భూముల రక్షణకు 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయడంతో పాటు పీసా (పీఈఎస్ఏ), అటవీ హక్కుల చట్టం--2006ను సంపూర్ణంగా అమలు చేయాలని కోరారు. పోడు భూముల సమస్యను పరిష్కరించి అర్హులైన ఆదివాసీ రైతులకు హక్కులు కల్పించాలని అన్నారు. ఇక మౌనం కాదు.. గళమెత్తుదాం, ఇక వేడుకోలు కాదు.. హక్కుల కోసం పోరాడుదాం, విడివిడిగా కాకుండా ఐక్యంగా ఉద్యమిద్దాం అని రాజు దొర పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 18న జరిగే మహాసభను ఆదివాసీ ఐక్యతకు చారిత్రాత్మక వేదికగా మార్చాలని అన్నారు. తెలంగాణలోని ప్రతి ఆదివాసీ గ్రామం నుంచి యువత, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మేధావులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం ఆదివాసీల ఆవేదనను ఇకనైనా నిర్లక్ష్యం చేయకుండా ఎస్టీ జాబితా అంశంపై ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే ప్రజాస్వామ్య, రాజ్యాంగబద్ధ పద్ధతుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఇరప రాజు దొర హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ యువనేత పాయల కన్నారావు, తుడుందెబ్బ నాయకులు శ్యామల తరుణ్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సోడే అనిల్ కుమార్, సుబ్బంపేట సర్పంచ్ కాక సత్యనారాయణ, కాక రాంబాబు, రేగా ఆంధ్రయ్య, కాక ముత్యాలరావు, పూనెం శివ, తాటి భూపతిదొర, కాక నర్సింహారావు, ఆదివాసీ మహిళా జేఏసీ నాయకురాలు బీరబోయిన రాణి, ఇరప అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారులు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతివారం మండలంలో సమీక్షించి నివేదిక సమర్పించాలి.

జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. :** మండల ప్రత్యేక అధికారులు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతివారం మండలంలో సమీక్షించి నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు .ఆ నివేదిక ఆధారంగా ప్రతి శుక్రవారం సమీక్షించడం జరుగుతుందని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం. జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు .ఈ సోమవారం సుమారు( 88) మంది దరఖాస్తుదారులు వారి సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు, అధికారులకు విజ్ఞాపనలు అందజేశారు. ఈ దరఖాస్తులలో వ్యక్తిగత సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అంతేకాక ఉద్యోగ, ఉపాధి, తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ఫిర్యాదులను స్వీకరించిన తర్వాత జిల్లా కలెక్టర్ ఎప్పటిలాగే జిల్లా అధికారులు, మండలాల ప్రత్యేక అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో భాగంగా నోటీసులు జారీ చేసిన ఓటర్లకు సంబంధించి నిర్వహిస్తున్న విచారణ పురోగతిని పెంచాలన్నారు.జారీచేసిన ప్రతి నోటీసును ఏ ఈ ఆర్ ఓ లు విచారణ నిర్వహించాలని, ఓటరు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి విచారణ అనంతరం బిఎల్ఓ ,సూపర్వైజర్ల ద్వారా అప్లోడ్ చేయించాలని చెప్పారు. వి బి జి రాంజీ కింద నీటినిలువ కట్టడాలు, సోక్ పిట్లు, పర్కులేషన్ ట్యాంకులు మంజూరు చేయడం జరిగిందని, వాటన్నిటి పై సమీక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలాఖరునాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను పూర్తి చేయాలని, ఈ విషయంలో నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమం వేగవంతం చేసి పూర్తి చేయాలని చెప్పారు .గుడిసెల్లో నివసించే వారికి సంబంధించిన వివరాలు రెండు నియోజకవర్గాలకు సంబంధించి పూర్తిగా వచ్చాయని, తక్కిన నియోజకవర్గాల వివరాలు కూడా పంపించాలని అన్నారు.ప్రజావాణి దరఖాస్తులను అన్ని స్థాయిలలో ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ,ప్రతి సోమవారం జిల్లా ,మండల, డివిజన్ స్థాయిలో నిర్వహించే ప్రజావాణి ఫిర్యాదులతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు.చేయూత పెన్షన్లకు సంబంధించి పరిశీలన వివరాలను సమర్పించాలన్నారు. టి బి ముక్త్ భారత్ అభియాన్ కింద జిల్లాలో టీబిని నిర్మూలించడంలో భాగంగా తక్షణమే జిల్లా, మండల స్థాయిలలో కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ ను ఆదేశించారు. టీబిని నివారించేందుకు తీసుకునే చర్యలపై ప్రతి మండలంలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, జిల్లాలో ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 1368 మంది టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందని, టీబిని పూర్తిగా తగ్గించడంలో భాగంగా తీసుకోబోయే చర్యలపై ముందుగా ప్రాథమిక స్థాయి సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. ప్రతి మండలంలో నలుగురు లేదా ఐదు మందితో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. పౌష్టికాహార లోపం కారణంగా టీబి వచ్చేందుకు అవకాశం ఉందని, అందువల్ల ప్రభుత్వం తరఫున టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు .టీబి వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు జిల్లా, మండల స్థాయి కమిటీలు ప్రజల్లో అవగాహన కల్పించాలని ,టిబి నిర్మూలనలో భాగంగా ముందుగా టీబి వచ్చేందుకు అవకాశం ఉన్న వారిని గుర్తించి పరీక్షలు నిర్వహించడం, టీబి సోకిన వారికి నిరంతర చికిత్స చేయడం, చనిపోయే వారి శాతం తగ్గించడం, అలాగే టీబి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం చేయాలన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డిఆర్ఓ దశరథ్, జిల్లా అధికారులు ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఆలయాల అభివృద్ధికి అండగా..

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

దేవుని పడకల్, పడకల్, నార్లకుంట తండా, కడ్తల్‌లో ఘనంగా పర్యటన --- పోచమ్మ ఆలయ అభివృద్ధికి రూ.2.30 లక్షల సహకారం




**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 7:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి, కడ్తల్ మండలాల్లో నిర్వహించిన వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ (టాస్క్) సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని పడకల్, పడకల్ గ్రామాల్లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలతో పాటు కడ్తల్ మండలం నార్లకుంట తండాలో శ్రీ ఉమా మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన, కడ్తల్ పట్టణంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. దేవుని పడకల్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి రూ.2,30,000 ఆర్థిక సహకారాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందించారు. ఆలయానికి అవసరమైన గ్రిల్స్‌తో పాటు ఇతర సౌకర్యాల కల్పన కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో కలిసి పోచమ్మ తల్లిని దర్శించుకున్న రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లోని ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తానని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో దేవుని పడకల్, పడకల్ గ్రామాల ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రెండు గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.అనంతరం కడ్తల్ మండలం నార్లకుంట తండాలో నిర్వహించిన శ్రీ ఉమా మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.తదుపరి కడ్తల్ పట్టణంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఆలయాలు, పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను మరింత బలపరుస్తాయని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సునీత దోకూరి ప్రభాకర్ రెడ్డి, కానుగుల అనిత మల్లేష్, నార్లకుంట తండా సర్పంచ్ రామచందర్, ఉప సర్పంచ్‌లు అంబటి వెంకటేశ్, రవీంద్ర, మాజీ సర్పంచ్‌లు కుమ్మరి శంకర్, పూజా దేవి, వార్డు సభ్యులు స్వామి గౌడ్, నాగరాజు, భాను కిరణ్, శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణయ్య, నరసింహ, సీనియర్ నాయకులు తిరుపతి గౌడ్, రమేష్, తల్లోజు రఘు, ఎగిరిశెట్టి లింగం, ప్రవీణ్, చంద్రశేఖర్, భావోజీ రెక్యా తదితరులతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ పుప్పాల అనిల్ కుమార్‌కు 'బెస్ట్ ఇంజనీరింగ్ టీచర్ ఆఫ్ ది ఇయర్--2026' అవార్డు



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 07 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** సివిల్ ఇంజనీరింగ్ విద్యారంగంలో గత 35 ఏళ్లుగా విశేష సేవలందిస్తూ, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన కమలానెహ్రూ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ పుప్పాల అనిల్ కుమార్‌కు ప్రతిష్టాత్మకమైన 'బెస్ట్ ఇంజనీరింగ్ టీచర్ ఆఫ్ ది ఇయర్--2026' అవార్డు లభించింది.జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ ఇండియా--తెలంగాణ స్టేట్ సెంటర్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభ్యురాలు శ్రీమతి ఎం. పద్మావతి, తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి, ప్రొఫెసర్ ఏ. శ్యామ్మోహన్, ప్రొఫెసర్ ఎన్. యాదయ్య, ప్రొఫెసర్ పి. నాగరాణి తదితరులు పాల్గొని ప్రొఫెసర్ అనిల్ కుమార్‌ను ఘనంగా సత్కరించారు. శాలువా, పూలమాల, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా పలువురు ఇంజనీరింగ్ విద్యావేత్తలు మాట్లాడుతూ.. సివిల్ ఇంజనీరింగ్ విద్యాభివృద్ధికి ప్రొఫెసర్ అనిల్ కుమార్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు.1989 నుంచి అధ్యాపక వృత్తిలో..ప్రొఫెసర్ డాక్టర్ పుప్పాల అనిల్ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో పట్టా పొందారు. అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుంచి ఎంటెక్, ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా సాధించారు. 1989 నుంచి సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడిగా సేవలందిస్తున్న ఆయన.. మూడు దశాబ్దాలకు పైగా విద్యారంగంలో తనదైన ముద్ర వేశారు.విద్యాబోధన, పరిశోధన, విద్యార్థుల మార్గదర్శకత్వం తదితర రంగాల్లో విశేష కృషి చేసిన ఆయనకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోని పలు సంస్థల నుంచి ఇప్పటికే అనేక అవార్డులు, పురస్కారాలు లభించాయి. తాజాగా 'బెస్ట్ ఇంజనీరింగ్ టీచర్ ఆఫ్ ది ఇయర్--2026' అవార్డు దక్కడం పట్ల విద్యావేత్తలు, ఇంజనీరింగ్ రంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.మేధావుల ఫోరం అభినందనలు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ప్రొఫెసర్ అనిల్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు.విద్యారంగానికి ఆయన అందిస్తున్న సేవలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఏ. శ్యామ్మోహన్, ప్రొఫెసర్ ఎన్. యాదయ్య, ప్రొఫెసర్ పి. నాగరాణి, డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ తదితరులు పాల్గొని ప్రొఫెసర్ అనిల్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం

రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 7:** అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై ఓ ఎమ్మెల్సీ అసభ్యకర, అమర్యాదకర వ్యాఖ్యలు చేయడాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు, శాసనసభ గౌరవానికి అవమానకరమని ఆయన పేర్కొన్నారు. రాజకీయ విభేదాలు సహజమేనని, విధానాలపై విమర్శలు చేయవచ్చని, అయితే రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదని అన్నారు. ముఖ్యంగా దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్నప్పటికీ ఆయనను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం ఆందోళనకరమన్నారు. దళితులు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి అత్యున్నత పదవులు అలంకరిస్తున్నప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకర వ్యవహారశైలి కొనసాగడం బాధాకరమని కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, గౌరవాన్ని కల్పించిందని, ప్రజాప్రతినిధులు తమ హోదా, బాధ్యతలను గుర్తించి మాట్లాడాలని సూచించారు. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడటం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని పేర్కొన్న ఎమ్మెల్యే, సదరు ఎమ్మెల్సీపై శాసనసభ నియమావళి ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని స్పీకర్‌ను కోరారు. ఫ్రంట్ పేజీకి పవర్‌ఫుల్ హెడ్‌లైన్: "స్పీకర్‌ను అవమానిస్తే సహించం!"రాజ్యాంగ పదవుల గౌరవం కాపాడాలి: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

# వన మహోత్సవ లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం వద్దు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి,




కామారెడ్డి: జిల్లాలో వన మహోత్సవ కార్యక్రమం కింద శాఖల వారీగా నిర్దేశించిన మొక్కల నాటే లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా ఇప్పటివరకు చేపట్టిన మొక్కల నాటకం, శాఖల వారీగా సాధించిన పురోగతి, ఇంకా పూర్తి చేయాల్సిన లక్ష్యాల వివరాలను అదనపు కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మొక్కల నాటకంతో పాటు వాటి సంరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ కోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. వన మహోత్సవాన్ని కేవలం మొక్కలు నాటే కార్యక్రమంగా కాకుండా, నాటిన మొక్కలను సంరక్షించి వాటిని పెంచే బాధ్యతతో నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలిఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై కూడా అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి సమీక్షించారు. మండలాల వారీగా నిర్మాణ పనుల ప్రస్తుత పరిస్థితిని, లబ్ధిదారుల వారీగా ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీవోలను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, జెడ్పీ సీఈవో చందర్, పీడీ దామోదర్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ రవితేజతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి అండగా..

ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

దేవుని పడకల్, పడకల్, నార్లకుంట తండా, కడ్తల్‌లో ఘనంగా పర్యటన ---

పోచమ్మ ఆలయ అభివృద్ధికి రూ.2.30 లక్షల సహకారం





**లోకల్ గైడ్ఆమనగల్లు, సెప్టెంబర్ 7:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి, కడ్తల్ మండలాల్లో నిర్వహించిన వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ (టాస్క్) సీఈఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని పడకల్, పడకల్ గ్రామాల్లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలతో పాటు కడ్తల్ మండలం నార్లకుంట తండాలో శ్రీ ఉమా మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన, కడ్తల్ పట్టణంలో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. దేవుని పడకల్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి రూ.2,30,000 ఆర్థిక సహకారాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందించారు. ఆలయానికి అవసరమైన గ్రిల్స్‌తో పాటు ఇతర సౌకర్యాల కల్పన కోసం ఈ నిధులను వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో కలిసి పోచమ్మ తల్లిని దర్శించుకున్న రాఘవేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లోని ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగిస్తానని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో దేవుని పడకల్, పడకల్ గ్రామాల ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రెండు గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం కడ్తల్ మండలం నార్లకుంట తండాలో నిర్వహించిన శ్రీ ఉమా మహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించి ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తదుపరి కడ్తల్ పట్టణంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆలయాలు, పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను మరింత బలపరుస్తాయని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్‌లు సునీత దోకూరి ప్రభాకర్ రెడ్డి, కానుగుల అనిత మల్లేష్, నార్లకుంట తండా సర్పంచ్ రామచందర్, ఉప సర్పంచ్‌లు అంబటి వెంకటేశ్, రవీంద్ర, మాజీ సర్పంచ్‌లు కుమ్మరి శంకర్, పూజా దేవి, వార్డు సభ్యులు స్వామి గౌడ్, నాగరాజు, భాను కిరణ్, శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణయ్య, నరసింహ, సీనియర్ నాయకులు తిరుపతి గౌడ్, రమేష్, తల్లోజు రఘు, ఎగిరిశెట్టి లింగం, ప్రవీణ్, చంద్రశేఖర్, భావోజీ రెక్యా తదితరులతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 7 లోకల్ గైడ్ :** కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ జగదాంబ తండా గ్రామ సర్పంచ్ భూక్యా లతాబాయి భర్త నంద గారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల బిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ సలావత్ బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు రాజగౌడ్, జగదాంబ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్, స్కూల్ తండా మాజీ ఎంపీటీసీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలకు నిరసనగా రాజపేట సబ్‌స్టేషన్ ఎదుట బీఆర్ఎస్, రైతుల ధర్నా, రాస్తారోకో

**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 7:** వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ రాజపేట, పెద్దతాండా గ్రామపంచాయతీ పరిధిలోని రైతులు సోమ వారం రాజపేట సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా, రాస్తారోకో చేపట్టారు. వ్యవసాయానికి విద్యుత్ కోతల కారణంగా పంటలకు సాగునీరు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పెద్దతాండా మాజీ సర్పంచ్ ఎం. జయరాములు ఆందోళన వ్యక్తం చేశారు. సరఫరాలో అంతరాయం ఏర్పడితే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.రైతు పంటకు నీరు, కరెంట్ కావాలన్నారు. కరెంట్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోమన్నారు.





బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా, వినతి...

హైదరాబాద్ లో బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేల అరెస్ట్ ను నిరసిస్తూ వనపర్తిలో బైక్ ర్యాలీ చేసి కలెక్టరేట్ ముందు బీ ఆర్ ఎస్ శ్రేణులు ధర్నా చేపట్టారు. అరెస్ట్ చేసిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేల ను విడుదల చేయాలని బీ ఆర్ ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ లు డిమాండు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 1000రోజులలో సంక్షేమ పథకాలు గాలికి వదిలేసి అన్ని వర్గాల ప్రజలను హరిగోస పడుతుందన్నారు . ఎన్నికల ముందు 6గ్యారంటీలు,420హామీలు,13డిక్లరేషన్లు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కటంటే ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు.రైతులను,నిరుద్యోగులను,వృద్ధులను,మహిళలను,విద్యార్థులను,కార్మికులను,రైతు కూలీలను ఉపాధి లేకుండా చేసిందన్నారు . ప్రభుత్వం వెంటనే వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో ప్రజాఉద్యమం ద్వారా ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ లో వినతి పత్రం అందజేశారు. బీ ఆర్ఎస్ నాయకులు, రైతులు కల్కి తిరుపతయ్య, జాన్య నాయక్, నార్య నాయక్, సురేష్, బిచ్చా నాయక్, లోక్య నాయక్, రాహుల్, బక్క బాలరాజు తదితర గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టులతో భగ్గుమన్న అశ్వారావుపేట

కాంగ్రెస్ 1000 రోజుల విఫల పాలన పై బీఆర్ఎస్ కదనభేరి

పట్టణంలో దద్దరిల్లిన బైక్ ర్యాలీ ప్రధాన రహదారిపై బైఠాయింపు

ప్రజాపాలన లో 420 హామీల అమలు

కోరుతూ 200కు పైగా దరఖాస్తులు





**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** అసెంబ్లీ సమావేశాల వేళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి సహా పలువురు ప్రజాప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అశ్వారావుపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు కదం తొక్కాయి. కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలను ఎండగడుతూ గులాబీ దళం చేపట్టిన ఆందోళనలతో పట్టణం దద్దరిల్లింది. అధినేత కేసీఆర్, కేటీఆర్ పిలుపు మేరకు స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున రోడ్లపైకి వచ్చారు.

హోరెత్తిన బైక్ ర్యాలీ' స్తంభించిన ట్రాఫిక్

ముందుగా పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నినాదాలతో హోరెత్తిస్తూ ఎంపీడీవో కార్యాలయానికి ర్యాలీగా చేరుకున్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న ప్రధాన రహదారిపై బైఠాయించి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తుతూ బైఠాయించడంతో కాసేపు రాకపోకలు స్తంభించాయి.

ప్రజాపాలన'లో వినూత్న నిరసన

మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజావాణి/ప్రజాపాలన కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు వినూత్న రీతిలో నిరసన తెలిపాయి. కాంగ్రెస్ ఎన్నికల వేళ ఇచ్చిన 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, కార్యకర్తలు క్యూ లైన్లలో నిలబడి అధికారులకు 200కు పైగా వినతిపత్రాలు సమర్పించారు.

మహిళా ప్రజాప్రతినిధులపై దాడి గర్హనీయం: బీఆర్ఎస్ నేతలు

ఈ సందర్భంగా పార్టీ నాయకురాళ్లు కాసాని నాగ శేషా పద్మ, వగ్గెల పూజ, కౌన్సిలర్ డాక్టర్ ఉదయజ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలోకి వచ్చేందుకు 100 రోజుల్లో నెరవేరుస్తామని ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను దగా చేశారని, తీరా 1000 రోజులు గడిచినా ఒక్క హామీనీ అమలు చేయలేకపోయారని మండిపడ్డారు. ప్రజాసమస్యలపై నిలదీస్తున్న ప్రతిపక్షం గొంతు నొక్కేందుకు మహిళా ప్రజాప్రతినిధులపై దౌర్జన్యానికి దిగడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎమ్మెల్యేల చీరలు లాగడం, మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డిని పురుష పోలీసులతో ఈడ్చుకెళ్లడం దారుణమన్నారు. తెలంగాణ సంస్కృతికి భంగం కలిగిస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన కేసీఆర్‌తోనే సాధ్యమని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారని స్పష్టం చేశారు.

భారీగా తరలివచ్చిన శ్రేణులు

ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు జుజ్జురపు శ్రీరామ్ మూర్తి, గుడవర్తి వెంకటేశ్వరరావు, సత్యవరపు సంపూర్ణ, ఇస్లావత్ లక్ష్మి, మోటూరి మోహన్, ఎస్.కె. రఫీ, శెట్టిపల్లి రఘురాం, రాజనాల గంగాధర్, అఖిల్, కిరణ్, రమేష్, పాలవంచ జీవన్, నల్లపు రామారావు, కూనసోత్ నవీన్, బొల్లుకొండ చెన్నారావు, పానుగంటి లక్ష్మణ్ రావు, జుజ్జురి సత్యనారాయణ, సున్నం రామలక్ష్మయ్య, యుగంధర్, బుల్లెట్ రాజు, ప్రతాప్, వల్లెపు తిరుపతిరావు, లాజర్, కిశోర్, రాంబాబు, అమీర్, కూరపాటి నరేష్, నారం నాగ లక్ష్మి, జుజ్జురి సాయి, పానుగంటి చెన్నకేశవులు, కవులూరి నరేష్, కాటూరి నాగు, తగరం జగన్నాథంలతో పాటు మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, యువజన, విద్యార్థి, మహిళా విభాగాల నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీని తలపిస్తున్న రేవంత్‌రెడ్డి పాలన!

కేటీఆర్, హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి అరెస్టులకు నిరసనగా కడ్తాల్,

తలకొండపల్లిలో బీఆర్ఎస్ ఆందోళనలు

ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: ఉప్పల వెంకటేష్



**లోకల్ గైడ్ -- ఆమనగల్లు, సెప్టెంబర్ 7:** అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న మాజీ మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), తన్నీరు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డిలను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కడ్తాల్, తలకొండపల్లి మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సోమవారం పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టి ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు. కడ్తాల్‌లో హైదరాబాద్--శ్రీశైలం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించగా, తలకొండపల్లిలోనూ నాయకులు, కార్యకర్తలు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని ఆరోపించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు వెళ్తుంటే వారిని అడ్డుకుని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, వెయ్యి రోజులు గడిచినా హామీలను నెరవేర్చలేదని ఉప్పల వెంకటేష్ విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం 'వెయ్యి రోజుల ప్రజా పాలన' పేరిట విజయోత్సవాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. 420 హామీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం.. వెయ్యి రోజులైనా వాటిని అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం, అరెస్టు చేయడం ద్వారా ప్రజాస్వామ్య గొంతుకను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రోడ్డెక్కిన బీఆర్ఎస్ నాయకులు.. అరెస్టులు కడ్తాల్‌లో రాస్తారోకో నిర్వహిస్తున్న ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, కంబాలపల్లి పరమేష్ తదితరులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో కలిసి బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ తీరుపై ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఆందోళనల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని, అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# హామీలు అమలు చేసి.. అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

- ఎంపీడీఓకు బీఆర్ఎస్ నేతల వినతి.
- 15 రోజుల్లో చర్యలు తీసుకోవాలని డిమాండ్.



**లోకల్ గైడ్/బంట్వారం:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను స్పష్టమైన కార్యాచరణతో తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం బంట్వారం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న సంక్షేమ పథకాల దరఖాస్తులను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, అర్హులైన మహిళలు, రైతులు, వృద్ధులు, పేదలు, యువతకు రావాల్సిన ప్రయోజనాలను ఎలాంటి జాప్యం లేకుండా మంజూరు చేయాలని కోరారు. అర్హత ఉన్నప్పటికీ పథకాల ప్రయోజనాలు అందని కుటుంబాలను గుర్తించి ప్రత్యేకంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలకు ఎవరు అర్హులు, ప్రయోజనాలు ఎప్పుడు అందుతాయనే విషయాలను ప్రజలకు అధికారులు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. వినతిపై 15 రోజుల్లోగా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలపై బీఆర్ఎస్ ప్రతినిధులకు, ప్రజలకు సమాచారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ప్రభుత్వ బాధ్యతని, హామీల అమలులో నిర్లక్ష్యం కొనసాగితే ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత బలమైన పోరాటం చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.

# తరాల మధ్య పేదరికం కొనసాగింపునకు బాల్యవివాహాలే కారణం ....

ప్రయోగాల దశలో పెండ్లితో చేటు..... కూడా చైర్మన్ గుండు సుధారాణి..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్07 (లోకల్ గైడ్ న్యూస్) :** చిన్న వయసులో పెండ్లి చేసుకున్న వారిలోనే గృహహింస అధికమని స్థూలంగా పరిశీలిస్తే తరాల మధ్య పేదరికం అదేవిధంగా కొనసాగింపు ఉండేందుకు, తద్వారా సమాజంలో మహిళలను అట్టడుగు స్థాయిలో ఉంచేందుకు బాల్యవివాహాలు దోహదం చేస్తున్నాయని కుడాచైర్మన్ గుండు సుధారాణి అన్నారు. సోమవారం నాడు రామన్నపేట లోని క్యాంపు కార్యాలయంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన సామాజిక చైతన్య సదస్సులో సుధారాణి పాల్గొని బాల్యవివాహాల నివారణకై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండకుండా అమ్మాయికి 21 సంవత్సరాలు నిండకుండా అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని ఎంతటి వారినైనా శిక్షించే హక్కు చట్టాలకు ఉందని హెచ్చరించారు. ఈ విషయమై తమ తమ కుటుంబాలలో, సంబంధించిన కుల సంఘాలలో అవగాహన కల్పించాలని కోరారు. చిన్న వయసులో గర్భధారణ, కుటుంబంలో ప్రధాన పాత్ర పోషించాల్సి రావడం, వ్యక్తిగతంగా సమాజపరంగా స్త్రీలకుతీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శిశు మరణాల సంఖ్య, బాల్య మరణాలు, పురిట్లోనే కన్నుమూయడం లాంటి వాటికి బాల్యవివాహాలే కారణమని పేర్కొన్నారు. బాల్య వివాహాలు బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలలోనే అధికంగా అవుతున్నట్లు తమ పరిశీలనలో తేలిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయుల సంఘం నాయకురాలు వెనుగంటి శుభ, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియ

# మరో 5 రోజుల్లో పూర్తి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

మ్యాపింగ్ లేని, అనామలీస్ ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ

నోటీసు జారీ చేసిన 7 రోజుల అనంతరం నిబంధనల ప్రకారం విచారణ

హియరింగ్ అనంతరం డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు

ఎస్ఐఆర్ పై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్-07: లోకల్ గైడ్:** ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను మరో 5 రోజుల్లో పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్, జారీ, విచారణలు, డేటా నమోదు తదితర అంశాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి, జనరేట్ చేసిన నోటీసులు, ఓటర్లకు నోటీసుల జారీ, నిర్వహించిన విచారణల వివరాలను సమీక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ నోటీసుల జారీ ప్రక్రియను మరో 5 రోజుల్లో పూర్తి చేస్తామని, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గుర్తించిన 1.75 లక్షల ఓటర్లకు సంబంధించి ఇప్పటివరకు 1.40 లక్షల నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. మిగిలిన నోటీసుల జనరేషన్, సంబంధిత ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియను మరో ఐదు రోజుల్లో పూర్తి చేస్తామని, ఇప్పటి వరకు సుమారు 20 వేల విచారణలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఎటువంటి మ్యాపింగ్ లేని ఓటర్లు, అనామలీస్ ఉన్న ఓటర్లకు సంబంధించి నోటీసులు తప్పనిసరిగా జనరేట్ చేసి, సంబంధిత ఓటర్లకు జారీ చేస్తున్నట్లు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నోటీసు జారీ చేసిన అనంతరం కనీసం ఏడు రోజుల వ్యవధి ఉండేలా చూసి విచారణ నిర్వహిస్తున్నట్లు, విచారణ ప్రక్రియను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి ... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్– 07: లోకల్ గైడ్:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. మధిర మండలం నిధానపురం గ్రామానికి చెందిన ఏ. నాగిరెడ్డి తమ పిల్లలకు షుగర్, కిడ్నీ వ్యాధి సమస్యలు ఉన్నాయని, దీనికి అవసరమైన మందులు సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉండేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం, కూసుమంచి మండలానికి చెందిన రైతులు తమకు ఆన్ లైన్ విధానం రద్దు చేసి ఎరువులు సరఫరా చేయాలని, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులు నింపాలని, మార్క్ ఫెడ్ ద్వారా పెసర పంట కొనుగోలు నిమిత్తం కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వ్యవసాయ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రమల అమలు లో జిల్లా ను ముందంజ లో నిలబెట్టాలి

గర్భిణులకు నెలవారీ ఆరోగ్య పరీక్షలను నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లాలో విస్తృతంగా ఎన్సిడీ స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 07 : (లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల అమలుతీరు, గర్భిణీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ కేసులు,తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం,ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉండే గర్భిణులకు నెలవారీ ఆరోగ్య పరీక్షలను నిర్వహించడంపై వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలు లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల అమలుతీరు, గర్భిణీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు, ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ కేసులు, తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ, వైద్య ఆరోగ్య సేవల్లో జిల్లా ముందంజలో నిలవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది మాతా శిశు సంరక్షణ సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు.అదేవిధంగా ప్రైవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న సిజేరియన్ ప్రసవాలపై దృష్టి సారించి ఆడిట్ నిర్వహించాలన్నారు. సిజేరియన్ కేసులు ఎక్కువ జరుగుతున్న ప్రైవేట్ ఆసుపత్రులను తరచుగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ఇమ్యునైజేషన్ పటిష్టంగా జరగాలన్నారు. ఎన్సీడీ స్క్రీనింగ్ పటిష్టంగా జరిగేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల పరిధిలోని వైద్య ఆరోగ్య సిబ్బందితో క్షేత్రస్థాయిలో విస్తృత స్క్రీనింగ్ క్యాంపులను నిర్వహించాలన్నారు. వైద్య ఆరోగ్య శిబిరాలను ఎక్కువగా నిర్వహించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డీఐవో డాక్టర్ కృష్ణారావు, అడిషనల్ డీఎంహెచ్ వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఎన్సీడీ అధికారి డాక్టర్ మురళి, మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ రజిత, డిప్యూటీ డీఎంహెచ్ వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, ఐడీఎస్పీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జ్ఞానేశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. తాత మధుపై కాంగ్రెస్ భగ్గుమంది!

ఎంఎల్సీ తాత మధు సభ్యత్వాన్ని రద్దు చేయాలి: కారేపల్లి మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు






**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 7, లోకల్ గైడ్ న్యూస్ :** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎంఎల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కారేపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ సెంటర్‌లో పెద్ద ఎత్తున నిరసన చేపట్టి తాత మధు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన అసెంబ్లీ స్పీకర్ పదవిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని అన్నారు. అనంతరం కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో తాత మధు వ్యాఖ్యలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంఎల్సీ తాత మధుపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు, ఆయన శాసన మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బిడ్డపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ వెంటనే రాజీనామా చేయాలి

స్పీకర్ గడ్డం ప్రసాద్ పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన : ఖమ్మం సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్



**ఖమ్మం, సెప్టెంబర్,7: లోకల్ గైడ్:** తెలంగాణ శాసనసభ స్పీకర్, దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ అన్నారు. రాజ్యాంగ బద్ధమైన అత్యున్నత పదవుల్లో ఒకటైన శాసనసభ స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందని ఆయన అన్నారు. ఒక దళిత బిడ్డ శాసనసభ స్పీకర్‌గా ఎదగడం వెనుక రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలు ఉన్నాయని పేర్కొన్నారు. “దళితుల పట్ల అవమానకరంగా, అనుచితంగా మాట్లాడే హక్కు ఏ రాజ్యాంగం ఇచ్చింది? ప్రజా జీవితంలో ఉన్న నాయకులు ఇలాంటి భాషను ఉపయోగించడం సమాజానికి ఏ సందేశం ఇస్తుంది?” అని ఖమ్మం సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ప్రశ్నించారు. అంతేకాకుండా, “తాతా మధుసూదన్ గారూ.. మీరు ఎమ్మెల్సీగా ఎన్నికై ఈ స్థాయికి రావడానికి కూడా ఇదే ప్రజాస్వామ్య వ్యవస్థ, ఇదే రాజ్యాంగం కారణం. దళితులు సహా అణగారిన వర్గాల హక్కులను, ఆత్మగౌరవాన్ని కాపాడే రాజ్యాంగ విలువలను గుర్తుంచుకోవాలి” అని హితవు పలికారు. దళిత సమాజాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ఏ విధంగానూ సమర్థనీయం కాదని, ఇలాంటి వ్యాఖ్యలను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని అన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పడంతో పాటు, తన ఎమ్మెల్సీ పదవికి తాతా మధుసూదన్ తక్షణమే రాజీనామా చేయాలని పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఇకపై సహించేది లేదని, సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఖమ్మం సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ స్పష్టం చేశారు.

# హక్కుల సాధనకై ఉప్పెనలా చలో హైదరాబాద్

ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై ఉద్యోగ, ఉపాధ్యాయ లోకం కదనభేరి

అశ్వారావుపేటలో టీజీ జేఏసీ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

సెప్టెంబర్ 10న ఎల్బీ స్టేడియం గర్జించేలా తరలిరావాలని పిలుపు

6 డీఏలు, పీఆర్సీ, సీపీఎస్ రద్దుపై తేల్చకుంటే ఉద్యమం తప్పదని హెచ్చరిక



**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఉద్యోగుల న్యాయమైన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వ తీరుపై ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల లోకం పోరుబాటకు సిద్ధమైంది. దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సెప్టెంబర్ 10వ తేదీన భాగ్యనగరంలో తలపెట్టిన చలో హైదరాబాద్ (ఉద్యోగుల హక్కుల సాధన మహాధర్నా) కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం అశ్వారావుపేట మండల కేంద్రంలో టీజీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా ఆవిష్కరించారు.

?ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ప్రభుత్వ తాత్సార ధోరణిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

?హామీల అమలులో మొండిచేయి.. ప్రభుత్వ నిర్లక్ష్యంపై ఆగ్రహం

?పోస్టర్ ఆవిష్కరణ అనంతరం మండల జేఏసీ ఛైర్మన్ కే. మాధవరెడ్డి, కో-ఛైర్మన్ నాగేశ్వరరావు మరియు ఇతర సంఘాల నాయకులు మాట్లాడుతూ పాలకులు మారినా ఉద్యోగుల తలరాతలు మారడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉంటూ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు.

?కష్టపడి పనిచేస్తున్న ఉద్యోగులకు రావాల్సిన కరువు భత్యం ను సైతం సకాలంలో ఇవ్వకుండా దాటవేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి సమస్యలను పరిష్కరించకపోతే, ఉద్యోగుల ఆగ్రహ జ్వాలల్లో ప్రభుత్వం భస్మం కాక తప్పదని హెచ్చరించారు.

?టీజీ జేఏసీ ప్రధాన డిమాండ్లు ఇవే

?2023 జూలై 1వ తేదీ నుంచి ఉద్యోగులకు ఆమోదయోగ్యమైన మెరుగైన ఫిట్‌మెంట్‌తో రెండవ పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులకు దీర్ఘకాలంగా బకాయిపడ్డ 6 డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు, పెన్షనర్లకు సంబంధించిన మెడికల్, జీపీఎఫ్ తదితర పెండింగ్ బిల్లులను నెలకు కనీసం రూ. 2,000 కోట్ల చొప్పున చెల్లించి క్లియర్ చేయాలని, ఉద్యోగుల జీవితాలకు భద్రత లేని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలని, న్యూ ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్‌ను కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స అందేలా పూర్తిస్థాయిలో, సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల హామీలను ఎటువంటి కొర్రీలు లేకుండా పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

?సెప్టెంబర్ 10న ఎల్బీ స్టేడియం వేదికగా కదనభేరి

?హైదరాబాద్‌లోని చారిత్రాత్మక ఎల్.బి. స్టేడియంలో సెప్టెంబర్ 10వ తేదీ (గురువారం) సాయంత్రం 3:00 గంటలకు జరగనున్న ఉద్యోగుల హక్కుల సాధన సభ చారిత్రక మైలురాయిగా నిలవబోతోందని నాయకులు స్పష్టం చేశారు. మండల పరిధిలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, గెజిటెడ్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగులు/పెన్షనర్లు పార్టీలకు, సంఘాలకు అతీతంగా భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి తమ ఐక్యతను చాటిచెప్పి డిమాండ్లను సాధించుకోవాలని ఉద్ఘాటించారు. ?ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీజీ జేఏసీ మండల ఛైర్మన్ కే. మాధవరెడ్డి, కో-ఛైర్మన్ నాగేశ్వరరావులతో పాటు జేఏసీ నాయకులు ఎస్.కె. ఫకీర్, జి. రాజేంద్రకుమార్, సత్యనారాయణ, ఎం. కుమారి, కొర్రి శ్రీనివాసరావు, జయ నాగరాజు, జి. దుర్గయ్య, ఉపాధ్యాయ సంఘ నాయకులు బి. నాగేశ్వరరావు, ఎం. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యం...

జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీ దేవసేన

క్షేత్ర స్థాయిలోని ప్రతి సమస్యను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తాం

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి అధికారికి అత్యున్నత ప్రాధాన్యత

ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలి



**ఖమ్మం, సెప్టెంబర్-07: లోకల్ గైడ్:** ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన తెలిపారు. ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతి అధికారికి అత్యున్నత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి ప్రధాన సమస్యలు గుర్తించలేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలు, ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా తెలుసుకోవడమే ఎన్నికల సంఘం ఉద్దేశ్యమని పేర్కొన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పుడైనా తనను సంప్రదించి సమస్యలను తెలియజేయవచ్చని, చిన్న సమస్య అయినప్పటికీ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అర్హత లేని ఓటర్లను తొలగించడంతో పాటు, అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ధృవపత్రాల్లో అవసరమైన ధృవ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని, అధికారులు తమ స్థాయిలో ధృవ పత్రం సమర్పణ నుంచి మినహాయింపు ఇవ్వలేరని పేర్కొన్నారు.వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు, పేర్లలో అక్షర దోషాలు, ఇతర చిన్నపాటి క్లరికల్ తప్పిదాలను స్వీయ ప్రకటన ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మిగిలిన అంశాల్లో ఎన్నికల సంఘం సూచించిన ధృవ పత్రాల్లో ఒకదాన్ని తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన ధృవ పత్రాలపై రాజకీయ పార్టీలు అవగాహన కల్పించి, విచారణకు హాజరయ్యే సమయానికి సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకునేలా సహకరించాలని కోరారు. రాజకీయ అనుబంధంతో సంబంధం లేకుండా ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఓటు హక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం అందరితో సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొత్తం 12 లక్షల 43 వేల 781 మంది ఓటర్లు ఉన్నారని,ఇప్పటి వరకు ఒక లక్ష 75 వేల 858 మంది ఓటర్లకు నోటీసులు జెనరేట్ కాగా, ఒక లక్ష 36 వేల 787 నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 17 వేల 555 విచారణలు నిర్వహించామని తెలిపారు.ఎన్నికల సంఘం అనుమతించిన ధృవ పత్రాలపై ప్రతి ఓటరుకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అవసరమైన ధృవ పత్రాలు లేని ఓటర్లకు సంబంధిత ధృవ పత్రాలు పొందేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారంలో వివరాలు ఉన్నప్పటికీ మ్యాపింగ్‌లో సమస్యలు ఉంటే విచారణ సమయంలో పరిశీలించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.పేర్లలో తప్పులు, ఇతర క్లరికల్ పొరపాట్లు, వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు వంటి అంశాలను బీఎల్ఓకు స్వీయ ప్రకటన సమర్పించడం ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడైనా ఉద్దేశపూర్వకంగా అవకతవకలకు పాల్పడినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటివరకు సహకరిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల కోసం ఎస్ఐఆర్‌పై మరోసారి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని, అవసరమైన ధృవ పత్రాలు లేని వారికి సంబంధిత ధృవ పత్రాలు పొందేందుకు వీలైనంత సహకారం అందిస్తామని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం నుంచే జిల్లా కలెక్టర్ ప్రజలకు, రాజకీయ పార్టీలకు మంచి అవగాహన కల్పించారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురైన సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.ఓసీ వర్గానికి చెందిన కొంత మంది ఓటర్లు తమ ధృవ పత్రాలు సమర్పించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పెద్దగా సమస్యలు లేవని, పట్టణ ప్రాంతాల్లో మాత్రమే కొన్ని సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. జన్మతేదీ ఆధారంగా తల్లిదండ్రుల ధృవ పత్రాలు సమర్పించాలని కోరుతున్న సందర్భాల్లో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు రాజు, డీటీ అన్సారీ, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బెల్లం వేణుగోపాల్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, టిడిపి పార్టీ ప్రతినిధి సిహెచ్. రాజరాజేశ్వరి, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, బీఆర్ఎస్ వి ప్రతినిధి ఎల్. సతీష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి జోనల్ సమీక్షా సమావేశం:

పెండింగ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ ఐఏఎస్ ఆదేశం



**లోకల్ గైడ్ శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, పౌర సేవలు మరియు రాబోయే వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై జోనల్ కమిషనర్ నారాయణ అమిత్ (ఆఆూ) అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జోనల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఇంజనీరింగ్, అర్బన్ బయోడైవర్సిటీ (ఖదీణ), శానిటేషన్ మరియు ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ మాట్లాడుతూ, జోన్ పరిధిలో కొనసాగుతున్న అన్ని రకాల ఇంజనీరింగ్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. నగర సుందరీకరణలో భాగంగా అర్బన్ బయోడైవర్సిటీ (ఖదీణ) విభాగానికి చెందిన ప్లాంటేషన్, పార్కుల నిర్వహణ పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా, రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జోన్ వ్యాప్తంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం జరిగే చెరువుల వద్ద లైటింగ్, రోడ్ల మరమ్మతులు, పారిశుధ్యం మరియు తాగునీటి సౌకర్యాలను కల్పించాలన్నారు. పండుగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, పౌర సేవలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.

## దళితులంటే బిఆర్ఎస్ పార్టీకి అంత చిన్న చూపాలి? దళితుల జోలికి వస్తే ఖబడ్దార్ :, ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలను ఖండించిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్



**తల్లాడ, సెప్టెంబర్,7: లోకల్ గైడ్:** : తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కిషోర్ తీవ్రంగా స్పందించారు. దళిత నాయకుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని ఆయన అన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. “దళితులంటే ఎమ్మెల్సీ తాతా మధుకు ఎందుకంత చులకన? పదవిలో ఉన్నామనే అహంకారంతో మాట్లాడటం సరికాదు. దళిత సమాజాన్ని అవమానించే విధంగా ఎవరైనా మాట్లాడితే ప్రజాస్వామ్య పద్ధతిలో తీవ్రంగా వ్యతిరేకిస్తాం” అని అన్నారు, దళితులు, బహుజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు పునరావృతం చేయవద్దని వారు సూచించారు. “పదవులు శాశ్వతం కాదు.. ప్రజల గౌరవం, రాజ్యాంగ విలువలే శాశ్వతం” అని పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయకుండా, ప్రజా సమస్యలు మరియు అభివృద్ధి అంశాలపై మాట్లాడాలని ఆయన అన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన గౌరవం కల్పించిందని ,ఆ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోరారు. “దళిత నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే దళిత, బహుజన వర్గాలు ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను తెలియజేస్తాయి. ఇకనైనా తాతా మధు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలి” అని కిషోర్ డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఎలాంటి వ్యాఖ్యలను సహించబోమని, అవసరమైతే ప్రజాస్వామ్యబద్ధంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని కిషోర్ స్పష్టం చేశారు.

## పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సట్టు సైదులు



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్. :** ఇటీవల జరిగిన పోలీస్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన సట్టు సైదులు సోమవారం నల్లగొండ ఎస్పీ కార్యాలయంలోని పోలీస్ సంక్షేమ సంఘం కా ర్యా ల య ం లో అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన కె. సాయిరాం పాటు కార్యవర్గ సభ్యులు బాధ్యతలు స్వీకరించారు .ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సట్టు సైదులు, ప్రధాన కార్యదర్శి కె. సాయిరాం మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఎన్నికల్లో ఆశీర్వదించి, అత్యధిక మెజార్టీతో గెలిపించిన పోలీస్ అధికారులు, సిబ్బంది అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో తమకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.పోలీస్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొనే ఒత్తిడి, పని భారం, కుటుంబపరమైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఇప్పటికే అమలులో ఉన్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా కొనసాగించడంతో పాటు, అవసరమైన చోట నూతన సంక్షేమ కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. ప్రతి పోలీసు ఉద్యోగికి సంఘం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పోలీస్ సిబ్బంది ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. నిరంతరం విధుల్లో నిమగ్నమై ఉండే పోలీసులకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు.పోలీసు సిబ్బందికి అవసరమైన వైద్య సదుపాయాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, వైద్య పరీక్షలు వంటి అంశాలపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. పోలీసుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే వారు ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని తెలిపారు.పోలీస్ సిబ్బంది తమ సమస్యలను సంక్షేమ సంఘం దృష్టికి తీసుకువస్తే వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని నూతన కమిటీ ప్రతినిధులు తెలిపారు. పోలీసుల హక్కులు, సంక్షేమం, కుటుంబ అవసరాలకు సంబంధించిన అంశాలపై సమన్వయంతో పనిచేస్తామని అన్నారు.ఎన్నికల్లో తమకు లభించిన భారీ మద్దతు తమపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొన్నారు. పదవిని వ్యక్తిగత గౌరవంగా కాకుండా పోలీస్ సిబ్బందికి సేవ చేసే అవకాశంగా భావిస్తున్నామని తెలిపారు.పోలీస్ సంక్షేమ సంఘం కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు అధికారులు, సిబ్బంది అందరి సహకారం అవసరమని వారు కోరారు. సంఘం తరఫున చేపట్టే ప్రతి కార్యక్రమంలో పారదర్శకత, సమన్వయం, సభ్యుల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పోలీస్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడు సట్టు సైదులు, ప్రధాన కార్యదర్శి కె. సాయిరాంకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో పోలీస్ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే. కరుణాకర్, ఈ. రవి, జాయింట్ సెక్రటరీ బాలకృష్ణ, కోశాధికారి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ వినోద్ బాబు, కార్యవర్గ సభ్యులు రమేష్, సుధాకర్, భాస్కర్, నాగజ్యోతి, శ్రీహరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




# మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలి

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్07 (లోకల్ గైడ్ న్యూస్) :** పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ప్రతిష్ఠించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి కోరారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ), హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని కోరుతూ గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ), రసాయన రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలను చెరువులు,కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. నీటి కాలుష్యం ద్వారా పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. ప్రజలు పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఉపయోగించడం ద్వారా నీటి వనరులను, ప్రకృతిని కాపాడేందుకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.వినాయక చవితి సందర్భంగా భక్తి భావంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సహజంగా కలిసిపోయే మట్టి విగ్రహాలను వినియోగించడం ద్వారా పండుగను పర్యావరణహితంగా నిర్వహించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ టీజీపీసీబీ నోడల్ అధికారి బి. జీమూత వాహన, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.

# కొనసాగిన లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 7:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం 68వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది.స్పోకెన్ ఇంగ్లీష్ నిర్వాహకులు ఏ .ఎస్ అన్నదానం స్పాన్సర్చేశారు.కొత్త బస్టాండ్ వద్ద బాట దారులకు అన్నదాన కార్య క్రమం నిర్వ హించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమార్ గౌడ్ మాట్లాడు తూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తు న్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరినారాయణ భట్టా డ్ ,శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:13 .అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

# ఫిరంగినాలపై అక్రమ నిర్మా ణాలు....

**ఒకవైపు ప్రభుత్వం చెరువులను సుందరీకరిస్తుంటే...**

**ఆ చెరువులకు నీరు రాకుండా కాలువలను కబ్జాచేస్తూన వైనం..**

**ఇరిగేషన్ అధికారులు ఎక్కడ... కబ్జాకు గురైతున్న కాలువలు కనబడుట లేదా...**

**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కాని నర్సింహులు...**





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్7 ( లోకల్ గైడ్ ) :** ఫిరంగి నాలా పై అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను ఇరిగేషన్ అధికారులు వెంటనే ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బక్కని నర్సింహులు అన్నారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల ఫిరంగి కాలువపై అక్రమంగా నిర్మిస్తున్న కార్పొరేట్ పాఠశాల భవనాన్ని సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు తెలుగుదేశం నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాం రాజరికపాలనలో ఫ్రెంచ్ ఇంజినీరింగ్ నైపుణ్యంతో రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ మండలం, చందనవెల్లి గ్రామ శివారులో 1872 లో కత్వ నిర్మించి అక్కడి నుండి ఫిరంగి కాలువను ఎంటేరు వాగుతో అనుసంధానం చేసి అక్కడ నందులకత్వ నిర్మించి ప్రతి వాన చుక్కను పరిరక్షించి గొలుసు చెరువులకందించాలని దాదాపు 104 కి.మీ.ల గ్రావిటీ ద్వారా పారుతుండె. ఈ వరద కాల్వకు ఆనాడే 100 క్యూసెక్కుల నికర జలాలను కేటాయించారు. 45 చెరువులను, మరెన్నో కుంటలను నింపి 28 గ్రామ పంచాయతీల్లోని 100 చిన్న గ్రామాలకు పీడర్ -కెనాల్ గా సాగు, తాగు నీళ్లందించేంది. 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1920 నాటికి ఈసీ, మూసీ నదులపై హైదరాబాద్ కు వరద ప్రమాదాన్ని నివారించడానికి నగర ప్రజలకు మంచినీరందించే లక్ష్యంతో హిమాయత్సాగర్, (చేదమ్మ-చెరువు) ఉస్మాన్సాగర్ (గండిపేట చెరువు) లను నిర్మించారు. ఇలాంటి చారిత్రాత్మక ఫిరంగిణాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కోత వేటు దూరంలో అక్రమంగా కార్పొరేట్ విద్య సంస్థలను నిర్మిస్తున్న అధికారులు సోద్యం చూస్తున్నారా అని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి ఫిరంగి నాలా కబ్జాలను అరికట్టకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇక్కడే టెంట్ వేసుకొని ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణమాచారి, ఆదిభట్ల మున్సిపల్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, మంచాల మండల్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రామ్ రెడ్డి, ఆనంద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి



**వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తహసిల్దార్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి తహసిల్దర్లతో జూమ్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత కలిగినదని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జనగణనపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జనగణనలో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన శిక్షణ, మౌలిక సదుపాయాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. నిర్ణీత మార్గదర్శకాలు, గడువులను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడా జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా ప్రతి దశను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మ్యాపింగ్ లేని ఓటర్లు, వివిధ రకాల అనామలీస్ గుర్తించిన ఓటర్లకు సంబంధించి నోటీసులు తప్పనిసరిగా జనరేట్ చేసి, సంబంధిత ఓటర్లకు జారీ చేయాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తగిన సమయం కల్పించి విచారణ నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని 22ఏ భూముల వివరాలు, పెండింగ్ దరఖాస్తులు, రికార్డుల పరిశీలన తదితర అంశాలపై తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.22ఏ భూములకు సంబంధించి ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని తహసీల్దార్లకు కలెక్టర్ సూచించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశములో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి,జాడ్ పి సి ఇ ఓ సుదీర్, ఆర్ డి ఓ వాసుచంద్ర, సిపి ఓ వెంకటేశ్వర్లు, డి పి ఓ జయసుధ, ఇ సెక్షన్ సుపరింటెన్డెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో డిజే లకు అనుమతి లేదు.

**రెండు బాక్స్ లకే అనుమతి అత్తాపూర్ పోలీసుసులు హెచ్చరికలు:**



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): రాబోయే గణేష్ చతుర్థి ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా డిజే లకు అనుమతి లేదని అత్తాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ సీతయ్య తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో డిజే డీజే సౌండ్ సిస్టమ్ యజమానులతో ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సమావేశంలో తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం గణేష్ ఉత్సవాల్లో శబ్ద కాలుష్యాన్ని అదుపు చేసేందుకు డిజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రధాన మార్గదర్శకాలు ఙ హెచ్చరికలు:నిబంధనల ప్రకారం ప్రార్థనా ప్రదేశాలు మరియు ఊరేగింపులలో కేవలం రెండు (2) సాధారణ సౌండ్ బాక్సులను మాత్రమే పరిమిత శబ్ద తీవ్రతతో ఉపయోగించడానికి అనుమతి ఉంటుంది.భారీ డిజే సిస్టమ్‌లు, సౌండ్ వాల్స్ వినియోగించడం చట్టరీత్యా నేరం.ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి డిజే సిస్టమ్‌లను ఏర్పాటు చేసినా లేదా శబ్ద కాలుష్యానికి పాల్పడినా సంబంధిత డిజే యజమానులు మరియు ఉత్సవ నిర్వాహకులపై చట్టరీత్యా కఠినమైన కేసులు నమోదు చేయడమే కాకుండా, సౌండ్ పరికరాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ, ఉత్సవ కమిటీ సభ్యులు, డిజే యజమానులు పోలీసు శాఖకు సహకరించి, శాంతియుత వాతావరణంలో, నియమనిబంధనలకు లోబడి ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు.


# ఫిరంగినాలపై అక్రమ నిర్మా ణాలు....

**ఒకవైపు ప్రభుత్వం చెరువులను సుందరీకరిస్తుంటే...**

**ఆ చెరువులకు నీరు రాకుండా కాలువలను కబ్జాచేస్తూన వైనం..**

**ఇరిగేషన్ అధికారులు ఎక్కడ... కబ్జాకు గురైతున్న కాలువలు కనబడుట లేదా...**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కాని నర్సింహులు...





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్7 ( లోకల్ గైడ్ ) :** ఫిరంగి నాలా పై అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను ఇరిగేషన్ అధికారులు వెంటనే ఆపకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని బక్కని నర్సింహులు అన్నారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల ఫిరంగి కాలువపై అక్రమంగా నిర్మిస్తున్న కార్పొరేట్ పాఠశాల భవనాన్ని సోమవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు తెలుగుదేశం నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాం రాజరికపాలనలో ఫ్రెంచ్ ఇంజినీరింగ్ నైపుణ్యంతో రంగారెడ్డి జిల్లాలోని షాబాద్ మండలం, చందనవెల్లి గ్రామ శివారులో 1872 లో కత్వ నిర్మించి అక్కడి నుండి ఫిరంగి కాలువను ఎంటేరు వాగుతో అనుసంధానం చేసి అక్కడ నందులకత్వ నిర్మించి ప్రతి వాన చుక్కను పరిరక్షించి గొలుసు చెరువులకందించాలని దాదాపు 104 కి.మీ.ల గ్రావిటీ ద్వారా పారుతుండె. ఈ వరద కాల్వకు ఆనాడే 100 క్యూసెక్కుల నికర జలాలను కేటాయించారు. 45 చెరువులను, మరెన్నో కుంటలను నింపి 28 గ్రామ పంచాయతీల్లోని 100 చిన్న గ్రామాలకు పీడర్ -కెనాల్ గా సాగు, తాగు నీళ్లందించేంది. 7వ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1920 నాటికి ఈసీ, మూసీ నదులపై హైదరాబాద్ కు వరద ప్రమాదాన్ని నివారించడానికి నగర ప్రజలకు మంచినీరందించే లక్ష్యంతో హిమాయత్సాగర్, (చేదమ్మ-చెరువు) ఉస్మాన్సాగర్ (గండిపేట చెరువు) లను నిర్మించారు. ఇలాంటి చారిత్రాత్మక ఫిరంగిణాలపై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి కోత వేటు దూరంలో అక్రమంగా కార్పొరేట్ విద్య సంస్థలను నిర్మిస్తున్న అధికారులు సోద్యం చూస్తున్నారా అని ప్రశ్నించారు. అధికారులు వెంటనే స్పందించి ఫిరంగి నాలా కబ్జాలను అరికట్టకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఇక్కడే టెంట్ వేసుకొని ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బోనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణమాచారి, ఆదిభట్ల మున్సిపల్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, మంచాల మండల్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రామ్ రెడ్డి, ఆనంద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి





**వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి తహసిల్దార్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారము వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి తహసిల్దర్లతో జూమ్ సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనగణన ప్రక్రియ అత్యంత ప్రాధాన్యత కలిగినదని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జనగణనపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జనగణనలో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన శిక్షణ, మౌలిక సదుపాయాలు, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. నిర్ణీత మార్గదర్శకాలు, గడువులను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడా జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా ప్రతి దశను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మ్యాపింగ్ లేని ఓటర్లు, వివిధ రకాల అనామలీస్ గుర్తించిన ఓటర్లకు సంబంధించి నోటీసులు తప్పనిసరిగా జనరేట్ చేసి, సంబంధిత ఓటర్లకు జారీ చేయాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తగిన సమయం కల్పించి విచారణ నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని 22ఏ భూముల వివరాలు, పెండింగ్ దరఖాస్తులు, రికార్డుల పరిశీలన తదితర అంశాలపై తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.భూముల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.22ఏ భూములకు సంబంధించి ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని తహసీల్దార్లకు కలెక్టర్ సూచించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. సమావేశములో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి,జాడ్ పి సి ఇ ఓ సుదీర్, ఆర్ డి ఓ వాసుచంద్ర, సిపి ఓ వెంకటేశ్వర్లు, డి పి ఓ జయసుధ, ఇ సెక్షన్ సుపరింటెన్డెంట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో డిజే లకు అనుమతి లేదు.

**రెండు బాక్స్ లకే అనుమతి అత్తాపూర్ పోలీసుసులు హెచ్చరికలు:**





రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): రాబోయే గణేష్ చతుర్థి ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా డిజే లకు అనుమతి లేదని అత్తాపూర్ పోలీస్ ఇన్స్పెక్టర్ సీతయ్య తెలిపారు. సోమవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో డిజే డీజే సౌండ్ సిస్టమ్ యజమానులతో ప్రత్యేక అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సమావేశంలో తెలంగాణ హైకోర్టు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం గణేష్ ఉత్సవాల్లో శబ్ద కాలుష్యాన్ని అదుపు చేసేందుకు డిజే సౌండ్ సిస్టమ్‌ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని స్పష్టం చేశారు.ప్రధాన మార్గదర్శకాలు ఙ హెచ్చరికలు:నిబంధనల ప్రకారం ప్రార్థనా ప్రదేశాలు మరియు ఊరేగింపులలో కేవలం రెండు (2) సాధారణ సౌండ్ బాక్సులను మాత్రమే పరిమిత శబ్ద తీవ్రతతో ఉపయోగించడానికి అనుమతి ఉంటుంది.భారీ డిజే సిస్టమ్‌లు, సౌండ్ వాల్స్ వినియోగించడం చట్టరీత్యా నేరం.ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి డిజే సిస్టమ్‌లను ఏర్పాటు చేసినా లేదా శబ్ద కాలుష్యానికి పాల్పడినా సంబంధిత డిజే యజమానులు మరియు ఉత్సవ నిర్వాహకులపై చట్టరీత్యా కఠినమైన కేసులు నమోదు చేయడమే కాకుండా, సౌండ్ పరికరాలను స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ, ఉత్సవ కమిటీ సభ్యులు, డిజే యజమానులు పోలీసు శాఖకు సహకరించి, శాంతియుత వాతావరణంలో, నియమనిబంధనలకు లోబడి ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు.


# ఓటర్ల ప్రత్యేక సమగ్ర వేగవంతంచేయాలి



**లోకల్ గైడ్, వికారాబాద్ :** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో ఫిర్యాదులు, అభ్యంతరాలు నిర్దిష్ట గడువులో విచారణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లాలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరిస్తూ...జిల్లాలో ఇప్పటి వరకు 55 శాతం విచారణ నోటీస్ లు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 267872 అనామలీస్ ఓటర్లను గుర్తించగా 147738 ఓటర్లకు నోటీసులో జారీ చేయడం జరిగిందని, ఇంకా 120134 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయవలసి ఉందని ఆయన తెలిపారు. మూడు రోజుల్లోగా పూర్తి నోటీసులను జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.విచారణ సందర్భంగా ప్రతి ఒక్కరి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి అప్లోడ్ చేయడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సీఈఓ కు వివరించారు.

# సబితా ఇంద్రారెడ్డిపై అనుచిత ప్రవర్తనకు నిరసనగా భగ్గుమన్న మహేశ్వరం

**సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం అసెంబ్లీ సాక్షిగా మహిళా నేతను అవమానించడం దుర్మార్గం.**

**కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి రోజులు దగ్గరపడ్డాయి: జలపల్లి బీ అర్ ఎస్ పార్టీ నాయకులు.**



**మహేశ్వరం, ( లోకల్ గైడ్ ):** అసెంబ్లీ సాక్షిగా మహేశ్వరం శాసనసభ్యురాలు, తెలంగాణ తొలి మహిళా హోం మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన తీరు, పోలీసుల వైఖరిని నిరసిస్తూ మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. జల్ పల్లి సర్కిల్ పరిధిలోని 65వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు..... మాట్లాడుతూ... ఒక సీనియర్ మహిళా నాయకురాలిని, ప్రజా ప్రతినిధిని అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం అవమానించడం వారి అహంకారానికి పరాకాష్ట అని మండిపడ్డారు. తెలంగాణ సమాజం సబితమ్మను గౌరవిస్తుంటే, అధికార మదంతో కాంగ్రెస్ నాయకులు ప్రవర్తిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని, ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు యాంజాల జనార్దన్, పల్లపు శంకర్, ఎస్కే అఫ్జల్, యంజాల అర్జున్, సయిద్ పటేల్, పి. నాగేష్ ముదిరాజ్, సూరెడ్డి గోపాల్ రెడ్డి, నవాబ్ పేట ఆంజనేయులు, నర్సింగ్, ఎస్ నాగభూషణం, సయ్యద్ అబ్బాస్, సయ్యద్ ఇద్రిస్, సురెడ్డి వినయ్ రెడ్డి, మారుతి, బి. శంకర్, గౌస్ బాయ్, అజ్జు, సయ్యద్ జిషాన్ మరియు అధిక సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కాంగ్రెస్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి.**

**అసెంబ్లీ ముట్టడించిన తోకల శ్రీనివాస్ రెడ్డి, ఇతర బిజెపి నాయకులు.**



**రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ):** విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకొంటుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూబిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పిలుపు మేరకు అసెంబ్లీని ముట్టడించడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు ?1,500కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తే అనుమతి ఇవ్వలేదు ఈ చేతగాని రాష్ట్ర ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయాన్నారు. తెలంగాణ లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతోమంది విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమైనదన్నారు. నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పోలీసులు తోకల శ్రీనివాస్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణంలో అరెస్ట్ చేసి సికింద్రాబాద్ గాంధీనగర్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బిజెపి నాయకులు . పాండు యాదవ్, అడికే జనార్ధన్, సంతు గౌడ్, మధుసూదన్ రెడ్డి, మన్మోహన్ రెడ్డి, తలారి చిన్న, అమర్ రెడ్డి, మాగాణి శివ, పవన్ సాయి, హర్ష వర్ధన్, లంకల సాయి, శంకర్ రెడ్డి, బీజేపీ ఙ బిజేవైఎం నాయకులు పాల్గొనారు.

# కాంగ్రెస్ హామీలు నెరవేర్చాలని ప్రజావాణిలో వినతి



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** కాంగ్రెస్1000రోజుల దగా పాలన,6గ్యారెంటీలు,420 హామీల మోసాలపై బిఆర్ఎస్ పోరుబాటలో భాగంగా బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ల ఆదేశాలు బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సూచనల మేరకు బెల్లంపల్లి మండల ప్రజావాణిలో కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన 6గ్యారెంటీలు,420హామీలను వెంటనే అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందచేసారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు తమ పోరాటాలు దశలవారీగా కొనసాగుతాయని పలువురు నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలువు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహన తనిఖీల్లో 200గ్రాముల గంజాయి స్వాధీనం.





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని పంచముఖి హనుమాన్ విగ్రహం వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని తనకి చేయగా గంజాయి లభించినట్లు వన్ టౌన్ సిఐ కె శ్రీనివాసరావు తెలిపారు.సిఐ తెలిపిన వివరాల ప్రకారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండలం సాగు పల్లి గ్రామానికి చెందిన గోమసు ప్రకాష్ మంచిర్యాలలో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తు గత 3నెలలుగా గంజాయికి అలవాటు పడి,తన చెడు అలవాట్లకు డబ్బు కోసం తక్కువ ధరకు మహారాష్ట్రలోని బల్లార్షా రైల్వే స్టేషన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి,జిల్లాలోని యువతకు ఎక్కువ ధరకు అమ్ముతున్నట్లు విచారణలో వెల్లడైంది అని తెలిపారు.నిందితుడి వద్ద నుండి గంజాయి సెల్ఫోన్ బైక్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

హుండీ దొంగతనానికి యత్నించిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఉన్న గుడిలో ఉండి దొంగతనానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు.గుడిలో ఉన్న హుండీని దొంగిలించి పారిపోవడానికి ప్రయత్నించగా హాస్పిటల్ వద్ద సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న చింతం మొగిలి అనే వ్యక్తి,హాస్పిటల్ సిబ్బంది గమనించి వారిద్దరినీ పట్టుకున్నారు.హుండీలో సుమారు 2000వరకు నగదు ఉంటుందని తెలిపారు.ఈ మేరకు నిందితులు మడక చిరంజీవి,కుంటాల భీమయ్య లపై కేసు నమోదు చేసి హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499